కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 02, ఏప్రిల్ 2026 | 16 పేజీలు



## కొండగట్టు జయంతిలో అపశృతి



కుప్పకూలిన చలువ పందిళ్లు .. 15 మందికి స్వల్ప గాయాలు

తృటిలో తప్పిన పెను ప్రమాదం

2లో

## శాతవాహన యూనివర్సిటీలో
# ఉద్రిక్తత





- విద్యార్థులపై వ్యక్తుల ఒత్తిడి
- ధర్నాకు రావాలంటూ హుకుం
- నిలదీసిన విద్యార్థులు..
- విద్యార్థులపై అర్బన్ నక్సల్ ముద్ర వేసేందుకు కుట్ర..?
- అధికారుల దాటవేత ధోరణి..!

2లో

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త: శాంతికి నిలయంగా,విద్యకు వేదికగా ఉండాల్సిన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో బయటి వ్యక్తుల ప్రమేయం కలకలం రేపుతోంది. కొందరు విద్యార్థులపై అర్బన్ నక్సల్స్ అనే ముద్ర వేసి,వారిని విద్యాసంస్థ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయాలని విద్యార్థులపై ఒత్తిడి తెచ్చిన ఘటన బుధవారం కరీంనగర్ యూనివర్సిటీలో చోటుచేసుకుంది.అయితే, విద్యార్థుల సమష్టి వ్యతిరేకతతో ఈ ప్రయత్నం విఫలమైనట్లు తెలుస్తుంది..





## విద్యార్థులను వేధిస్తే
# అందరూ బాధ్యులే

- వచ్చే 60 రోజుల్లోగా సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలి
- రూ. 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభం
- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వార్డెన్లు, ప్రిన్సిపాల్స్‌పై కఠిన చర్యలు
- జిల్లా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాష్ట్రంలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య, వసతి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ బి.సత్యప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌లతో కలిసి జిల్లా సంక్షేమ అధికారులు, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, వార్డెన్లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే 202627 విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి ఆదేశించారు.

## కష్టం ఫలించింది..

16లో



## మీ సేవ, ఎమ్మార్వో కార్యాలయం మధ్యలో బ్రోకర్ల ..!




# దందా

2లో

- ప్రతి సర్టిఫికెట్‌కు ఒక రేటు
- బ్రోకర్లు తలుచుకుంటే నిబంధనలు బే ఖాతర్
- పట్టించుకోని అధికారులు

మంథని ప్రభాతవార్త: ప్రభుత్వ నిబంధనల ప్రకారం మీ సేవ ద్వారా తీసుకునే ప్రతి సర్టిఫికెట్‌కు ఒక రేటు ఒక సమయం ఉంటుంది కానీ మంథని లోని మీ సేవ ద్వారా సర్టిఫికెట్లు తీసుకునే వారికి ప్రత్యేకమైన రేటు తో పాటు వారు సూచించిన బ్రోకర్ల ద్వారా పోతే నిబంధనలు లేకుండా అనుకున్న సమయా నికి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. మంథని మండలం లోని ఎమ్మార్వో కార్యాల యం మీ సేవ కార్యాలయాలకు అనుసంధా నంగా కొంతమంది బ్రోకర్లు అడ్డాగా మార్చుకొని వారు అనుకున్న వారికి ఎలాంటి నిబంధనలు లేకున్నా సర్టిఫికెట్లు వారి చేతిలో పెడుతున్నారు.




### మీ సేవ, ఎమ్మార్వో కార్యాలయం మధ్యలో

# బ్రోకర్ల దందా..!

## ప్రతి సర్టిఫికెట్‌కు ఒక రేటు

## బ్రోకర్లు తలుచుకుంటే నిబంధనలు బే ఖాతర్

## పట్టించుకోని అధికారులు

**మంథని ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం మీ సేవ ద్వారా తీసుకునే ప్రతి సర్టిఫికెట్‌కు ఒక రేటు ఒక సమయం ఉంటుంది కానీ మంథని లోని మీ సేవ ద్వారా సర్టిఫికెట్లు తీసుకునే వారికి ప్రత్యేకమైన రేటు తో పాటు వారు సూచించిన బ్రోకర్ల ద్వారా పోతే నిబంధనలు లేకుండా అనుకున్న సమయానికి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. మంథని మండలం లోని ఎమ్మార్వో కార్యాలయం మీ సేవ కార్యాలయాలకు అనుసంధానంగా కొంతమంది బ్రోకర్లు అడ్డాగా మార్చుకొని వారు అనుకున్న వారికి ఎలాంటి నిబంధనలు లేకున్నా సర్టిఫికెట్లు వారి చేతిలో పెడుతున్నారు. మండలంలో బ్రోకర్ల దందా తాసిల్దార్ కార్యాలయాన్ని చుట్టు ముట్టిందన్న ఆరోపణలు రోజురోజుకు తీవ్రతర మవుతున్నాయి. ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందాల్సిన చోట, బ్రోకర్ల జోక్యం పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొంది. వివిధ సర్టిఫికెట్ల కోసం మీ సేవ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికి నిబంధనల ప్రకారం సర్టిఫికెట్ కు కేటాయించిన రోజుల లోపు లబ్ధిదారునికి అందించాల్సి ఉండగా నెలల తరబడి లబ్ధిదారులు సర్టిఫికెట్ కోసం మీ సేవ, తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు వంటి సర్టిఫికెట్ల కోసం కార్యాలయానికి వచ్చే అమాయక ప్రజలను కొంతమంది బ్రోకర్లు లక్ష్యంగా చేసుకుని త్వరగా పని పూర్తి చేస్తాం అంటూ అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో బ్రోకర్ల ద్వారా వెళ్లే ఫైళ్లను అధికారులు వేగంగా పూర్తి చేస్తుండగా నేరుగా దరఖాస్తు చేసిన వారి ఫైళ్లను వారాల తరబడి పెండింగ్ లో ఉంచుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించి నప్పటికీ మీ సేవ నిర్వాహకులు బ్రోకర్లు మధ్యలో జోక్యం చేసుకుని మా ద్వారా మాత్రమే పని జరుగుతుంది అంటూ మరింత డబ్బు వసూలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో పనిచేసే కొంత మంది ఉద్యోగులపై బ్రోకర్ల ప్రభావం అధికంగా ఉందని, వారు చెప్పినట్లే పనులు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అత్యంత ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, రేషన్ కార్డు లేకుండానే కొందరికి బ్రోకర్ల ద్వారా ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు జారీ అవుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ నియమావళికి విరుద్ధమని కొంతమంది బ్రోకర్ల ద్వారా వెళ్లి సర్టిఫికెట్లను పొందుతున్నారని దీని ద్వారా వాళ్ళు ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను పొందుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అది అదే విధంగా ఈ డబ్ల్యు ఎస్ సర్టిఫికెట్ కొరకు రూ. 10వేల వరకు బ్రోకర్లు తీసుకొని సర్టిఫికెట్లను నిబంధనలను పక్కనపెట్టి లబ్ధిదారులకు అందిస్తున్నారని, దీనితో పాటు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కొరకు బ్రోకర్లు రూ.10వేల డిమాండ్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. 45 రోజులు కాల వ్యవధి లోపు ఇవ్వాల్సిన పలు సర్టిఫికెట్లు కేవలం 15 రోజుల లోపే బ్రోకర్లు ఆయా సర్టిఫికెట్లను కార్యాలయం ద్వారా తీసుకుని ఇవ్వటం తో బ్రోకర్ల హవా ఇక్కడ ఏ మేరకు జరుగుతుందో తెలుస్తుంది. మీ సేవ ద్వారా దాదాపు 250 రకాల సర్టిఫికెట్లను తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఈ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకునే మీ సేవ దగ్గరనే బ్రోకర్లు అడ్డా ఏర్పాటు చేసుకొని లబ్ధిదారులను మాయ మాటలతో మోసం చేస్తూ జేబులు నింపు కుంటున్నారు. ఈ వ్యవహారంలో కొంతమంది మీ సేవ నిర్వాహకులు కూడా ఉన్నారని ఆరోపణలు సైతం ఉన్నాయి. ఈ పరిస్థితులపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మీ సేవ, ఎమ్మార్వో కార్యాలయం లో జరుగుతున్న బ్రోకర్ల దందా పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

### నిబంధనలు పాటించని మీ సేవ నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం : తాసిల్దార్ ఆరిపోద్దీన్

మంథని ఎమ్మార్వో పరిధిలోని మీసేవ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారి పైన చర్యలు తీసుకుంటామని మంథని తాసిల్దార్ ఆరిపోద్దీన్ తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్లు జారీ విషయంలో పూర్తిగా పారదర్శకంగా ఉన్నామని కార్యాలయంలో సర్టిఫికెట్లు ఇప్పించే విషయంలో ఎలాంటి బ్రోకర్లు గాని మధ్యవర్తులు గాని ఉండరని పూర్తి నిబంధన ప్రకారం సర్టిఫికెట్లు జారీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు నేరుగా తాసిల్దార్ కార్యాలయంకు వచ్చి పేపర్లను అందిస్తే సర్టిఫికెట్లు జారీ చేస్తామని ఎలాంటి బ్రోకర్లను ఆశ్రయించ వద్దని ఆయన సూచించారు.

# శాతవాహన యూనివర్సిటీలో ఉద్రిక్తత

## విద్యార్థులపై వ్యక్తుల ఒత్తిడి

## ధర్నాకు రావాలంటూ హుకుం

## నిలదీసిన విద్యార్థులు..

## విద్యార్థులపై అర్బన్ నక్సల్ ముద్ర వేసేందుకు కుట్ర..?

## అధికారుల దాటవేత ధోరణి..!

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** శాంతికి నిలయంగా,విద్యకు వేదికగా ఉండాల్సిన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీలో బయటి వ్యక్తుల ప్రమేయం కలకలం రేపుతోంది. కొందరు విద్యార్థులపై అర్బన్ నక్సల్స్ అనే ముద్ర వేసి,వారిని విద్యాసంస్థ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయాలని విద్యార్థులపై ఒత్తిడి తెచ్చిన ఘటన బుధవారం కరీంనగర్ యూనివర్సిటీలో చోటుచేసుకుంది.అయితే, విద్యార్థుల సమష్టి వ్యతిరేకతతో ఈ ప్రయత్నం విఫలమైనట్లు తెలుస్తుంది..

### ధర్నా చేయాలని విద్యార్థులపై ఒత్తిడి:

యూనివర్సిటీ ప్రాంగణంలో బుధవారం అందాద ఉదయం 11 గంటల ప్రాంతంలో ఒక విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించేందుకు కొంతమంది ప్రయత్నించారు.ఆ క్రమంలో యూనివర్సిటీతో సంబంధం లేని కొందరు స్వయం ప్రకటిత నాయకులు కాలేజీ కారిడార్లలోకి ప్రవేశించి, విద్యార్థులందరూ క్లాసులు బహిష్కరించి ధర్నాలో పాల్గొనాలని ఒత్తిడి చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ధర్నాకు యూనివర్సిటీలో ఒక ప్రిన్సిపల్‌తో పాటు మరికొంత మంది మద్దతు ఇచ్చారని నమ్మబలికే ప్రయత్నం చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇదంతా కూడా ఓ విద్యార్థి సంఘం పేరుతో, ఆ సంఘం పూర్వ విద్యార్థి అయిన ఒక అధ్యాపకుడిని విధుల్లోకి తీసుకునేందుకు యూనివర్సిటీ లో చిచ్చు పెట్టే కుట్రలు చేస్తున్నట్లు యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపించారు..



### అర్బన్ నక్సల్స్ ఎవరు, ఆధారాలేవీ..? :

ధర్నాకు పిలుపునిచ్చి,ధర్నాలో పాల్గొనాలని కోరిన వ్యక్తులను యూనివర్సిటీ విద్యార్థులు సూటిగా ప్రశ్నించడంతో అసలు విషయం బయటపడిందనే చెప్పుకోవచ్చు..యూనివర్సిటీ విద్యార్థుల మాటల్లో.... అసలు ఎవరిని అర్బన్ నక్సల్స్ అంటున్నారు..వారిపై ఉన్న ఆధారాలేమిటి...ఈ ప్రశ్నలకు సదరు నాయకుల వద్ద సమాధానం లేకపోవడంతో వారు నీళ్లు నమలాల్సి వచ్చిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ఒక వ్యక్తి ప్రయోజనం కోసం, విద్యార్థుల మధ్య చిచ్చు పెట్టేందుకు ఈ అర్బన్ నక్సల్ అనే పదాన్ని వాడుతున్నారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### బయటి వ్యక్తుల ప్రమేయంపై విసికి ఫిర్యాదు:

యూనివర్సిటీ వాతావరణాన్ని చెడగొడుతున్న బయటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు వైస్ ఛాన్సలర్ ని కలిసి విన్నవించారు.మాలో మాకు గొడవలు పెట్టవద్దు,రాజకీయాల కోసం మమ్మల్ని పావులుగా వాడుకోవద్దు అని విద్యార్థులు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ధర్నా చేస్తే పనులు చేసి పెడతామనే మౌఖిక హామీలను సైతం విద్యార్థులు తిరస్కరించినట్లు సమాచారం..

### అధికారుల బాధ్యతపై చర్చ:

ఈ విషయంపై వార్త వివరణ కోరేందుకు ప్రయత్నించగా, వైస్ ఛాన్సలర్ సాయంత్రం కలుస్తానని చెప్పి దాటవేయగా,రిజిస్ట్రార్ తాను హైదరాబాద్ వెళ్లాలంటూ సమాధానం చెప్పి తప్పుకున్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల విద్యా అవసరాలకే ప్రాధాన్యతనిచ్చేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థి లోకం కోరుతోంది.ఉద్యమాల పురిటిగడ్డకే ఊపిరి పోసిన కరీంనగర్‌లోని శాతవాహన యూనివర్సిటీలో అశాంతి తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉంది.






# విద్యార్థులను వేధిస్తే అందరూ బాధ్యులే

## వచ్చే 60 రోజుల్లోగా సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలి

## రూ. 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభం

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వార్డెన్లు, ప్రిన్సిపాల్స్ పై కఠిన చర్యలు

## జగిత్యాల జిల్లా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాష్ట్రంలోని విద్యార్థులందరికీ నాణ్యమైన విద్య, వసతి కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ బి.సత్యప్రసాద్,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌లతో కలిసి జిల్లా సంక్షేమ అధికారులు, రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్, వార్డెన్లతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే 202627 విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉన్న సమస్యలు, మౌలిక సదుపాయాలు, మైనర్ రిపేర్లకు సంబంధించిన నివేదికలను సిద్ధం చేసి, ఈ నెల 8వ తేదీ లోపు జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని స్పష్టం చేశారు. కలెక్టర్ అనుమతి పొందిన వెంటనే పనులు ప్రారంభించి, 60 రోజుల్లోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అన్ని వర్గాల విద్యార్థులు కలిసి చదువుకునేలా 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ప్రారంభించబోతున్నాం. అలాగే జగిత్యాల జిల్లాలో త్వరలోనే ఇంటిగ్రేటెడ్ డిసేబుల్డ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు.వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి లోపాలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు.సంక్షేమ హాస్టళ్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు.అయితే,విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా, విధుల్లో నిర్లక్ష్యం వహించినా ప్రిన్సిపాల్స్, వార్డెన్లపై శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కె.రాజ్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు,వసతి గృహాల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# కొండగట్టు జయంతిలో అపశృతి

## కుప్పకూలిన చలువ పందిళ్లు .. 15 మందికి స్వల్ప గాయాలు

## తృటిలో తప్పిన పెను ప్రమాదం

**మల్యాల ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో బుధవా రం మొదలైన హను మాన్ చిన్న జయంతి ఉత్సవాలలో మొదటి రోజే అపశృతి చోటు చేసుకుంది, ఆలయంలో తలనీలాల సమర్పణకు వెళ్లే దారిలో ఏర్పాటుచేసిన చలువ పందిళ్లు బుధవారం తెల్లారి జాము గాలి దుమారానికి ఒక్కసారి తప్పకుండా భక్తులు ఆందోళనకు గురయ్యారు, ఈ సంఘటనలో 15 మంది భక్తులకు స్వల్ప గాయాలు కాగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి, వీరిని జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు. జయంతి ప్రారంభం రోజే ఇలాంటి అపశృతి చోటు చేసుకోవడం పట్ల భక్తులు తీవ్ర ఆగ్రావేశాలకు గురయ్యారు, అధికారులు భక్తుల భద్రత పట్ల నిర్లక్ష్యం వహించారని, నాసిరకం పనులను జరిపారని తీవ్రంగా మండిపడ్డారు, జయంతి సందర్భంగా లక్షల సంఖ్యలో భక్తులు వస్తారని తెలిసి కూడా పనుల్లో నాణ్యత పాటించలేదని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు, ఇదిలా ఉండగా రెండు రోజులుగా వాతావరణం లో వచ్చిన మార్పుల వల్ల గాలి దుమారం తో వర్షాలు జయంతికి ఆటంకంగా నిలిచాయి, దీనికి తోడు సాధారణ ఏర్పాట్లు చేయడం గాలి దుమారానికి పందిల్లు కుప్పకూలిపోవడం సంఘటన పట్ల వారు తీవ్రంగా విమర్శిస్తున్నారు, ఇంకా రెండు రోజులు జయంతికి భక్తులు లక్షల్లో వచ్చే అవకాశం ఉన్నా కూడా ఆలయంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు కాలేదని వారు ఆరోపించారు.



# హై లెవెల్ బ్రిడ్జి పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ విజయరమణరావు

### -పనులను వేగవంతం చేయాలని ఇంజనీర్లకు, అధికారులకు సూచన

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం లోని రూప్ నారాయణపేట, జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను అలాగే బ్రిడ్జికి అనుబంధంగా చేపట్టిన పోత్కపెల్లి గ్రామ శివారులోని సిసి రోడ్డు పనులతో పాటు పోత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు 27 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న డబల్ రోడ్డు పనులను ప్రజా ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం సీఎం రేవంత్ రెడ్డి చే రూ.80 కోట్లను మంజూరు చేయించి పనులను చేపట్టడం జరిగిందని నిబంధనల ప్రకారం నాణ్యతతో



పనులను చేపట్టాలని, పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఇంజనీర్లకు, అధికారులకు సూచించారు బ్రిడ్జికి అనుబంధంగా ఉండే సిసి రోడ్డు అలాగే పోత్కపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు చేపట్టిన డబల్ రోడ్డు పనులను పరిశీలించి రోడ్డు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తదుపరి ఓదెల మండలం రూపు నారాయణపేట గ్రామంలో శ్రీ శివ పంచాయతన అభయాంజనేయ దేవాలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం అవాహిత దేవత ఆరాధన, అగ్ని పత్రష్ఠ, అవాహిత దేవత ఈవణం, నిత్యపూర్ణహుతి, మంగళహారతి మంత్రపుష్ప మహోత్సవ కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా



నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించి అనంతరం ఆలయంలో కు టుంబ సమేతంగా చండీయాగం హోమం నిర్వ హించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు దంపతులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ సాగర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ స్థానిక సర్పంచ్ లు బొంగోని రమ శ్రీనివాస్, అంబాల సారమ్మ కొమురయ్య, ఉప సర్పంచ్ రెడ్డి రజనీకాంత్ వివిధ గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు అంకం రమేష్, డాక్టర్ డి రాజన్న, అధికారులు, వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత పోటీలో రిశ్విక్ ప్రతిభ

### జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధన

గోదావరిఖని, ప్రభాతవార్త:

అంతర్జాతీయ సంస్థ ఇస్కాన్ నిర్వహించిన 'భగవద్గీత వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్'లో గోదావరిఖనికి చెందిన విద్యార్థి రాకం రిశ్విక్ ప్రతిభ చాటాడు. జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి ప్రశంసలు అందుకున్నాడు. ఫిబ్రవరి 3న ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన ఈ పోటీలో జిల్లా వ్యాప్తంగా వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. పరీక్షలో 95 శాతం కంటే అధిక మార్కులు సాధించిన వారిని తదుపరి దశకు ఎంపిక చేసి, జూమ్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించారు. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో రిశ్విక్ ఒకరిగా నిలిచాడు. గోదావరిఖని తిలక్‌నగర్‌కు చెందిన రాకం కిరణ్, శ్వేత దంపతుల కుమారుడు రిశ్విక్ ప్రస్తుతం కృష్ణవేణి పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. తన ప్రతిభతో జిల్లా స్థాయి సెకండ్ టాపర్‌గా నిలిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చాడు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రతినిధి ప్రేమ్‌రాజ్ చైతన్య రిశ్విక్‌కు సైకిల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. భగవద్గీత, భారతీయ సంస్కృతి విలువలను భావితరాలకు పరిచయం చేయడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లా



డుతూ విద్యార్థి సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేశారు. రిశ్విక్ కృషి ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ఈ విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో కరస్పాండెంట్ మంజులా శ్రీనివాస్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, క్యాంపస్ ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదకు చెక్..మంచరామి సర్పంచ్ వినూత్న చర్యలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని మంచరామి గ్రామంలో కొంత కాలంగా ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేసిన కోతుల బెడదకు ఎట్టకేలకు చెక్ పడింది. గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తిరుపతి తీసుకున్న వినూత్న చర్యల ఫలితంగా ప్రస్తుతం గ్రామం కోతుల సమస్య నుంచి దాదాపు విముక్తి పొందింది. గతంలో కోతులు ఇళ్లలోకి చొరబడి వస్తువులను ఎత్తుకుపోవడం, పంటలను నాశనం చేయడం, కొంతమందిపై దాడులు చేయడం వంటి ఘటనలు తరచుగా చోటుచేసుకోవడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తిరుపతి వెంటనే స్పందించి చర్యలు చేపట్టారు. మొదటగా కరీంనగర్ నుంచి ఒక కొండేంగాను తెప్పించి కోతులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో వదిలారు. దీంతో కొంతకాలం కోతులు గ్రామాన్ని విడిచి వెళ్లాయి. కానీ తిరిగి సమస్య తలెత్తడంతో మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. నెల్లూరి నుంచి నిపుణులను పిలిపించి, స్వంత నిధులతో సుమారు రూ.25,000 ఖర్చు చేసి గత సంవత్సరం అక్టోబర్‌లో దాదాపు 50 కోతులను పట్టించి చెన్నూరు అడవిలో వదిలించారు. తరువాత కూడా మిగిలిన కోతులను తరిమివే యడానికి వినూత్నంగా చింపాంజీ వేషధారణలో వ్యక్తులను పంపించి కోతులను భయపెట్టి గ్రామం నుంచి తరిమివేశారు. గ్రామాన్ని ఈ సమస్య నుంచి కాపాడిన సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తిరుపతి కృషిని గ్రామ ప్రజలు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## వైఫల్యాల భయంతో ఆత్మహత్య చేసుకున్న యువకుడు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

ఉద్యోగ ప్రయత్నాల్లో వైఫల్యం ఒక యువకుడి ప్రాణాన్ని బలితీసుకుంది. ఎన్నో ఆశలతో చదివి, పోలీస్ కావాలనుకున్న ఆ యువకుడు ఆశించిన ఫలితం రాకపోవడంతో మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి అంతర్గాం గ్రామానికి చెందిన మునుగురి లింగయ్య కుమారుడు పవన్ 26 ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. పోలీస్ కానిస్టేబుల్ కావాలనే లక్ష్యంతో గతంలో కోచింగ్ తీసుకుని పరీక్ష రాశాడు. అయితే, దురదృష్టవశాత్తూ ఉద్యోగం రాలేదు. దీంతో ప్రస్తుతం ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. తాను ఏ పని చేసినా ఫెయిల్ అవుతున్నానని, కష్టపడి చదివినా ఉద్యోగం రాలేదని పవన్ గత కొంతకాలంగా తీవ్ర మనస్తాపంతో ఉన్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి తన ఇంట్లోనే సూసైడ్ నోట్ రాసి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న జగిత్యాల రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడి తండ్రి లింగయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు

### పెద్దపల్లి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మద్యం మత్తులో వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని పెద్దపల్లి ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో పట్టుబడిన 22 మందిని స్థానిక కోర్టులో హాజరుపరిచినట్లు అనిల్ కుమార్ తెలిపారు. మద్యం తాగి ఆ మత్తులో వాహనాన్ని రోడ్డుపై అతివేగంగా నడుపుతూ ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో చట్టపరంగా కఠిన శిక్షలు విధిస్తున్నట్లు పేర్కొన్నారు. విచారణ జరిపిన మొదటి శ్రేణి న్యాయమూర్తి మరియు రెండవ తరగతి ఇంచార్జ్ మేజిస్ట్రేట్ మంజుల ఐదుగురికి జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని వివరించారు. గోదావరిఖని జిడి నగర్ కు చెందిన గుట్టు తండి 40 ఏళ్ళు, 8 ఇంక్లైన్ కాలనీకి చెందిన హరిదాస్ రాజ్ కుమార్ 38 ఏళ్ళు, తుర్కల మద్దికుంటకు చెందిన రేవెల్లి సదానందం 50 ఏళ్ళు వీరికి 3 రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు. రాంపెల్లికి చెందిన సయ్యద్ సల్మాన్ 31 ఏళ్ళు, మూలసాలకు చెందిన సిరపుల సంతోష్ కుమార్ 35 ఏళ్ళు వీరికి 2 రోజులు జైలు శిక్ష పడిందని వెల్లడించారు.

# నేరాలు-దారుణాలు

## అజాగ్రత్త డ్రైవింగ్ .. ఇద్దరు మహిళల మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



యువకుడు అజాగ్రత్తగా చేసిన డ్రైవింగ్ కారణంగా ఇద్దరు మహిళలు ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, రంగదాముని పల్లి గ్రామానికి చెందిన నర్ర పవన్ మార్చి 29వ తేదీన గొల్లపల్లి నుండి రంగదాముని పల్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, అదే సమయంలో గుంజపడుగు నుండి జగిత్యాలకు పనుల నిమిత్తం నడుచుకుంటూ వెళ్తున్న పురాణం లక్ష్మక్క, మోతే పోచవ్వ (83)లను అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడిపి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పురాణం లక్ష్మక్క ఘటన జరిగిన రోజునే మృతి చెందగా, మోతే పోచవ్వ చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం జగిత్యాల ప్రైవేట్ ఆసుపత్రిలో కన్నుమూశారు. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని శవ పంచనామ నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జగిత్యాలలో బైక్ దొంగల ముఠా గుట్టురట్టు

### -5 బైకులు స్వాధీనం, ఇద్దరు అరెస్ట్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల పట్టణంలో గత కొద్దిరోజులుగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను పట్టణ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు 2 లక్షల రూపాయల విలువైన 5 బైకులను రికవరీ చేసినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ పి. కరుణాకర్ వెల్లడిం చారు. వివరాలు ఇలా ఉన్నాయి గత 15 రోజులుగా పట్టణంలో వరుసగా ఐదు బైకులు దొంగ తనానికి గురవ్వడంతో పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. బుధవారం జగిత్యాల రాజీవ్ చౌరస్తా బైపాస్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మండలి పవన్ కళ్యాణ్, అంపోల సాయి కృష్ణ అనే ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. ఒక దొంగిలించిన బైకును జగిత్యాల నుండి ధర్మపురికి అమ్ముటకు తీసుకెళ్తుండగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితులను విచారించగా, వారు పట్టణంలో వివిధ చోట్ల దొంగిలించిన మరో 4 బైకుల వివరాలను వెల్లడించారు. మొత్తం 5 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకుని, నిందితులను రిమాండ్‌కు తరలించారు. వీటి మొత్తం విలువ సుమారు 2 లక్షల రూపాయలు ఉంటుందని ఇన్స్పెక్టర్ తెలిపారు. ఈ కేసును అత్యంత చాకచక్యంగా ఛేదించి, దొంగలను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన క్రైమ్ కానిస్టేబుళ్లు జి. జీవన్, ఎన్. చంద్రశేఖర్, పి. రాజిరెడ్డిలను ఇన్స్పెక్టర్ కరుణాకర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు తమ వాహనాల భద్రత విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

## బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్లలోని జై భజరంగ్ కారు కన్సల్టెన్సీ నుంచి రెండు కార్లు కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వాలని కోరగా డబ్బులు ఇవ్వకపోగా తిరిగి బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. వెల్గటూర్ మండలం ముత్తునూరు గ్రామానికి చెందిన ఓ న్యూస్ రిపోర్టర్ గా చలామణి అవుతున్న మూటపలుకుల వెంకట్ జై భజరంగ్ కారు కన్సల్టెన్సీ వద్ద రెండు కార్లు తీసుకొని, అందులో మొదటగా తీసుకున్న హుండాయ్ క్రెటా రూ. 2.5 లక్షలు, గ్రాండ్ ఐ 10కార్ కి సంబంధించిన రూ.2.15 లక్షలతో రూ. 4.65 లక్షలు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. అతడిని డబ్బులు ఆడగటానికి వెళ్ళిన జై భజరంగ్ కారు కన్సల్టెన్సీ యాజమనులైన చెక్కపల్లి నవీన్, కుర్ర ఆంజనేయులు అను ఇద్దరినీ బెదిరింపులకు గురిచేసి , వారికి రావలసిన 4.65 లక్షల ఇవ్వకుండా ఛీటింగ్ చేసినా మూటపలుకుల వెంకట్ పై చెక్కపల్లి నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఛీటింగ్, బెదిరింపులకు పాల్పడిన సెక్షన్లపై కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టాడుతున్నట్లు వివరించారు.

కోరుట్ల వార్త

# ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమే

## ఎక్కల్ దేవి భాస్కర్ పదవీ విరమణోత్సవంలో వక్తలు

**కథలాపూర్, ప్రభాతవార్త ఏప్రిల్ 1:**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ సహజమేనని, విధి నిర్వహణలో ఉద్యోగి చేసిన విశిష్ట సేవలకు చిరస్మరణీయ గుర్తింపు ఉంటుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. కథలాపూర్ మండలం తక్కళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వర్తించిన ఎక్కల్ దేవి భాస్కర్ బుధవారం పదవీ విరమణ పొందిన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పదవీ విరమణ అనంతర శేష జీవితం సుఖశాంతులతో,కుటుంబ సభ్యులతో గడపాలని కాంక్షి ంచారు. ఉద్యోగుల పదవీ విరమణ ఆయా శాఖలకు తీరని లోటుగా అభివర్ణించారు. పదవీ విరమణ పొందిన అటెండర్ ఎక్కల్ దేవి భాస్కర్ ను పలువురు శాలువాలతో సన్మానించారు. బహుమతులు అందించారు.నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితానికి ఇక విరామం..విధి నిర్వహణలో ఆయనో తపస్వీ పదవీ విరమణోత్సవంలో వక్తలు కథలాపూర్ మండలం



తక్కళ్ళపల్లి గ్రామ సర్పంచ్ నుండి వార్డు సభ్యులు, గ్రామ పెద్దల నుండి చిన్న పిల్లల వరకూ ఎక్కల్ దేవి భాస్కర్ పేరు తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. 1986లో తక్కళ్ళపల్లి ప్రాథమిక పాఠశాలలో పార్ట్ టైమ్ స్వీపర్ గా నియమితులై నాటి నుండి నేటి వరకూ కోరుట్ల నుండి తక్కళ్ళపల్లి గ్రామానికి సైకిల్ పై 25కిలో మీటర్ల ప్రయాణం అనునిత్యం ఎండా,వాన అనేది లెక్కచేయకుండా రూ. 150 జీతంతో జీవితాన్ని, కుటుంబ భారం మోస్తూ నిస్వార్థం స్వీపర్ గా వినతికెక్కారు. తాను నేర్చుకున్న అక్షర జ్ఞానాన్ని పిల్లలకు ఓనమాలు నేర్పడానికి శ్రమించి తక్కళ్ళపల్లి ఊరు మన్ననలు పొందుతూ తనొక ఉపాధ్యాయుడిగా వెలుగొందాడు. ఊరి పొలిమేర మొదలు స్కూల్ లోకి వచ్చేదాకా ఊర్లో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ అందరి నోళ్లలో భాస్కర్.. భాస్కర్ నామ జపం చేసేలా తపస్విలా మారాడు. నేటికీనాలుగు దశాబ్దాల ఉద్యోగ జీతం, జీవితానికి గడిపి ఆఖరికి కేవలం రూ. 4వేల జీతంతో పదవి విరమణ పొందారు. నాలుగు దశాబ్దాల నిస్వార్థ ఉద్యోగి సేవాభావానికి రూ. నాలుగు వేల జీతం అందించి పదవీ విరమణోత్సవం నేటితో ఇక ముగిసింది.పదవీ వివరణ పొందిన ఎక్కల్ దేవి భాస్కర్ ఇక తమ ఊరుకు రారని తెలియగానే ఆ ఊరు పెద్దా చిన్నా తేడా లేకుండా దండలు కదిలి వచ్చి ఎక్కల్ దేవి భాస్కర్ పదవి విరమణోత్సవానికి హాజరయ్యారు ఊరుకు భాస్కర్ చేసిన సేవలు మనం చేసుకుంటూ నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితం లో తోడు నీడగా నిలిచిన ప్రభుత్వ పాఠశాల బృందానికి, తక్కళ్ళపెల్లి గ్రామ ప్రజలకుఎక్కల్ దేవి భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ రాజగంగార్నా, గ్రామ ప్రజలతో పాటు పదవీ విరమణ పొందిన ఎక్కల్ దేవి భాస్కర్ తనయుడైన విద్యుత్ సబ్ ఇంజనీర్ హరిప్రసాద్, కుమార్తెలు వాసవి , అనూష తదితరులు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు కళాధార హై స్కూల్ విద్యార్థుల విరాళం

**కథలాపూర్ ప్రభాతవార్త**



కథలాపూర్ మండల కేంద్రంలోని కళాధర హై స్కూల్ కు చెందిన విద్యార్థులు బుధవారం గోదావరిఖనిలోని అనాథ పిల్లల ఆశ్రమానికి 45వేల రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గడ్డం భూమారెడ్డి మాట్లాడుతూ అనాథ పిల్లలకు మన యొక్క పాఠశాల విద్యార్థులు పెద్ద మొత్తం విరాలాలు ఇవ్వడం చాలా సంతోషకరమని అనాథ పిల్లలకు చేసే సహాయం ఎంతో చాలా గొప్పదని ఈ సందర్భంగా విద్యార్థులను భూమారెడ్డి అభినందించారు. ఈ మొత్తాన్ని చైర్మన్ భూమారెడ్డి చేతుల మీదుగా అనాథ ఆశ్రమ నిర్వాహకులకు అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దివాకర్ రెడ్డి. పాఠశాల ప్రిన్సిపల్ కమలాకర్. ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు

## మన్నెగూడెం అంజన్న ఆలయానికి ఎల్ఈడి స్క్రోలింగ్ డిస్ప్లే వితరణ

**భీమారం, ప్రభాతవార్త:**



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని అంజనేయస్వామి దేవాలయానికి గ్రామానికి చెందిన చిట్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజయ దంపతులు ఒక ప్రత్యేకమైన కానుకను అందజేశారు. స్వామివారి నామస్మరణతో కూడిన ఖిఖిఓం శ్రీ ఆంజనేయాయ నమః.. శ్రీ రామ రక్ష సర్వజగత్ రక్షఖిఖి అనే ఎలక్ట్రానిక్ ఎల్ఈడి స్క్రోలింగ్ డిస్ప్లేను ఆలయానికి విరాళంగా ఇచ్చారు. బుధవారం ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో ఈ డిస్ప్లేను ఆలయ పూజారి కనపర్తి శ్రీనివాస్ కు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తూ, భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించేలా డిస్ప్లేను అందజేసిన చిట్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దాసరి పరంధామ్, రాంరెడ్డి, రాజేందర్, మోహన్, వీరభద్రయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ రద్దు చేయాలంటూ నిరసన

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :**

బీడీ ప్యాక్స్ కార్మికులతో నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు చింత భూమేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వ్యతిరేకమైన గుర్తించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరుతున్నామన్నారు. నాయకులు రాజేశం, రాములు, ముక్రం తదితరులు పాల్గొన్నారు




## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఇంటింటికి సిపిఐ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



దేశంలోని రాష్ట్రంలోని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా ఇంటింటికి గడపగడపకు సిపిఐ కార్య క్రమాలలో ముందుకు వెళ్తున్నాం అని సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, సుతారి రాములు తెలిపారు బుధవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భవన్ లో ఇంటింటికి సిపిఐ సాముహిక నిధి సేకరణ కార్యక్రమం కరపత్రమును విడుదల చేశారు. అనంతరం నేతలు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ నెల ఒకటి నుండి పది వరకు జరిగే సిపిఐ కార్యక్రమం ప్రజలతో కలిసి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వాలపై పోరాటం చేస్తామన్నారు. గెలుపు ఓటమితో పని లేకుండా పనిచేస్తున్న సిపిఐ పార్టీ ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను ప్రజలను కోరారు. అమెరికా, ఇరాన్ పై యుద్ధం కారణంగా పెంచిన గ్యాస్ నిత్యవసర వస్తువుల ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూనెలు, పప్పులు, ఉల్లిగడ్డలు, ఇతర తినే వస్తువులు సరఫరా చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నేతలు ఎండి ముక్రం, ఎన్నం రాధా, ఎండి మోలానా, మొయినుద్దీన్, రాంబాబు, సమీర్ బీడీ, హమాలీ కార్మికులు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా శతకలశ కుంభాభిషేకం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని బస్టాండ్ రోడ్ల గల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం శతకలశ కుంభాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్, మున్సిపల్ మాజీ చైర్మన్, కౌన్సిలర్ అన్నం లావణ్యఅనిల్, జూనియర్ అసిస్టెంట్ పెడిపల్లి నరసయ్య, అర్చకులు ఉద్దండి శ్రీనివాస్, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల, మండలానికి చెందిన 93 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 26 లక్షల 38వేల విలువైన 93 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష ్యంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి, అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందేలా సీఎం రిలీఫ్ ఫండ్‌ను సమర్థవంతంగా అమలు చేశారని తెలిపారు.ప్రతి కుటుంబం సంక్షేమం కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పును తీసుకువచ్చాయన్నారు. ఆ పది సంవత్సరాల వైభవాన్ని గుర్తుచేసుకుంటూ, అదే అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులకు బిపి, షుగర్ తో పాటు టిబి వ్యాధికి సంబంధించి ఊపిరితిత్తుల ఎక్స్రే నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ పర్యవేక్షి ంచి హెల్త్ క్యాంప్ పనితీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెహెచ్పి డాక్టర్ రమ్య, సూపరిండెంట్ శ్రీను, పిపిఎం హరీష్, ఎస్టిఎస్ ఇమ్రాన్, ఏఎన్ఎం విజయలక్షి ్మ, ఆశాలు అన్నపూర్ణ, కావేరి తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తోందని, ఈ నేపథ్యంలో బుధవారం కాగజ్‌నగర్ పెద్ద వాగు ప్రాంతం నుండి రెబ్బెన మండలంలోని రాంపూర్ గ్రామానికి ఎలాంటి అనుమతి పత్రాలు, ట్రాక్టర్ డాక్యుమెంట్లు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అధికారులు సీజ్ చేశారు. భూగర్భ జలాలు అడుగంటి పోతున్న నేపథ్యంలో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్ హరిత ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వ ర్యంలో చర్యలు చేపట్టారు. స్పందించిన అధి కారులు మూడు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం ఆసిఫాబాద్ మండల పరిధిలో పెద్ద వాగు సమీపంలో తనిఖీలు నిర్వహించిన ఆసిఫా బాద్ ఎస్సై జాడే శ్యామ్ రావు, కమలాకర్ నేతృ త్వంలోని పోలీసు బృందం నాలుగు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని సీజ్ చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్రమ రవాణాపై కఠిన చర్యలతో పాటు ఇసుక తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లం ఘించి సహజ వనరులను దోపిడీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజలు సైతం ఇటువంటి అక్రమ కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో 13 గంటల పాటు అఖండ రామ భజన

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రం అరవింద్ నగర్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో, హనుమాన్ జయంతి పురస్కరించుకొని, బుధ వారం 13 గంటల అఖండ రామ భజన ఏర్పాటు చేశారు. ఈ శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే ఈ అఖండ రామ నామాన్ని, మొదటగా శ్రీ లక్ష్మీ గణేష్ మందిరం సత్సంగ్ సభ్యులతో ప్రారంభించడం జరిగింది. అనంతరం వివిధ సత్సంగాల సభ్యులచే 13 గంటలపాటు నిర్విరామంగా రామనామ జపాన్ని చేయడం అభినందనీయం. ఉదయం ఏడు గంటల 40 నిమిషాల నుండి సాయంత్రం 8 గంటల 40 నిమిషాల వరకు 13 గంటల పాటు వివిధ బానీ లతో రామ భజన చేయడం ఒక అద్భుతంగా కనిపిస్తుంది. భక్తులందరికీ నిర్వాహకులు ఉద యం అల్పాహారం, పగలు భోజనం, రాత్రి అల్పాహారం, ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్య క్షుడు కొత్తమోహన్, ఆలయ కార్యదర్శి వీరబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఊటూరి ఉమాపతి, సహాయ కార్యదర్శి గుడికందుల శ్రీనివాస్, కోశాధికారి కొత్తపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి నాగభూషణం, మానుక సంతోష్, నూనె రాధాకృష్ణ, బట్టు అరుణ్ కుమార్, రావికంటి రాములు, ఎర్ర రంజిత్ కుమార్, ఎలగందుల నాగభూషణం, బోనగిరి శ్రీనివాస్, తవుటు రామచంద్రం, ఆలయ ప్రధాన అర్చకులు రోహిత్ శర్మ, భక్తులు, మాతలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితులకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బాధితులకు అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం రంగంపల్లిలోని సఖీ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అక్కడ అందుతున్న సేవలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టేందుకు సఖీ సెంటర్ కీలక పాత్ర పోషించాలని బాధితులకు సరైన కౌన్సిలింగ్ అందించాలని సూచించారు. సఖీ సెంటర్ రిజిస్టర్లను తనిఖీ చేసిన కోయ శ్రీ హర్ష అక్కడ ఉన్న బాధితులతో నేరుగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. మహిళలకు అవసరమైన న్యాయ సహాయం అందించడంలో వెనకడుగు వేయకూ డదని కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. సఖీ సెంటర్ సేవల గురించి గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని తద్వారా బాధితులకు భరోసా కల్పించాలని కోయ శ్రీ హర్ష తెలిపారు. సమస్యలతో వచ్చే వారిని నిరంతరం పర్యవేక్షి స్తూ వారికి పూర్తి



స్థాయిలో న్యాయం జరిగేలా చూడాలని కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడి ప్రతిభకు నిలయం

ప్రైవేటుకు దీటుగా.. గురుకుల ఫలితాలు

8 సీట్లు సాధించిన బీర్పూర్ పి.ఎం.శ్రీ పాఠశాల విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

గ్రామ సర్పంచ్, మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు



**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ఎం.పీ.పీ.ఎస్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సంచలనం సృష్టించి ప్రభుత్వ పాఠశాల అంటే వెనుకబడిన చదువు కాదు, విజయాలకు కేరాఫ్ అడ్రస్" అని నిరూపించారు. తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశ పరీక్షలో 8 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, ఎనిమిదికి ఎనిమిది మంది సీట్లు సాధించి రికార్డు సృష్టించారు. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం ప్రైవేట్ పాఠశాలల ఆర్భాటాలకు చెక్ పెడుతూ, సర్కారు బడి విద్యార్థులు తమ మేధస్సుతో సంచలనం సృష్టించవచ్చు అని నిరూపించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు నిలయం.. ప్రభుత్వ పాఠశాలలె అని ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని కొనియాడారు. "బీర్పూర్ పీ.ఎం.శ్రీ పాఠశాలే ఇందుకు నిదర్శనం. ఇక్కడ నాణ్యమైన బోధనతో పాటు డిజిటల్ తరగతులు, కిచెన్ గార్డెన్ ద్వారా పండించిన కూరగాయలతో పౌష్టికాహారం, అద్భుతమైన బోధనోపకరణాలు (టి ఎల్ ఎం) అందుబాటులో ఉన్నాయి" అని పేర్కొన్నారు. అనంతరం మండల విద్యాధికారి సిరుప నాగభూషణం మాట్లాడుతూ .గురువుల కృషి.. విద్యార్థుల పట్టుదల ద్వారనే ఇంతటి ఘనత సాధ్యం అయిందని, రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హెచ్.ఎం జూపాక సుదర్శన్ సారథ్యంలో ఉపాధ్యాయ బృందం చేసిన కృషిని కొనియాడారు. ఈ పాఠశాల మండలంలోనే ఆదర్శంగా నిలిచిందని ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధమైన కృషే విజయరహస్యమని విద్యార్థులకు ప్రత్యేకంగా స్టడీ అవర్స్ నిర్వహించడం, హాజరు శాతాన్ని పెంచడం మరియు పోటీ పరీక్షల పట్ల భయం (ఫోబియా) పోగొట్టడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. గత ఏడాది కూడా తమ పాఠశాల నుండి 12 మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఈ ఏడాది పరీక్ష రాసిన విద్యార్థులు అందరూ ఫలితాలు సాధించి 100శాతం తో సీట్లు సాధించడతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి ,గ్రామ సర్పంచ్ , ప్రధానోపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించి, పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను బహుమతిగా అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎనుగంటి జితేందర్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సముద్రాల శ్రీలత, జడ్పిహెచ్ఎస్ కాంప్లెక్స్ హెచ్.ఎం చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బాణావత్ స్వరూప, షేక్ రజియా, కె.లలిత, జి.మోనిక, హరిణి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల కు దెబ్బతిన్న పంటలను పరిశీలించిన మాజీ మంత్రి

**సారంగాపూర్ ప్రభాత వార్త :**



సారంగాపూర్ మండలం లో ని అర్పపల్లి , పెంబట్ల గ్రామంలో అకాల వర్షంతో నెలకొరిగిన మొక్కజొన్న నువ్వుల పంటలను లక్ష్మీ ద్దేవిపల్లెలో బీరకాయ తోటను రైతులతో కలిసి బుధవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఫోన్ లో మాట్లాడి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతు మన జిల్లాలో మొక్కజొన్న పంట అధికంగా ఉంది అకాల వర్షంతో జగిత్యాల నియోజకవర్గంతో పాటు మీ దగ్గర నెరేళ్ల గ్రామంలో అధికంగా రైతులు నష్ట పోయారు మీరు మీ జన్మదిన కానుకగా రైతులు ఎవరు అధైర్యాపడొద్దు అని ప్రకటన చేసి కలెక్టర్ గారితో నివేదిక తెప్పించుకొని ప్రభుత్వ పరంగా ప్రకటన చేయాలని కోరారుమాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...పంట చేతికి వచ్చే సమయానికి ప్రకృతి వైపరీత్యాలతోని ఈదురు గాలులు పంట పూర్తిగా నేలకొరిగిపోవడంతో రైతు పరిస్థితి దీనంగా మారడం దురదృష్టకరం అని అన్నారు మొక్కజొన్న పంట కానీ నువ్వులు కూరగాయల పంటలు కానీ మామిడి తోట కూడా మొత్తం రాలిపోయిందన్నారు పంటల బీమా పథకం అమలు చేయబడి ఉన్నా కానీ కొంత రైతుకు ఊరట కలుగుతుండే పంటల బీమా పథకం గురించి ఎప్పుడు చెప్తూ ఉంటాం మన్నారు పంటల బీమా పథకం అమలు ఉండి ఉంటే మనకు కనీసం ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా నైనా పరిహారం అందుతుండే పంటల బీమా పథకం అమలు లేదు ప్రభుత్వ పరంగా ఏ విధమైన సహాయం అందిస్తలేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతును ఆదుకోగలిగినపుడు మాత్రమే గ్రామీణ ప్రాంతం రైతాంగం పై ఆధారపడి ఉన్న రైతు కూలీలకు ఉపాధి కలిగించిన వాళ్ళం అవుతామని అన్నారు పంటల పెట్టుబడి రైతు భరోసా రైతుకు కల్పింపచేయటంలో ప్రభుత్వం సరైన సమయంలో స్పందన లేకపోవడం ఎకరాకు 6000 రూపాయలు ఇస్తామని అమలు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు గమనిస్తున్నాం రైతు ప్రత్యేక 20,000 నుండి 30,000 వేల పెట్టుబడి పెట్టారన్నారుఈ కార్యక్రమం లో కొండ్ర రాంచంద్రా రెడ్డి, పూర్ణచందర్ రెడ్డి ఆకుల రాజిరెడ్డి నాయకులు ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు

# ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:**



రోగులకు మెరుగైన వైద్య సేవ్నలదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుదవారం సిర్పూర్ (టి) మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖి చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య కేన్ద్రదలో పని చేస్తున్న ఉద్యోగులు సమయపాలన పాటించి విధులకు హాజరై ఉదయం 9 గంటల వరకు గ్రూప్ ఫోటో అప్ లోడ్ చేయాలనీ సూచించారు. అనంతరంఉద్యోగుల హాజరు పట్టిక పరిశీలించారు. వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు ఆస్పత్రికి వచ్చు రోగులకు అవగాహన కల్పించాలని, అవసరమైన మందుల నిల్వతో పాటు ఆస్పత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అమలు అవుతున్న ధరణి సమస్యల వివరాలు తెలుసుకుని తగు సూచనలు సలహాలు చేసారు. ఈ కార్యక్రమంలో మండలాభివృద్ధి అధికారి సత్యనారాయణ, తహసిల్దార్ రహీముద్దిన్, సంబందిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాడీ ఫ్రీజర్ బాక్స్ వితంణ

**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని పల్లె దవాఖానకు తల్లి పెర్క రాజమ్మ జ్ఞాపకార్థం దాతలు భర్త పెర్క మొగిలి, అతని కుటుంబ సభ్యులు సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ సమక్షంలో బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరైనా మరణించినప్పుడు ఫ్రీజర్ బాక్స్ కోసం ఇబ్బందులు పడటం చూసి, వారి కోసం ఈ విరాళం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సేవలను పల్లె దవాఖాన ద్వారా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంచుతామన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు సతీష్, రాజేందర్, గ్రామస్థులు పల్లె మల్లేశం, మధునయ్య, విజయ్, సదయ్య, సతీష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల సంక్షేమానికి కృషి

బార్‌అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి.




**మెట్ పల్లి కల్చరల్, ప్రభాత వార్త:** న్యాయవాదుల సంక్షేమానికి తన వంతుగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి అన్నారు. ఈసందర్భంగా మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్లా రాజేందర్, కార్యవర్గ సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేసారు. ఈ నెల 30 న జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బార్ అసోసియేషన్ కార్యవర్గం చేత ఎన్నికల అధికారులు జిల్లా వెంకటేశ్వర్లు, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, పుప్పాల భానుమూర్తి లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాంరెడ్డి మాట్లాడుతూ.. బార్ అసోసియేషన్ అభివృద్ధితో పాటూ, న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పూర్వ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి బార్ అసోసియేషన్ కి సంబందించిన రికార్డులు అందజేశారు. అనంతరం ప్రెసిడెంట్ రాంరెడ్డిని, ఎన్నికల అధికారుల్ని న్యాయవాదులు సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం లో న్యాయవాదులు రాజ్ మహ్మద్, కొండా ప్రవీణ్ కుమార్, ఏలేటి నరేందర్ రెడ్డి, పుప్పాల రాంభూపాల్, పోలకొండ దయాకర్ వర్మ, బద్దం లక్ష్మారెడ్డి, గడ్డం శంకర్ రెడ్డి, బోడ లక్ష్మణ్, అలాల సత్యనారాయణ, పసునూరి శ్రీనివాస్, పడిగేల శ్రీనివాస్, రాంపల్లి జగన్, ఉడుత ప్రశాంత్ మహర్షి, బిగుల్లా శంకర్, మార్క వంశీకృష్ణ, ద్యావని సత్యనారాయణ, వెల్మల స్వప్న రావు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో ఘనంగా ఉత్తర నక్షత్ర వేడుకలు

మెట్ పల్లి కల్చరల్, ప్రభాతవార్త :



పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా ఉదయం నుండి భక్తులు 18 ప్రదక్షనలు, 51 ప్రదక్షణాలు, 108 ప్రదక్షణలు చేశారు. అనతరం అర్చకులు అశోక్ శర్మ, శుక్ల సాగర్ శర్మల అధ్వర్యంలో అయ్యప్ప స్వామి కీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతరం అలయకమిటీ అధ్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం, చక్కరాభిషేకం నిర్వహించి, అష్టోతర, నిత్యహరతులు, కర్పూర హారతులు ఇచ్చి భక్తులకు తీర్ద ప్రసాధ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, కార్యదర్శి చిలమంతుల శివ, అయ్యప్ప స్వామి దీక్ష పరులు, భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి అసెంబ్లీ స్థాన పునరుద్ధరణకు విజ్ఞప్తి



**మెట్‌పల్లి,ప్రభాతవార్త :** మెట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ పునరుద్ధరణ సాధన కమిటీ ఆధ్వర్యంలో మెట్‌పల్లి అసెంబ్లీ స్థానాన్ని మళ్లీ పునరుద్ధరించాలంటూ స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డిఓ మహేశ్వర రావు కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్, రాష్ట్రాల అసెంబ్లీ స్థానాల పెంపు దిశగా పునర్విభజన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో, గతంలో కోల్పోయిన మెట్‌పల్లి అసెంబ్లీ స్థానాన్ని తిరిగి పునరుద్ధరించడం అవసరమని పేర్కొన్నారు. ప్రాంతీయ ప్రజల అభివృద్ధి, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా ఈ నిర్ణయం కీలకమని అభిప్రాయపడ్డారు. ఈ వినతిపత్రాన్ని మెట్‌పల్లి ఆర్డీవో కి సమర్పిస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మెట్‌పల్లి అసెంబ్లీ స్థాన పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు తోకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గుంటుక సదాశివ్, ముఖ్య సలహాదారులు, గుంటుక గంగాధర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 9,11,500 తొమ్మిది లక్షల పదకొండు వేల ఐదు వందల రూపాయలు విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టి వల్లే సీఎంఆర్‌ఎఫ్ వంటి పథకాలు బలంగా అమలయ్యాయని పేర్కొన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించారు. అన్ని రంగాల వారిని అదుకున్నాడని కొనియాడారు. పది సంవత్సరాల అభివృద్ధిని వివరించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని, భవిష్యత్తులో కూడా ఇదే సంకల్పంతో ముందుకు సాగుతామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు కోరారు. బుధవారం పట్టణంలోని శ్రీ దుర్గా మెస్ వద్ద కొండగట్టు పాదయాత్రకు వెళుతున్న హనుమాన్ దీక్ష భక్తులకు నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు ఆంజనేయ స్వామి దీక్ష భక్తులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు గత పాతిక సంవత్సరాలుగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఎంతోమంది పేద ప్రజలను ఆదుకున్నామని వివరించారు. ప్రజలు ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, ఆంజనేయ స్వామి దీక్ష భక్తులు, మున్సిపల్ కౌన్సిలర్ బొడ్ల ఆనంద్, మర్రి నర్సయ్య, కొయ్యల లక్ష్మణ్, ధర్మేందర్, దోమకొండ రమేష్, గన్నారపు వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో అధికారుల, సిబ్బంది కృషి అభినందనీయం

మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి



**మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి మున్సిపాలిటీలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో విశేష ప్రతిభ కనబరిచిన మున్సిపల్ సిబ్బందిని బుధవారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రత్యేకంగా సన్మానించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా 15వ ఆర్థిక సంఘం నిధులు పొందేందుకు మెట్‌పల్లి మున్సిపాలిటీ అర్హత సాధించింది. ఈ విజయానికి కృషి చేసిన సిబ్బంది సేవలను గుర్తిస్తూ ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి సిబ్బంది సమిష్టి కృషి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఇదే స్పూర్తితో ముందుకు సాగి మరిన్ని లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో కీలక పాత్ర పోషించిన రెవెన్యూ ఆఫీసర్, ఇంచార్జ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇతర సిబ్బందిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెచ్.ఎం స్పందన, వైస్ చైర్మన్ ఒంకారి నవీన్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, పందిరి రమేష్, రెబస్ మహేష్ యాదవ్, నునుకొండ నరేష్, అలాగే ముఖీం పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

# మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ మంజూరుకై వినతి

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త :



మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ మంజూరు కై వినతి జువ్వడి నర్సింగ్ రావు కు బుధవారం మెటుపల్లి పట్టణ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్ పట్టణంలోని జువ్వాడి భవన్ లో వినతి పత్రం అందజేశారు గత సంవత్సరం మైనారిటీ కి చెందిన మహిళలకు కుట్టు మిషన్ ల కోసం ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవడం జరిగింది. కానీ వారికి ఇప్పటి వరకు కుట్టు మిషన్లు అందలేవు ఇదే విషయని మైనారిటీ మహిళకు కుట్టు మిషన్ లు మంజూరు చేయాలని తేది 19 నవంబర్ 2025 రోజున రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కోద్వాల్ కు వినతి పత్రంలో విన్నవించుకున్నాను. కావున మెటుపల్లి పట్టణంలోని మైనారిటీ మహిళకు కుట్టుమిషన్ లు మంజూరికి తుది జాబితా ఇప్పించగలరని మైనారిటీ మహిళలకు తొందర్లోనే కుట్టు మిషన్లు అందేలా చర్యలు తీసుకోవాలని జువ్వాడ నర్సింగ్ రావు ను అబ్దుల్ జాకీర్ కోరారు .

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

లయన్స్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు.



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** విద్యార్థులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, విద్యార్థుల ఆరోగ్య సంక్షేమానికి లయన్స్ క్లబ్ తరపున వైద్య సేవలు అందిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెలుముల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వెల్లుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ అందత్వ నివారణ దినోత్సవం గురించి బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే లయన్స్ క్యాస్టు బుక్స్ ను లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు పంపిణీ చేశారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ..లయన్ క్యాస్టు బుక్స్ ద్వారా పిల్లలకు విద్యార్థి దశ నుండి యవ్వన దశ వరకు జరిగే మార్పిడి పట్ల అవగాహన, తల్లిదండ్రుల పట్ల గౌరవం, పెద్దల పట్ల మర్యాద అలాగే మంచి స్నేహం గురించి ఇంటి కుటుంబ సభ్యులతో ఎలా అవగాహన మంచి పద్ధతులు నేర్పేచే పద్ధతి పరిసరాల పద్ధతి, వాతావరణ అవగాహన చేసుకునే విధంగా ఉండే ఈబుక్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులకు 200 బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కోడిమ్యాల వెంకటస్వామి, రఘుపతి రావు, అల్లౌండర్ గంగాధర్, సంకు అశోక్, ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రజిత, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని సన్మానించిన లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** ధర్మపురి ఎమ్మెల్యే సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన సందర్భంగా బుధవారం ఆయనను జిల్లా లారీ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కేంద్రంలో కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లారీ ట్రాన్స్పోర్ట్ జిల్లా అధ్యక్షులు సామ్రాట్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

# పునఃనిర్మాణ శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట

ఏప్రిల్ 01ప్రభాత వార్త

ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఏప్రిల్20 సోమవారం రోజున పునఃనిర్మాణ శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మరియు కల్యాణ మహోత్సవం జరుపబడతానని అర్చకులు కొండపాక నరసింహాచార్యులు తెలిపారు.వివరాల ప్రకారం బొప్పాపూర్ గ్రామ శివారులో అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పునః నిర్మాణ ప్రదాత, కర్ర గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చిదుగు గోవర్ధన్ గౌడ్ తన సొంత ఖర్చులతో భారీ విరాళంతో ఆలయ పునః నిర్మాణానికి పూనుకున్నారు.అయినను దేవాలయం నిర్మాణానికి మరిన్ని నిధులు అవసరం ఉండగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల గడపగడపకు తిరిగి చందాలు పోగు చేసి నిర్మాణాన్ని కొనసాగించి పూర్తి చేశారు.శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మరియు కళ్యాణ మహోత్సవం ఏప్రిల్18



శనివారం, ఏప్రిల్19 ఆదివారం, ఏప్రిల్20 సోమవారం మూడు రోజుల కార్యక్రమం కలదు, ఈ కార్యక్రమానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు అందుకుని మొక్కులు చెల్లించుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## నేలరాలినా ఎర్ర మందారం

ఎల్లారెడ్డిపేట/వీర్నపల్లి ఏప్రిల్ 01 ప్రభాతవార్త

వీర్నపల్లి మండలకేంద్రంలో ఇటీవలే మరణించిన సిపిఐ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగం అంజయ్యకు కమ్యూనిస్టు పార్టీ నాయకులకు ఘన నివాళులు అర్పించారు మృతదేహంపై ఎర్రజెండాలు కప్పి జోహార్లు అర్పించారు,ఎర్రజెండాలు పట్టుకొని కళాకారులు పాటలు పాడుతూ అంతిమయాత్రలో వందలదిగా కదిలారు,కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతూ జంగం అంజయ్య కడవరకు పేదలకోసం కొట్లాడినా వారిని అన్నారు ఇలాంటి వారిని కోల్పోవడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్,సీపీఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ స్థానిక సర్పంచ్ మల్లారపు జ్యోత్స్నఅరుణ్ కుమార్ సీపీఐ నాయకులు గుంటి వేణు,ప్రజా గాయకులు గజ్జల అశోక్,కమ్మరి తిరుపతి,మాట్లా అశోక్ సీపీఐ నాయకులు సిపిఎం నాయకులు సిఐటియు నాయకులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ సీనియర్ నాయకుడి మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వెంకట్రావుపల్లె గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమ్మరవేణి నర్సయ్య మృతి చెందినట్లు గ్రామస్తులు బుధవారం పేర్కొన్నారు. సమాచారం తెలుసుకున్న మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు వెంకట రమణ రెడ్డి పార్థివా దేహానికి నివాళులు అర్పించి దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోవడం బాధాకరమన్నారు

## వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్యయత్నం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని జంగంరెడ్డి పల్లె కు చెందిన వివాహిత అత్తింటి మరియు అధికారుల వేధింపులు భరించలేక మంగళవారం పురుగుల మందుతాగి ఆత్మ హత్యా యత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.గ్రామానికి చెందిన వివాహిత పండుగ చంద్రకళ భర్త చక్రపాణి గతములో మరణించగా తన పేరున ఉన్న ఆస్తిని రిజిస్టర్ చేయడానికి అధికారులు మరియు అత్తింటి వారిని పలుమార్లు వేడుకున్న ఫలితం లేకపోవడముతోఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితురాలు పేర్కొన్న వాట్సాప్ సమాచారం వైరల్ గా మారింది.ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమకు న్యాయం చేయాలని కోరుతుంది

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన ముదిరాజు సంఘము మాజీ మండల అధ్యక్షులు గొడుగు నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం రాత్రి పరామర్శించారు.తన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.కుటుంబ పెద్ద అకాల మరణం కుటుంబానికి తీరని లోటు అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపిపి రమణారెడ్డి, సర్పంచ్ రాజు ఉన్నారు.

## . రూ 2,50,000 లక్షల విలువగల ఎల్ఓసిని లబ్ధిదారునికి అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణ 32 వ వార్డుకు చెందిన కోనపురం సత్తమ్మ గారు అనారోగ్యం తో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వార్డు నాయకులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ఈరోజు అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంట . వార్డ్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధర్మపురి శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన సందర్భంగా బుధవారం జగిత్యాల పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది..ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, అడ్వాల జ్యోతి లక్ష్మణ్, ఏఎంసీ మార్కెట్ గడ్డం నారాయణరెడ్డి, కౌన్సిలర్లు, గ్రామ సర్పంచులు, నాయకులు తదితరులు ఉన్నారు

## రేకులపల్లి గ్రామంలో ఘనంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు..

.బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని రేకులపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కోనపెల్లి శేఖర్ ఆధ్వర్యంలో మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించుకొని పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు యువ సంఘాల నాయకులు భాగస్వామ్యమై లక్ష్మణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని రాజకీయ రంగంలో మరింత ఉన్నత స్థాయిలో ఎదగాలని లక్ష్మణ్ అన్న జన్మదినం మా అందరికి పండుగ దినం అంటూ ఆనందోత్సాహాలతో కేక్ కటింగ్ చేసి బాణసంచా కాలుస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వాహన మరమ్మత్తులు పనులు పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:విద్య నగర్ వాటర్ ట్యాంక్ వద్ద జెసిబి , వాహన మరమ్మత్తుల పనులను పర్యవేక్షి ఒచిన మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానంగా జెసిబి అత్యవసరంగా రిపేర్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని అలాగే అలాగే మరమ్మత్తులు చేయించవలసిన వాహనం లను వెనువెంటనే పూర్తి చేయించి ప్రజావసరాలకు వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. డ్రైవర్లకు వాహనం లను సరైన పద్ధతిలో మెయింటెనెన్స్ చేయించుటకు అవగాహన కల్పించాలని, నిర్వహణ లోపం వల్ల మరమ్మత్తులకు గురి అవ్వడం జరగకూడదని పేర్కొన్నారు. వీరి వెంట కౌన్సిలర్లు కోరి జయ గంగ మల్లు, జుంబర్తి గంగ లక్ష్మి మ రాజ్ కుమార్, బదుగు పద్మ రాజేందర్, బొల్లారపు సప్న గిరిధర్, చీటీ లక్ష్మీ మనారాయణ, పిట్ట ధర్మరాజు, డి ఈ ఆనంద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ ఉన్నారు

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్లబాల్ రెడ్డి ఆధ్వర్యములో సీఎం సహాయనిది చెక్కులను బుధవారం లబ్ధిదారులకు అందజేశారు.మండలానికి సిఎం సహాయనిధి కింద98 చెక్కులు,దాదాపుగా23 లక్షల రూపాయల వరకు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమములో ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు గజ్జెలరాజు,ఉప సర్పంచ్ తల్లావిజయ్ రెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు,చికోడ్ గ్రామశాఖ అధ్యక్షులు కొప్పురమేష్,శాదుల్ పాష, మిడిదొడ్డి భాను,మామిండ్ల ఆంజనేయులు,దాప మహేష్,బండారి సాయి,తదితరులు పాల్గొన్నారు

## పశువులకు టీకాలు తప్పనిసరి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల గ్రామంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు.స్థానిక సర్పంచ్ నేరెళ్ల విజయ్ కార్యక్రమాన్ని ఆరంభించి మాట్లాడుతూ వ్యవసాయముతో పాటు పాడి పశువుల పెంపకం ద్వారా రైతుకు నిత్యం ఆదాయం లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలోమండల పశు వైద్యాధికారులు పూర్ణచంద్రిక,కార్యదర్శి శ్రీనివాస్,వార్డు సభ్యులు సందవేణి రాజశేఖర్,జీడికంటి అశోక్,డైరీ చైర్మన్ నాయిని మల్లేశం,గోపాల మిత్రలు రమేష్, రాజయ్య,యేసు, రంజాన్,రైతులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లలో రైతులని ఇబ్బందులు పెట్టవద్దు

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని, ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారుబుధవారం కలెక్టరేట్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.యాసంగి (రబీ)2025-2026 యొక్క వరిధాన్యం కొనుగోలు విషయములో రా మరియు బాయిల్డ్ రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్స్ మరియు సంబంధిత శాఖ ల అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూయాసంగి (రబీ)202526 సీజన్ నందు దాదాపు 483000 ఎం టి ఎస్ ల వరిధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున అందు కొరకు ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలి పారు. రైస్ మిల్లర్లు రబీ సీజన్ కు అనుగు ణంగా దాన్యం నిలువల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. రైస్ మిల్లర్లలకు కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతుల పక్షాన నిలబడి రైతులకు మరింత మేలు చేసే ఉద్దేశంతో రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు సహకరిం చాలని సూచించారు. రైస్ మిల్లర్లు వివరించి అంశాలను తప్పనిసరిగా సంబంధిత శాఖ మంత్రి గారికి మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, అలాగే మన జిల్లాకు సంబంధించిన ఎలాంటి సమస్యలైనా పరిష్కరించడానికి అన్నివేలలా అందుబాటులో ఉంటానని తెలిపారు. అలాగే రైస్ మిల్లర్ల సమస్యలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి నివేదించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో మన జిల్లాలో ధాన్యం కొనుగోలును విజయవంతంగా పూర్తి చేశామని అదే విధంగా ఈ సీజన్ కూడా అధికారులందరు సమన్వయం చేసుకుంటూ వరి ధాన్యం కొనుగోళ్లను రైతులకు



ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విజయ వంతంగా పూర్తిచేయాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్ల కోసం జిల్లాలో 435 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అందుకోసం సెంటర్ వారిగా ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. కేటాయించిన అధికారులు, మండల స్థాయి అధికారులు పంచాయతీ సెక్రటరీలు మరియు జీపివోలు సంబంధిత కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ప్రతి సెంటర్లో అన్ని ఏర్పాట్లు చేయాలని, ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే విధంగా చూడాలని మరియు రోజువారి నివేదికలు ఎప్పటికప్పుడు జిల్లా కేంద్రానికి సమాచారం అందించాలని తెలిపారు.

# జగిత్యాల వార్త

## అంతర్జాతీయ వేదికపై ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**కళాత్మక పోటీల్లో ప్రతిభా పతకాలు**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుతూ మరోసారి మెప్పించారు. రంగోత్సవ్ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ కళాత్మక పోటీల్లో ఈ పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులను కైవసం చేసుకున్నారు. డ్రాయింగ్ విభాగంలో అరెల్లి శ్రీతేజ ద్వితీయ స్థానం సాధించి క్రికెట్ కిట్తో పాటు ట్రోఫీని గెలుచుకోగా, కార్టూన్ విభాగంలో ఆకునూరి శ్రీశృతిక తృతీయ స్థానం సాధించి ట్రోఫీతో పాటు హెడ్ఫోన్ను అందుకుంది. ఇక మనీష, సుశాంత్, శ్రీనిధి, అశ్విని స్కెచింగ్, ఫింగర్ పెయింటింగ్, కలరింగ్ విభాగాల్లో ఆర్ట్ మాస్ట్రో అవార్డులు అందుకున్నారు. మొత్తం ఎనిమిది మంది విద్యార్థులు ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించగా, ముగ్గురు విద్యార్థులు కాన్సోలేషన్ బహుమతులను పొందారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ బి. లావణ్య అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన గైడ్ టీచర్ జి.వి. రమణ ప్రత్యేక బహుమతి పొందగా ఉపాధ్యాయుడు సత్యానందంకు ప్రశంసా పత్రం అందింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లావణ్య మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు గెలుచుకోవడం గర్వకారణమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్, మహేందర్, సత్యానందం, ప్రణీత, తబస్సుమ్, పద్మప్రియ, భాగ్యలక్ష్మి, శిరీష, శరణ్య, ప్రమోద, రోహిణి, అరుణ, సుధారాణి, సౌజన్య, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరుల మనోభావాలను దెబ్బతీసేలా పాటలో ఉన్న మాటల్ని తొలగించాలి

**జగిత్యాల టౌన్ ప్రభాతవార్త**

జానపద గాయకుడు రచయిత మల్లిక తేజ చిత్రీకరించిన పాటలు కుమ్మర మహిళలను కించపరిచేలా ఉన్న పదాలను తొలగించి కుమ్మర సామాజిక వర్గానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని శాలివాహన కుమ్మరి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ పత్రిక ముఖంగా డిమాండ్ చేశారు. జగిత్యాల పట్టణం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ జిల్లాకు చెందిన గాయకుడు రచయిత మల్లిక్ తేజ గుణ గుణ నడిచే టైటిల్ తో కూడిన పాటను చిత్రీకరించి యూట్యూబ్ ఛానల్ లో జానపద గేయాన్ని అప్లోడ్ చేశాడని, సదరు పాటలో కుమ్మరి కులానికి చెందిన మహిళలు యువతులను కించపరిచేలా పదాలు ఉన్నాయని ఇప్పటికే ఈ పాట పలు సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్నాయని ఈ పాట వల్ల కుమ్మరుల మనోభావాలు దెబ్బతిన్నయని, సమాజంలో మహిళలు వివక్షను ఎదుర్కొనే విధంగా పాటలో పొందుపరిచిన పాదాలను గాయకుడు వెంటనే తొలగించాలని సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేసిన వీడియోలను తొలగించి కుమ్మరి సామాజిక వర్గానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. సంబంధిత పదాలను తొలగిస్తా......ఏ వర్గాన్ని ఏ కులాన్ని కించపరచడం తన అభిమానం కాదని కుమ్మరి కులానికి చెందిన పదాలను పాటలోంచి



తొలగించిన తర్వాతనే పాటను విడుదల చేస్తానని ఈ సందర్భంగా గాయకుడు రచయిత మల్లిక్ తేజ ఇదే సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన కుమ్మరి సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ ,జిల్లా రాజకీయ విభాగం అధ్యక్షుడు కేశెటి రమేష్ ,కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి శ్రీనివాస్, మోం దయ్య, గంగారెడ్డి, గంగాధర సత్యం ఏనుగంటి జనార్ధన్, కోరేపు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన మునుగురి పవన్ ఆత్మహత్య చేసుకుని మరణించడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పవన్ మృతదేహాన్ని పరిశీలించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట అంతర్గం గ్రామ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోరపల్లి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామ పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అత్యంత ఉత్సాహంగా, సామరస్య పూర్వకంగా జరిగాయి.సంఘ సభ్యులందరి ఏకాభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.అధ్యక్షులు పిన్నంశెట్టి సదానందం ఉపాధ్యక్షులు బొమ్మకంటి రాజన్న,ప్రధాన కార్యదర్శి రాపెల్లి రవి,కోశాధికారి గాజెంగి రమేష్ దైవశెట్టి బాలే రాము ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పిన్నంశెట్టి సదానందం మాట్లాడుతూ,తమపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పద్మశాలి కుల బాంధవులందరినీ సమన్వయం చేసుకుంటూ, సంఘం అభివృద్ధికి,సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.నూతన కార్యవర్గాన్ని మోరపల్లి సర్పంచ్ కట్ట రాజేందర్ ప్రత్యేకంగా అభినందించారు. గ్రామాభివృద్ధిలో పద్మశాలి సంఘం పాత్ర కీలకమని,నూతన కార్యవర్గం విజయవంతంగా పని చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు,పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను అభినందించిన పిఆర్‌టియు టిఎస్ నాయకులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియామకమైన సంగనభట్ల దినేష్‌ని పి ఆర్‌టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వుటూరి మహేష్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేణి మల్లారెడ్డి కలిసి శుభా కాంక్షలు తెలియజేశారు.



## ధాన్యం కొనుగోలుకు సంసిద్ధం కావాలి

**జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రానున్న ధాన్యం కొనుగోళ్లకు సహకార సంఘాలు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ఆదేశించారు. జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్ల పై సహకార శాఖ ఆధ్వర్యం లో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పా టు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను వెంటనే నమోదు చేయాలని సూచించారు. రైతులకు 48 గంటల లోపే ధాన్యం కొనుగోలు డబ్బులు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో సహకార ఆధ్వర్యం లో 300 పైచిలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. సదస్సు లో పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ మాట్లాడుతూ జిల్లా రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా ధాన్యం సేకరణ కు ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా పౌర సరఫరాల అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో సంఘాల పాత్ర కీలకం అని అన్నారు. పౌర సరఫరాల శాఖ కేటాయించిన మిల్లు లకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోళ్ల పారదర్శకంగా జరిగేలా చూడాలని సూచించారు. సహకార శాఖ అధికారులు, సంఘాల కార్యదర్శులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా



*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలనీ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యసాధనకు బిఎల్ఓ సూపర్వైజర్లు,సూపర్వైజర్లు కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. సిబ్బంది అప్పగించిన విధులనుసమర్థవంతంగా నిర్వర్తించాలని, నిరక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా చేపట్టిన ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కరీంనగర్ అర్బన్ రూరల్,కొత్తపల్లి మండలాల తహసిల్దారులు, డిప్యూటీ తహసిల్దార్లు పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఓటర్ మ్యాపింగ్ ఎలా సాగుతుంది, ఎంత శాతం పూర్తయిందని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టెందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. బిఎల్ఓ సూపర్వైజర్లు, సూపర్వైజర్లు,ఆశ వర్కర్లు,అంగన్వాడి సిబ్బంది, వైద్య సిబ్బంది విస్తృతంగా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియలో పాల్గొనాలని ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియపై ఎవరు నిరక్ష్యం వహించవద్దని వారం రోజుల్లో విధించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని సూచించారు. పకడ్బందీగా వ్యవహరిస్తూ ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రతిరోజు ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియపై రిపోర్టు అందించాలనీ,వారం తర్వాత మరోసారి సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డిఓ కే మహేశ్వర్,అధికారులు, తదితరులు

# హనుమాన్ జయంతి బైక్ ర్యాలీకి పటిష్ట బందోబస్తు

## చీటింగ్ కేసుల విచారణ పై సమీ సీపీ గౌష్ ఆలం.

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

చీటింగ్ ఫోర్జరీ కేసుల విచారణలో దర్యాప్తు ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనరేట్ కేంద్రంలో చీటింగ్ కేసుల విచారణపై సమీక్ష నిర్వహించడంతో పాటు హనుమాన్ జయంతికి నిర్వహిస్తున్న బైక్ ర్యాలీపై అధికారులకు పలు సూచన లు జారీ చేశారు. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న చీటింగ్, ఫోర్జరీ కేసుల పురోగతిని సీపీ సమీక్షించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా విచారణను వేగవంతం చేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుతూ పక్కా సాక్ష్యాధారాలతో ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నగరంలో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించ తలపెట్టిన బైక్ ర్యాలీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సీపీ సూచించారు. ర్యాలీ సందర్భంగా సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని టౌన్ ఏసీపీని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్, ఎస్సైలు భాస్కర్ రెడ్డి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.




# బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

*కరీంనగర్ లీగల్,ప్రభాతవార్త:*

కరీంనగర్ బార్ అసోసియేషన్ కు గత నెల 26న జరిపిన ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గంకు బుధవారం జిల్లా కోర్టు ఆవరణలో ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బార్ కౌన్సిల్ సభ్యుడు పొన్నం అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేపించారు..వారిలో అసోసియేషన్ అధ్యక్షుడిగా గడ్డం లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా బండ శివకుమార్,బొడ్ల గీతారాణి, ప్రధాన కార్యదర్శిగా చంద్రపాటి కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శులుగా సుంకే దేవకిషన్,మంగపల్లి అనురాధలు,కోశాధికారిగా బొజ్జ స్వామి,లైబ్రరీ కార్యదర్శిగా బోడపట్ల రాజేష్,స్పోర్ట్స్ కల్చరల్ కార్యదర్శిగా బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ముప్పిడి మదన్ బాబు, సిహెచ్ భూమాచారి, నీరుమల్ల సంధ్యారాణిలు, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బెజ్జంకి శ్రీనివాస్, బి శాంతి కుమార్, జి కరుణశ్రీ లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అందరి సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్, మహిళా న్యాయ వాదులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.



# నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కొరడా 70 వాహనాలు సీజ్

*కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:*

నగరంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు కొరడా జలపించారు. సిపి గౌష్ ఆలం ఆదేశాల మేరకు, బుధవారం నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సంజీవ్ పర్యవేక్షణలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్లో భాగంగా సరైన నెంబర్ ప్లేట్లు లేని, నెంబర్ ప్లేట్లను ట్యాంపరింగ్ చేసిన 70 ద్విచక్ర వాహనాలను పోలీసులు గుర్తించి సీజ్ చేశారు. పట్టుబడిన వాహనాలకు నిబంధనల ప్రకారం వెంటనే నెంబర్ ప్లేట్లను ఏర్పాటు చేయించి, సంబంధిత వాహనదారులపై భారీ జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ కొందరు ఉద్దేశపూర్వకంగానే నేరాలకు పాల్పడాలనే ఆలోచనతో , చలానాల నుండి తప్పించుకోవడానికి నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడుపడం నేరమన్నారు. ప్రతి వాహనానికి స్పష్టంగా కనిపించే నెంబర్ ప్లేట్ ఉండటం తప్పనిసరి అన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా వాహనదారులు తమ వాహనాలకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం నెంబర్ ప్లేట్లను అమర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు నడిపే వాహనాలకు నెంబర్ ప్లేట్లు ఉన్నాయో లేదో గమనించాలన్నారు. నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు.



# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఖాదర్ గూడెం సర్పంచ్ కనేవేణి అక్షయ

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మండలంలోని ఖాదరగూడెం గ్రామలో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం పశువైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.. ఈ కార్యక్రమంని గ్రామ సర్పంచ్ కనేవేణి అక్షయ శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అక్షయ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలోని 302 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీలత రాజేష్, వార్డు సభ్యులు ఆకునూరి మల్లయ్య, అజీమ్ షాషా, జిల్లెల్ల రాజు, జంగ రాధిక, చొప్పరి శంకర్, కీసరి సందీప్, పోలవేణి లక్ష్మి తదితరులు, సిబ్బంది సంధ్య రాణి, కనకయ్య,కిరణ్,,వెంకటయ్య, మరియ, రైతులు పాల్గొన్నారు.






# పేదల సొంతింటి కల నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి..

## పచ్చునూర్ లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం..

## పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి..

*మానకొండూర్,ప్రభాతవార్త:*

పేద ప్రజల సొంతింటి కలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మానకొండూరు మండలంలోని పచ్చునూర్ గ్రామంలో నెలవేణి జ్యోతి రవి నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో



పేద ప్రజల కు డబల్ బెడ్ రూమ్ నిర్మాణం చేపట్టిన దాఖలాలు లేవని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పేదల సొంతింటి కలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చి పేద గుండెల్లో నిలిచారన్నారు. ముందుగా గ్రామా నికి విచ్చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లికి గ్రామస్తులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్నంది కిషన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమలరెడ్డి, మద్దికుంట సర్పంచ్ బుర్ర శ్రీధర్ గౌడ్, అశోక్. మండల పార్టీ సీనియర్ నాయకులు రెంటాల లక్ష్మారెడ్డి, దవ్వ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో వరలక్ష్మి తదితరులు, సహదేవ్, మానకొండూరు సిఐ శ్రీలత, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ .ఎమ్మెల్యే కవ్వంపల్లి

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టి కల్యాణ లక్ష్మి తదితర నిరుపేద ఆడబిడ్డలకు వరం మానకొండూర్ ఎమ్మెల్యే , టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్ఎండి కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి తదితర చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూకళ్యాణ లక్షీ తదితర, షాదీ ముబారక్ పథకాలు పేద, మధ్య తరగతి వర్గాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ పథకాల ద్వారా లక్షా నూటపదహారు రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన కుటుంబాలకు ఈ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. పేద ఆడ పడచులు పెళ్లిళ్లకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నదని ఆయన వివరించారు. ఈ పథకాలు పేదలకు ఎంతోలాభదాయకంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తాహసిల్దార్ కర్ర శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, మాజీ ఎంపీపీలు శ్రీగిరి రంగారావు,కుంట రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పొన్నాల సంపత్, గొట్టిముక్కల సంపత్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, పాలు రాము,రమేష్,నరేందర్ రెడ్డి,చింతల తిరుపతి రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రవీందర్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ సిబ్బంది



## కీడుసోకిందని ఊరుడిచిపెట్టి ఆరుబయట వంట వార్పులు..

### బెంబేలెత్తిపోతున్న గ్రామస్థులు..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం ఎల్లలుదాటి చంద్ర మండలంపై నివాసం ఏర్పర్చుకుంటున్న ఈరోజుల్లో ఇంక మూడ నమ్మకాలు గ్రామాలలో పల్లె ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. దురదృష్టవశాత్తు గడిచిన చిన్న, పెద్ద అనే వయస్సు తేడా లేకుండా మృత్యువాత పడడంతో బెంబేలెత్తిపోయిన ఆ పల్లె ప్రజలు వేద పండితులు చెప్పారని కీడు సోకిందని ఊరు విడిచిపెట్టి బయటకు వెళ్ళిపోయిన సంఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కేశవపూర్ లో వెలుగుచూసింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కేశవపూర్ లో సుమారు 200పై చిలుకు వ్యవసాయ కుటుంబాలు జీవిస్తుం టాయి. ఆ ప్రాంతాన్ని విధి పగపట్టినట్లుగా చిన్న, పెద్ద వయస్సు తేడా లేకుండా మృత్యువాత పడడంతో గ్రామస్థులు తీవ్ర భయభ్రాంతులకు గురైపోయారు. జరుగుతున్న సంఘటనలపై గ్రామస్థులు వేద పండితులను సంప్రదించగా.. కేశవపూర్ గ్రామానికి కీడు సోకిందని ఒక రోజు ఊరిలోని ప్రజలందరూ సూర్యోదయానికి ముందు స్నానాలు, జపాలు ఏమి చేయకుండానే ఇల్లు, వాకిళ్లు ఊడ్చి చల్లకుండానే గ్రామస్థులంతా పశువులు, గొర్రెలు, మేకలు మనుషులంతా కనుచూపు మేరలో ఊరు కనిపించకుండా ఊరు బయటకు వెళ్ళి వంట వార్పులు చేసుకొని అక్కడనే భోజనాలు చేసి సూర్యాస్తమయం పూర్తయిన తర్వాత ఊరులో అడుగుపెట్టాలని పండితులు చెప్పడంతో ఆదివారం రాత్రి 34 గంటల లోపే తనుగుల మానేరు పరివాహక ప్రాంతానికి వెళ్లి అక్కడనే మేకలు, గొర్రెలు, కోళ్లను కోసుకొని క్షుద్ర దేవతలకు బలిహారాలు ఇచ్చి వంటలు చేసుకొని తిన్నాక రాత్రి పొద్దుపోయాక గ్రామంలో అడుగుపెట్టారు. ఒక రోజు ముందే వార్డు కౌన్సిలర్ పాతకాల మోనిక అనిల్ డప్పు చాటింపు చేసి ఊరు వదిలి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటన కరీంనగర్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.



## నంది అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

గత నెల 29వ తేదిన తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో కరీంనగర్ ఫిలీం భవన్‌లో తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు జాతీయ పురస్కారాల అందుకున్న పలువురి రాష్ట్ర బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు దబ్బెట రవీందర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సదర్భంగా బతుకమ్మ తల్లి గ్రంథకర్త, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ రంగాల శాంతి కృష్ణ ఆచార్య, సినీ హాస్యనటుడు ఆర్‌ఎస్ నంద, సహజనటి రాధిక, బూట్ల రాజమల్లయ్య, కాసుల కిరణ్‌కుమార్, సంస్థ జాతీయ అధ్యక్షులు పోలోజు రాజ్‌కుమార్‌లు జమ్మికుంట ప్రాంతం నుండి సామాజిక సేవ, మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి యెబూషి శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాసేవ రంగంలో టంగుటూరి రాజ్‌కుమార్, విద్యా, సేవా రంగంలో చిటికెన వేణు, విద్యా సేవారంగంలో గుడిమిల్ల బలరాం, సామాజిక సేవా రంగంలో శ్రీరామోజు మహేంద్రచారి, ప్రజాసేవా రంగంలో గుడూరి శ్రీనివాస్‌రెడ్డి, సామాజిక సేవ రగంలో రాంపెల్లి జయప్రకాష్‌లకు ఉగాది మహానంది జాతీయ పురస్కారం చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిసి నాయకులు దబ్బెట రవీందర్ మాట్లాడుతూ వివిధ రంగాల్లో సేవ చేసినందుకు గుర్తింపుగా వీరిని మహానంది జాతీయ పురస్కారాలు ప్రధానోత్సవం చేసినందుకు తెలుగు వెలుగు సాహితి వేడుకకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసుల కిరణ్‌కుమార్, బొజ్జ వేణు, దొడ్డె కిరణ్‌కుమార్, సైదాబాద్ ఉప సర్పంచ్ ఉష్కమల్ల తిరుపతి, పాత ప్రసాద్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## అవినీతికి పాల్పడితే సహించేది లేదు..

### మున్సిపల్ కమిషనర్ అయాజ్, చైర్మెన్ ప్రశాంత్ కుమార్

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అర్పిలు అవినీతికి పాల్పడితే సహించేది లేదని మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్,



మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ లు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో అర్పిలతో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్ డోర్ చెత్త సేకరణ, మున్సిపల్ అభివృద్ధిలో అర్పిల పాత్ర చాలా కీలకమైనదన్నారు. అర్పిలు సంఘాలకు బ్యాంక్ నుండి లోన్ ఇప్పించడం బాధ్యత అని వారు అన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. సంఘ సభ్యులు లోన్ ఇచ్చే ముందు డబ్బులు అడుగుతున్నారని మా దృష్టికి కానీ, ఏసీబీ అధికారులకు గానీ సమాచారం నేరుగా ఇవ్వవచ్చు అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా ఇంచార్జి టి.ఏం.సి మల్లీశ్వరి, సి.ఎల్.అర్పిలు, అర్పిలు, సమాఖ్య ఓబీలు పలువురు పాల్గొన్నారు.

## నేడు గ్రామ సభలు, వార్డు సభలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

ప్రజా పాలన – ప్రగతి నివేదన కార్యక్రమంలో భాగంగా ఈనెల రెండవ తేది గురువారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం హుజురాబాద్ మండలంలోని 19 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎంపిడివో తూర్పాటి సుగుణ తెలిపారు.

## డంపింగ్ యార్డ్ కై కరపత్రం ఆవిష్కరణ

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

పివి సేవా ట్రస్ట్ అధ్యక్షులు బెల్లి రాజయ్య ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ చేపట్టిన నిరసన దీక్ష శిబిరం వద్ద కరపత్రాన్ని నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బెల్లి రాజయ్య మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ఈ ప్రాంతంలో జరిగే వాతావరణ నీటి కాలుష్యాల వల్ల జరిగిన నష్టాలను ఈ కరపత్రంలో పొందుపరిచాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి కరపత్రం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఈశ్వర్ రెడ్డి, పోలాడి రామారావు, జైపాల్ రెడ్డి, పోల్సాని రామారావు, వేల్పుల రత్నం, సందెల వెంకన్న, కౌన్సిలర్ ఖాలిద్ హుస్సేన్, తునికి సమ్మయ్య, హనుమంత రావు, ప్రశాంత్, రవీందర్ రావు, పన్నాల శివాజీ, బాలరాజు, ఇంద్రసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ ఇంచార్జి డిప్యూటి డిఎంహెచ్ఓ గా డాక్టర్ శ్రావణ్ నియామకం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ ఇంచార్జీ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ గా డాక్టర్ గొట్టె శ్రావణ్ ను నియమిస్తూ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇంతకాలం హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ గా పని చేస్తున్న డాక్టర్ చందు సెలవు పై వెళ్లడంతో జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ శ్రావణ్ ను ఇంచార్జీగా నియమించారు.



ఈ నేపథ్యంలో బుధవారం డాక్టర్ శ్రావణ్ హుజురాబాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ శ్రావణ్ పదవి బాధ్యతలు స్వీకరించడం పట్ల ప్రైవేట్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు కర్ర పాపిరెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, దాసి కుమారస్వామి, బద్దుల శ్రీధర్, డాక్టర్ రాహుల్, సంగెం శ్రీనివాస్, తిరుపతి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.




## 86 పశువులకు .... గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు .

**వీణ వంక , ప్రభాత వార్త :**



వీణ వంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామంలో బుధవారం 86 పశువులకు పశువైద్యాధికారులు శ్రీకాంత్,అభిలాష్ రెడ్డిలు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ కార్య క్రమములో గ్రామ సర్పంచ్ గజ్జెల్ల మొగిలయ్య, వైద్య సిబ్బంది ,రైతులు హరీష్ రెడ్డి,పరశురాములు,ఓదెలు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామ సభలు.....

**వీణ వంక,ప్రభాత వార్త:**

ప్రజాపాలన...ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేడు వీణ వంక మండలం లోని 26 గ్రామ పంచాయతీ లలో ప్రత్యేకాదికారుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించబడునని ఇంచార్జి ఎంపీడీ ఓ కత్తి శ్రీధర్ గౌడ్ బుధవారం తెలిపారు.ఈ గ్రామసభలకు మహిళా సంఘాల సభ్యులు,కళ్యాణ లక్ష్మి శ్రీ, షాది ముభారకు,రైతు భరోసా లబ్ది దారులు,యువకులు,రైతులు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్న వారు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.,

## నేరెళ్ల గ్రామ యాదవ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..

**కమలాపూర్: ప్రభాతవార్త.**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని నేరెళ్ల గ్రామంలో యాదవ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని



యాదవ సంఘం సొసైటీ సభ్యులు సమావేశమై, నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కమిటీలో అధ్యక్షులుగా దద్దు కుమారస్వామి యాదవ్, ఉపాధ్యక్షుడు గోపురవేణి తిరుపతి యాదవ్, ప్రధానకార్యదర్శి దొంగల రాజు యాదవ్, కార్యదర్శి బేతి రవీందర్ యాదవ్, కోశాధికారి మొర్రి రవీందర్ యాదవ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు దద్దు కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ, యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన యాదవ కమిటీ సభ్యులకు మాజీ సర్పంచ్ దొంగల శ్రీనివాస్ తిరుపతమ్మ, మాజీ ఎంపీటీసీ కొండం శ్రీనివాస్, సంఘం సొసైటీ సభ్యులు, తదితరులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**-ఎకరాకు రూ 40, వేల నష్టపరిహారం అందించాలి**

సుల్తానాబాద్(కాల్వ శ్రీరాంపూర్) ప్రభాతవార్త: మండలంలోని మల్యాల (జగ్గయపల్లి) గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన అకాల వర్షాల వల్ల నేలకొరిగిన మొక్కజొన్న పంటలను పెద్దపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంట నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరుకాలం శ్రమించి పండించిన పంటలు ఒక్కసారిగా నాశనం కావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకుని, ఎకరాకు రూ. 40,000 చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులకు అండగా నిలిచి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మల్యాల గ్రామ సర్పంచ్ భూస సదాశివారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీషఅనీల్, ఉప సర్పంచ్ లోనే సదయ్య, మాజీ సర్పంచ్ జక్కొ రవీందర్, ఉల్లి సురేందర్, శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ ఆడేపు శ్రీదేవిరాజు, మాజీ వైస్ చైర్మన్ కామిడి సంధ్యా వెంకట్ రెడ్డి, జక్కొ విష్ణువర్ధన్, శ్రీనివాస రెడ్డి,



సాగర్ రెడ్డి, లెక్కల వేణుగోపాల్ రెడ్డి, పిన్నింటి సంపత్ రెడ్డి, మాతంగి హరీష్, కంది రమేష్, కామిడి రామ్ రెడ్డి, కాసర్ల సదాశివ రెడ్డి, రాపర్తి మల్లయ్య, వేల్పుల సంపత్, బొల్లి సతీష్, పెండ్రు రఘుపతి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పెద్ద ఎరబాటి రవి, ఒడ్నాల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకుడు కుంభం రాజు తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# మే 10 నుంచి హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం ప్రారంభం

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



మే 10 నుంచి హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ కలిసి జనగణన 2027 పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఏప్రిల్ 15 లోపు హెచ్ ఎల్ బీ బ్లాక్ నిర్ధారణ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. జనగణన 2027 రెండు దశలలో జరుగుతుందని, ప్రస్తుత సంవత్సరం హౌజ్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి సంబంధించి 35 ప్రశ్నల వివరాలు నెల రోజుల వ్యవధిలో సేకరించాలని తెలిపారు. ఫిబ్రవరి 2027లో హౌస్ లిస్టింగ్ ప్రకారం జనాభా వివరాల సేకరణ జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి 300 ఇండ్లు లేదా 800 జనాభాను ఒక బ్లాక్ (హెచ్ ఎల్ బీ) గా నిర్దేశించి జనాభా లెక్కలు చేసేందుకు బృందాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఫీల్డ్ సర్వే సమయంలో అంచనా కంటే ఎక్కువ ఇండ్లు ఉండే అవకాశం ఉన్నందున 15 శాతం అధికంగా ఎన్యుమరేటర్ల నియామకం చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాలలో హెచ్ ఎల్ బీ లు పెరిగే అవకాశం ఉందని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల వారీగా పేపర్ రిపోర్ట్ సిద్ధం చేసి ఆన్లైన్ నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు బి. గంగయ్య, సురేష్, ఎంపీడీఓలు, తహసిల్దారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను విజయవంతం చేయాలి

**పెద్దపల్లి ఎంపీడీవో శ్రీనివాస్**

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పెద్దపల్లి మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ఆధ్వర్యంలో గౌరవ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు నేడు (ఏప్రిల్ 2, 2026) నిర్వహించవలసిన గ్రామ సభలపై కీలక సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామ సభల నిర్వహణకు ప్రామాణిక విధానాలను అనుసరించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అలాగే సన్నరకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డుల వంటి సంక్షేమ



పథకాల అమలుపై గ్రామాలలో జరిగిన అభివృద్ధి ప్రణాళికలను రేపటి గ్రామ సభలలో చర్చించాలని సూచించారు. గ్రామాలలో తగిన ఏర్పాట్లు చేసి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఈ సభల ద్వారా ప్రభుత్వ ఫలాలు అర్హులకు అందేలా చూడాలని కోరారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిపిఐ పోరాటాలను బలోపేతం చేయాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు సిపిఐ పోరాటాలను బలోపేతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపునిచ్చారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రాష్ట్ర సమితి పిలుపు మేరకు 'గడప గడపకు సిపిఐ' విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, రైతుల హక్కులను కాలరాసేలా మూడు రైతు చట్టాలను, కార్మిక హక్కులను హరించేలా నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఎలఐసీ, బ్యాంకులు, టెలికాం, గనులు మరియు రక్షణ రంగాన్ని కూడా ప్రైవేటీకరిస్తూ అదానీ, అంబానీ వంటి పెట్టుబడిదారులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ధ్వజమెత్తారు. విద్యా రంగాన్ని ప్రైవేటీకరిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నెలకొన్న ఇటువంటి పరిస్థితుల్లో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల కార్యదర్శి పూసాల రమేష్, సహాయ కార్యదర్శి ఆరెపల్లి మానస్ కుమార్, విద్యార్థి సంఘ నాయకులు బాలసాని లెనిన్, నాయకులు చంద్రగిరి ఉదయ్, బండారి సదానందం, జోగుల రామస్వామి, కాదాసి సదయ్య, మాచర్ల లక్ష్మణ్, శంకర్, కల్లేపల్లి రవి, బాలాజీ, పెర్క రాయమల్లు, దొమ్మటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. తమ వంతు విరాళాలు అందించి పోరాటాల పార్టీకి చేయూతనివ్వాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సిసి రోడ్ నిర్మాణం ప్రారంభం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మండలంలోని గర్రెపల్లి గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణా రావు ఆదేశాల మేరకు, ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం నిధుల నుండి గ్రామానికి కేటాయించిన రూ. 15 లక్షలతో ఈ పనులు చేపట్టారు. గ్రామంలోని గీకురు శకుంతల ఇంటి నుండి బిజిలి మల్లే శం ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణం జరుగు తోంది. ఈ రహదారి నిర్మాణంతో సంవత్స రాలుగా రోడ్డు లేక



ఇబ్బందులు పడుతున్న వార్డ్ ప్రజలకు ఎంతో ఉపశమనం కలగనుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ నవీన్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్ద లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే విజయరమణారావుకు కృత జ్ఞతలు తెలిపారు.

## పెద్దపల్లి వార్త

# ఎన్టీపీసీ గేట్ వద్ద జేఏసీ నిరసన

–లేబర్ కోడ్ల రద్దు డిమాండ్

ఎన్టీపీసీ, ప్రభాతవార్త:



ఎన్టీపీసీ గేట్ నెం. 2 వద్ద జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 8 నుంచి 9:30 వరకు సుమారు 200 మంది కార్మికులు నిరసన చేపట్టారు. నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నుంచి చిలుక శంకర్, సీఐటీయూ నుంచి లక్ష్మారెడ్డి, ఏఐటీయూసీ నుంచి నాంసాని శంకర్, టీయూసీఐ నుంచి తోకల రమేష్, టీఆర్ఎస్ నుంచి ఇజ్జగిరి భూమయ్య, ఐఎన్టీయూసీ నుంచి భూమల చందర్, కేసీఎంఎస్ నుంచి చింతల సత్యం, టీఎన్టీయూసీ నుంచి ఏ. శ్రీనివాస్, పి. వెంకటస్వామి, టీ. సత్యం, ఆర్. లక్ష్మయ్య, పెగడపల్లి వెంకటస్వామి, ఈసం పెల్లి రాజేందర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ వీరస్వామికి ఘన సన్మానం చేసిన సీఐ,ఎస్ఐ

పదవి విరమణ పొందుతున్న వీరస్వామి దంపతులకు సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తు పదవి విరమణ పొందిన మూల వీరస్వామి కి పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ మూల ప్రభావతి వీరస్వామి దంపతులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐ సుబ్బారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ నా శేష జీవితంలో 37 సంవత్సరములు ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేశానని 1989లో ట్రైనింగ్ ఐ మొట్టమొదటి పోస్టింగ్ ఎల్లారెడ్డిపేటలో కానిస్టేబుల్ గా బాధ్యతలు చేపట్టామన్నారు కానిస్టేబుల్ గా విధులు మంచిగా నిర్వహించడంతో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ అదేవిధంగా ఏఎస్ఐ ప్రమోషన్ వచ్చిందన్నారు ఇందులో పోత్కపల్లిలో సుమారు ఆరు సంవత్సరాలు విధులు నిర్వహించామని మా దాంపత్య జీవితంలో ఇద్దరు పిల్లలు వారిని చక్కగా విద్యాబుద్ధులు నేర్పించి మంచిగా తీర్చిదిద్దామని అన్నారు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ వీరస్వామి 1989లో ట్రైనింగ్ పూర్తి చేసి మొట్టమొదటి పోస్టింగు ఎల్లారెడ్డిపేటలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించారు దాదాపు 37 సంవత్సరాల సర్వీసు పోలీస్ శాఖలో పూర్తి చేశారని విధులలో ప్రజలకు అందుబాటులో ఉండి ఎంతో సేవలు చేసి మంచి పేరు తెచ్చుకొని పోలీస్ శాఖలో ఒక బాధ్యతగా ఉద్యోగం చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్, సురేందర్ రాజ్ ఏఎస్ఐ కిషన్ హెడ్ కానిస్టేబుల్ కిషన్ పోలీస్ కానిస్టేబుల్స్ రాజు యాదవ్ రాజేందర్ అశోక్ రాజు శ్రవణ్ రాజు గౌడ్ రవి ఇతర కానిస్టేబుల్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త

# కొండగట్టు ఘటనకు అధికారులు పాలకుల నిర్లక్ష్యమే

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

మల్యాల/ప్రభాతవార్త

కొండగట్టులో హనుమాన్ జయంతి ఉత్సవాల వేళ అపశృతి జరగడం శోచనీయ మని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు, హనుమాన్ జయంతి ఉత్సవాలకు భక్తుల రద్దీ పెరుగుతుందని తెలిసి కూడా నామమాత్రపు చర్యల వల్ల, ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని ఆయన విమర్శించారు, సంఘటనలో 15 మంది భక్తులు గాయపడడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు,,ఇందుకు బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొండగట్టు ఆలయాన్ని పట్టించుకున్న పాపన పోలేదు. నిత్యం వేలాది భక్తులు జయంతి సమయంలో లక్షలాది భక్తులు



దర్శించుకునేందుకు వస్తారనీవారి కనీస అవసరాల మౌలిక సదుపాయాల కోసం, చేపట్టిన పనులే నాసిరకంగా ఉండడం వల్లే ఈరోజు ఇలాంటి సంఘటన జరిగిందని ఆయన విమర్శించారు, మునుముందు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాటిస్తామైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు,

# కొండగట్టు జయంతికి బాంబు స్క్వాడ్ తో భద్రత

మల్యాల /ప్రభాత వార్త




కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న చిన్న జయంతి ఉత్సవాలకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్లను చేశారు, ఈ మేరకు 900 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయగా,దీనికి తోడు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు, మూడు రోజులపాటు జరిగే జయంతి ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృతమైన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు, ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో ఆయా బృందాలు ఆధ్వర్యంలో తనిఖీలు చేపడుతున్నారు, పార్కింగ్ ఆలయ ప్రధాన ప్రవేశద్వారాలు వివిధ దర్శనాలకు చెందిన ప్రవేశ ద్వారాలు భక్తులు ఎక్కువగా రాకపోకలు చేసే ప్రదేశాలు అనుమానస్పద వస్తువులు వ్యక్తులపై కూడా నిఘా తీవ్రతరం చేశారు, జయంతికి వచ్చిన భక్తులు కూడా పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు,

# నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



చొప్పదండి నియోజకవర్గం లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు .గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అర్కుటి భూధమ్మ,ఆదుర్తి కళ్యాణి ఎల్లయ్య, ఆదుర్తి కళ కిషన్,కనుకుంట్ల మైహిత రాజశేఖర్ గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరైనారు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు అర్కుటి భూధమ్మ,ఆదుర్తి కళ్యాణి ఎల్లయ్య, ఆదుర్తి కళ కిషన్,కనుకుంట్ల మైహిత రాజశేఖర్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో రెండేళ్లలోనే అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. కురిక్యాల గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని 208 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే 94 మంది లబ్ధిదారులు సొంత ఇంటిని నిర్మించుకొని గృహప్రవేశం చేసినట్లు తెలిపారు.రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లో నిరుపేదల సొన్నతటి కలను నిజం చేస్తామని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మార్వో అంబటి రజిత, ఎంపి డిఓ.దమ్మని రాము, స్థానిక సర్పంచ్ కడారి హారిక కనకయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పురుమల్ల మనోహర్, సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, రేండ్ల శ్రీనివాస్, రామిడి రాజిరెడ్డి, బీర్ల ఆనందం,చిందం ఆంజనేయులు,మేర్గ కొండయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,మ్యాక వినోద్,అర్కుటి లింగయ్య ,రాగుల సుధాకర్, మేర్గ శ్రీనివాస్, మంత్రి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

గంగాధర,ప్రభాత వార్త :



మండలం లోని రంగారావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులను సర్పంచ్ దాసరి శంకరయ్య ప్రారంభించారు గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు ఇక్కడ ఉప సర్పంచ్ ద్యావ బహదూర్ రెడ్డి,కార్యదర్శి మోనిక,వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# దారులన్నీ కొండగట్టు అంజన్న వైపే

## నేడు హనుమాన్ చిన్న జయంతి

## వేలాదిగా తరలివస్తున్న దీక్షపరులు

## జైశ్రీరామ జై హనుమాన్ తో

## మారుమోగుతున్న అంజన్నాలయం

మల్యాల/ప్రభాతవార్త

కొలిచే వారికి కొంగుబంగారం కోరిన వారికి వరాలిచ్చే కొండగట్టు అంజన్న దివ్య క్షేత్రం హనుమాన్ దీక్ష పరుల తో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది, నేడు హనుమాన్ జయంతి సందర్భంగా మాల విరమణ లకు, శ్రీ స్వామివారి దర్శనాలకు వేలాది భక్తులు కొండపైకి చేరుకుంటున్నారు,జై శ్రీరామ్ జై హనుమాన్,, రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి నామ స్మరణ లు నగర సంకీర్తనలతో తరలి రావడంతో కొండగట్టు అంజన్నాలయం పులకరించిపోతుంది, తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో బుధవారం హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ఘనంగా మొదలయ్యాయి, ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలను నిర్వహించారు,నేడు స్వామివారి పుట్టినరోజు సందర్భంగా హనుమాన్ మాల దీక్షలు చేపట్టిన వేలాది మంది భక్తులు తమ ఇరుముడులతో స్వామివారి ఆలయానికి పాదయాత్రలతో చేరుకుంటున్నారు, దీంతో కొండగట్టు నలుమూలల దారులన్నీ కాషాయవర్ణమయ్యాయి, ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల తో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కు చెందిన వేలాదిమంది దీక్ష పరులు మాల విరమణకు కొండగట్టుకు చేరుకుంటున్నారు, బుధవారం తెల్లవారుజాము నుండి భక్తులు మాల విరమణ చేసుకుని పుణ్య స్నానాలు స్వామివారి దర్శనానికి బారులు తీరారు, మాల విరమణ కేంద్రంలో స్వామివారి సమక్షంలో దీక్ష చేపట్టిన భక్తులు మాల విరమణ చేసుకున్నారు, అనంతరం ఇరుముడులను విప్పి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు, అనంతరం ఆలయంలో కూడా శ్రీ స్వామివారినీ దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుని వెళ్తున్నారు, ఇదిలా ఉండగా భక్తుల కోసం ఆర్టీసీ దిగు వ స్టేజి నుండి కొండపైకి బస్సులు నడపగా , వేలాది మంది భక్తులు మెట్ల దారి ఘాట్ రోడ్డు ద్వారా కాలినడకన ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు, వేలాదిగా భక్తులు తరలి రావడంతో పార్కింగ్ ఏరియాలు రద్దీగా మారాయి, భక్తులకు చలివేంద్రాలు, చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు, ఎప్పుడు లేని విధంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసులు బందోబస్తుతో పాటు ప్రత్యేకంగా బాంబు, డాగ్ స్క్వాడ్లను వినియోగిస్తున్నారు, జయంతి మొదటిరోజు సుమారు 50 వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా వేస్తున్నారు, అయితే గురువారం జరగనున్న చిన్న జయంతికి రెండు లక్షలకు పైగానే భక్తులు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు, ఈ మేరకు అర్ధరాత్రి వరకు భక్తులు కొండపైకి భారీగా చేరన్నారు,



# ఓబులాపూర్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామంలో నూతనంగా చేపట్టనున్న గ్రామపంచాయతీ భవనం నిర్మాణం పనులకు బుధవారం సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూమి పూజ చేశారు, అంతేకాకుండా గ్రామములో మహిళా సంఘపాన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు, కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా రాజు

రామడుగు ప్రభాతవార్త :



రామడుగు మండల కేంద్రం లోని వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ కమిటీ నూతన చైర్మన్ గా పెందోట రాజు ను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు.. ఉపాధ్యక్షులుగా శ్రీ రామోజు కిషన్, జనరల్ సెక్రటరీ గా శేకెళ్ళ సింహ చారి,క్యాశీయర్ గా వడ్లురి శంకర చారి, జనరల్ మేనేజర్ గా కట్ట శ్రీధర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ సంగం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని తనకు సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పారిశుధ్య పనులు,నీటి సరఫరా పకడ్బందీగా చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్
వేములవాడ టౌన్, ప్రభాతవార్త





:వేములవాడ మున్సిపల్ పరిధిలో నిత్యం పారిశుధ్య పనులు, నీటి సరఫరా పనులు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ మున్సి పల్ లో బడ్జెట్ మీటింగ్ చాలా కీలకమని, రెవెన్యూ వ్యయంలో భాగంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, కరెంట్ బిల్లులు, రుణాల చెల్లింపు, పారిశుధ్య పనులకు చెల్లింపులు, ఇతర ఖర్చులు ఉంటాయని, తప్పనిసరిగా10శాతం గ్రీన్ బడ్జెట్ ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకం, సంరక్షణకు ఖర్చు చేయాలని సూచించారు. మున్సిపల్ కార్మికులందరికీ వెంటనే బీమా చేయించాలని కమిషనర్ ను ఆదేశించారు. మున్సిపల్‌కు రావాల్సిన పన్నులు100శాతం వసూలు చేయడంతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళ్తే 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్ వార్డ్ సభ్యులు తమ పరిధిలో ఇంటి, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేసేందుకు సహకరించాలని, అన్ని షాప్ లు లైసెన్స్ తీసుకునేలా చూడాలని సూచించారు. మున్సిపల్ నిధులతో నిర్మించిన భవానాలు అన్ని వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. తడి చెత్తను ఎరువుగా చేసి విక్రయించాలని, పొడి చెత్తను విక్రయిస్తే బల్దియాకు ఆదాయం వస్తుందని తెలిపారు. పార్కులు, వైకుంఠ ధామాలు, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. వేములవాడ గుడి చెరువు బండ్ పార్క్ ప్రారంభానికి సిద్ధం అవుతుందని, నిర్వహణ పక్కాగా ఉండేలా చూసుకోవాలని . నాంపల్లి గుట్టపై ఎయిర్ ఫోర్సు యుద్ధ విమానం ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య రాకుండా వార్డు సభ్యులు, అధికారులు చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ జయంత్ కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్‌లో మినిట్ బుక్ నమోదు అంశంపై ప్రతిపక్ష కౌన్సిలర్ల నిరసన

-వేములవాడ మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో
ప్రతిపక్ష కౌన్సిలర్ల ఆగ్రహం
-మునిసిపల్ అధికారుల నిర్ణయాన్ని తప్పు పట్టిన ప్రతిపక్ష కౌన్సిలర్లు
వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్‌లో పరిపాలన పరమైన సమావేశం జరుగుతున్న సమయంలో నమోదు చేయాల్సిన మినట్ బుక్ లో తర్వాత నమోదు చేస్తామని మున్సిపల్ అధికారులు ప్రకటించడం పట్ల బిఆర్ఎస్, బిజెపి పార్టీ కౌన్సిలర్లు తప్పుపడుతూ సమావేశాన్ని బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. బడ్జెట్ ను ఆమోదించిన తర్వాత కౌన్సిలర్లకు బడ్జెట్ సమావేశంపై ఏడు రోజుల గడువు తో కూడిన సమయాన్ని ఇవ్వాల్సి ఉండగా కేవలం మూడు రోజుల ఇవ్వడాన్ని నిరసిస్తూ కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు. అనంతరం అభ్యంతరం వ్యక్తం చేసిన దానిని మినట్ బుక్కులో నమోదు చేయాలని కౌన్సిలర్లు కమిషనర్ సంపత్ కుమార్ ను కోరారు. మినిట్ బుక్ తర్వాత రాస్తామని అందులో పేర్కొంటామని ఆయన సమాధానం చెప్పారు. సమావేశం జరుగుతున్నప్పుడు నమోదు చేయాల్సిన అంశాలను తర్వాత నమోదు చేస్తామని చెప్పడం ఏంటని కౌన్సిలర్లు నిరసన వ్యక్తం చేసి పోడియం ముందు బైఠాయించారు. అనంతరం నినాదాలు చేస్తూ మున్సిపల్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద చేరుకొని బయట నిరసన వ్యక్తం చేశారు. అవగాహన లేకుండా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారని వారు మండిపడ్డారు. దీనిపై జిల్లా కలెక్టర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ డైరెక్టర్ కు కూడా ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు చేసిన ఆరోపణలపై మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ను వివరణ కోరగా ఈరోజు జరిగిన సమావేశంలో కౌన్సిలర్లు పలు అంశాలు తమ దృష్టికి తీసుకు వచ్చారని తప్పకుండా త్వరలో జరగబోయే సమావేశంలో వాటిని పొందుపరుస్తామని తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలంలోని ఎదురు గట్ల గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం భక్తజన సందోహంతో కిక్కిరిసింది స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా గౌరవ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మానవ జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిలను జయించి నిజమైన ప్రశాంతతను పొందటానికి ఆధ్యాత్మిక చింతన ఒక్కటే మార్గమని అన్నారు దేవాలయాల్లో జరిగే ఇలాంటి ఉత్సవాలు భక్తులతో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా మనసుకు నెమ్మదని ఆత్మకు ఆనందాన్ని కలిగిస్తాయని అన్నారు. వేగవంతమైన జీవన శైలిలో పెరుగుతున్న ఆందోళనలను అధిగమించడానికి ధ్యానం. భక్తి మార్గం ఎంతో అవసరమని. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇటు వంటి వేడుకలు నిర్వహించడం ద్వారా భక్తి భావనతో పాటు సామాజిక సమగ్రత. ఐకమత్యం. మరింత బలపడతాయని ఆయన




కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కడారి సంధ్య తిరుపతి ఆలయ కమిటీ అధ్యక్షులు నేరెళ్ల రాజయ్య మాజీ సర్పంచ్ సోయినేని లహరి కరుణాకర్ మరియు మార్కెట్ కమిటీ అధ్యక్షులు రొండి రాజు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు




## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

చందుర్తి ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యవరాన్ని కాపాడాలని చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ అన్నారు, సనుగుల పాఠశాలలో బుధవారం పిల్లలతో చెట్లు నాటిస్తూ ఎప్రిల్ కూల్ డే ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1న ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ ఫూల్స్ ' డే జరుపుకుంటారని ఇందుకు బదులుగా కూల్ డే జరుపుకున్నట్లు చెప్పారు, ఈ సందర్భంగా ప్రజల్లో నవ్వులు పంచుతూ సరదాగా గడిపే రోజుగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, ఎగోళం మాదవి, యాస నవ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్యశాలకు గ్రహణం!

కోనరావుపేట పీహెచ్‌సీలో పాము కలకలం
– సదుపాయాల లేమితో రోగుల ఆందోళన..



**ప్రభాతవార్త కోనరావుపేట** కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం పాము రావడంతో తీవ్ర కలకలం రేపింది. ఆసుపత్రిలో విధుల్లో ఉన్న సిబ్బంది, చికిత్స కోసం వచ్చిన రోగులు ఒక్కసారిగా భయాందోళనకుగురయ్యారు. అందుబాటులో ఉన్న స్థానికులు వెంటనే ఆసుపత్రికి చేరుకుని పామును చంపివేయడంతో ప్రమాదం తప్పింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం, పరిసరాల్లో చెత్త, పిచ్చి మొక్కలు విస్తరించడం వల్ల తరచూ పాములు వస్తున్నాయని సిబ్బంది, రోగులు తెలిపారు. పరిశుభ్రత లోపం ఆసుపత్రి భద్రతపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ఇక వైద్య సదుపాయాల కొరత కూడా తీవ్ర సమస్యగా మారింది. పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన యాంటీ వెనం (విష నివారణ మందు) అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. బుధవారం నిమ్మపెల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని పాము కాటుకు గురికగా కొనరాపేట పీహెచ్‌సీలో చికిత్స అందించలేక అంబులెన్స్ ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. అరకొర వసతులు, సిబ్బందితోనే ఆసుపత్రి నడుస్తుండటంతో మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన సిబ్బంది, వైద్య పరికరాలు, భద్రతా ఏర్పాట్లు లేకపోవడం వల్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవ తీసుకుని ప్రహరీ గోడ నిర్మాణం, పరిశుభ్రత మెరుగుదల, అవసరమైన సిబ్బంది నియామకం, అత్యవసర మందులు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోగ్య కేంద్రం చుట్టూ చెత్త, పిచ్చి మొక్కలు తొలగించి పరిశుభ్రత పాటిస్తే ఇలాంటి ప్రమాదాలు నివారించవచ్చని స్థానికులు సూచిస్తున్నారు.

## రాముడి చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షణ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

వేములవాడ అనుబంధ దేవాలయం అయిన మామిడిపల్లి శ్రీసీతారామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షి ణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీసీతారామస్వామి కల్యాణ మండపంలో స్వామివారి ఉత్సవిగ్రహాలను పట్టువస్త్రాలతో అలంకరించి ఆశీనులు చేశారు. అనంతరం గ్రామంలోని ఎల్లబండ్లు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలను పచ్చని తోరణాలు, పూలతో అలంకరించి బండెనుక బండి పోటపోటీగా పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి చుట్టూ తింపుతూ రామనామస్మరణను మార్మోగించారు. పాడి పంట యందు సల్లాంగ చూడాలని స్వామివారిని వేడుకోగా యాజ్ఞచార్యులు మరిగంటి రామగోపాలచార్యులు, అర్చకులు రంగనాయకుల శ్రీనివాస్, తిరునహరి కృష్ణస్వామి, తిరునహరి లక్ష్మణ్‌లు వచ్చిన భక్తులకు ఆశీర్వచనం అందించి, ప్రత్యేకంగా నువ్వులు, బెల్లం ప్రసాదంను అందజేశారు. ఇక్కడ సర్పంచ్ పన్నాల లకార్మారెడ్డి, ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు, శ్రీరామంజనేయ దీక్షపరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్యాల లో కంటి వైద్య శిబిరం

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో బోయినపల్లి మండలం కొదురుపాక బీసీఎం(బుచ్చమ్మ చంద్రమోళి మెమోరియల్ ట్రస్ట్ ) ఆధ్వర్యంలో బుధవారం కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు, సర్పంచ్ మాందాల శారద శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బీసీఎం కంటి దవఖాన వైద్యులు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిం చడం గ్రామీణ పేద ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. కంటి వైద్య శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు, వైద్య శిబిరంలో బీసీఎం వ్యవస్థాపకురాలు డాక్టర్ వైరాగ్యం రీటా బహుదూర్ షా, ఉప సర్పంచ్ నరేష్, కార్యదర్శి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

**-మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్**

మంథని ప్రభాతవార్త: పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి వచ్చే ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్లు అందుబాటులో ఉండి వారికి వైద్య సేవలు అందించాలని మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయమంథని ప్రభుత్వ హాస్పిటల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని పలు వార్డు లను, పలువురు పేషెంట్లను వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసు కున్నారు. వైద్యులు 24 గంటలు ఆసుపత్రిలో అందుదు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. రాబోయే రోజుల్లో మంథని ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడంతో పాటు నూతన భవనంలోకి మార్చే విధంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం మంత్రి శ్రీధర్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఆలోచనలకు అనుగుణంగా వైద్యులు



నడుచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో పాటు, పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

**-సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గణేశ్**

మంథని రూరల్ ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని సిఐటియు నాయకులు బూడిద గణేష్ న్యూస్ డిమాండ్ చేశారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్లను నిరసిస్తూ సిఐటియు ఇతర కార్మిక సంఘాలు ఇచ్చిన బ్లాక్ డే పిలుపులో భాగంగా మంథనిలో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్లాకార్డ్ లు ప్రదర్శిస్తూ నిరసన కార్యక్రమం చేశారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంద బలంతో పార్లమెంట్లో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందని అన్నారు. ఏప్రిల్ 1 నుండి అమలు చేయడానికి రంగం సిద్ధం చేసుకుందని అన్నారు. లేబర్ కోడ్లు అమలు అయితే కార్మికులు బానిసత్వం లోకి నెత్తివేయ బడతారని అన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చి కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే ఈ విధానాలను కేంద్ర ప్రభుత్వం విరమింప చేసుకోవాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కోడ్ ల పై అసెంబ్లీ చర్చించి లేబర్ కోడ్ ల ను రాష్ట్రంలో అమలు చేయమని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని విజ్ఞప్తి చేశారు లేబర్ కోడ్ ల కు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు మేధావులు అభ్యుదయ వాదులు గళం విప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు మల్లేష్ , సింగారపు గట్టయ్య, రాజయ్య పోచమ్మ , దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకమును సద్వినియోగం చేసుకోండి

**-ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ**

**-సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**రామగిరి ప్రభాతవార్త:** ప్రతి ఒక్క ఉపాధి కూలీ ఉపాధి హామీ పథకమును సద్వినియోగం చేసుకోవాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె. ప్రతిమ పీవీ రావు కోరారు. గ్రామ అభివృద్ధి దిశలో భాగంగా ఉపాధి హామీ పథకం పనిచేస్తుం దన్నారు. ఈ మేరకు బుధవారం రామగిరి మం డలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామగిరి ఖిల్లా లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను ఆమె ప్రారంభించారు. గ్రామంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తోందని ఆమె తెలిపారు. గ్రామంలో రోడ్లు, కాలువల మరమ్మతులు వంటి అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని, ఈ పనుల ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి కల్పించడం జరుగుతోందని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు, పేద కుటుంబాలకు ఈ పథకం ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. అలాగే పనుల పారదర్శకతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అవకతవకలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ



సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమను కార్యదర్శి గంగుల సంతోష్ ను ఉపాధి కూలీలు ఘనంగా సన్మానించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ ఉపాధి కూలీలకు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కేక్కర్ల ఉష, ఫీల్డ్ అస్సిటెంట్ సందేవేన జ్యోతి కుమార్, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బోయిన్ పేట్ అభివృద్ధికి నిరంతరం కృషి

**-కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి**

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని బోయిన్ పేట అభివృద్ధి కోసం పాము నిరంతరం కృషి చేస్తామని బోయినీపేట కౌన్సిలర్ పోతరవేన శ్రీలత క్రాంతి అన్నారు. బుధవారం బోయనీపేట లో ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో కౌన్సిలర్ గా విజయం సాధించిన శ్రీలత క్రాంతి కి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోయిని పేట ప్రజలు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తమ కుటుంబాన్ని ఆదరించారని వారిని మర్చిపోమని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంత కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. తనను భారీ మెజార్టీతో గెలిపించిన బోయిన్ పేట్ 6 వార్డ్ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు . ఈ కార్యక్రమంలో బోయిన్ పేట్ ముదిరాజ్ కుల పెద్దమనుషులు మహిళలు ముదిరాజ్ యువత పాల్గొన్నారు.

# సంస్థ లాభాల బాటలో పయనించి ఉద్యోగులందరికీ మంచి జరగాలి-జి.యం.లు

రామగిరి ప్రభాతవార్త: 2026-27 ఆర్థిక సంవత్సరం లో సింగరేణి సంస్థ లాభాల బాటలో ప్రయాణించి ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆర్ జి త్రీ జిఎం. సుంకర మధుసూదన్, ఏఎల్ పి జిఎం. కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. 202627 ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా బుధవారం రోజు జి.యం. కార్యాలయంలోని ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన ఆర్థిక సంవత్స రంలో సింగరేణి సంస్థకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, సంస్థ లాభాల బాటలో పయనించాలని, ఉద్యోగులందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎంలు బండి సత్య నారా యణ, బి.వి. సత్య నారాయణ, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, విభాగా ధిపతులు రాజారెడ్డి, బి.టి. మురళీ కృష్ణ, ఐలయ్య, సుదర్శనం, ఇతర అధి కారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



మంథని వార్త

# సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**-ఆర్.జిత్రీ జి.యం**

రామగిరి ప్రభాతవార్త:



సమిష్టి కృషితోనే ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్అన్నారు. 202526 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం3 ఏరియా ఓ.సి.పి2 ఉపరితల గని నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని సాధించినందుకు గాను బుధవారం ఓ.సి.పి2 ఉపరితల గని లో ఏర్పాటు చేసిన అభినందన సభకు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 202526 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం ఓ.సి.పి2 ఉపరితల గనికి నిర్దేశించిన 30 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 29.35 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సమిష్టి కృషితో సాధించినందుకు సంబంధిత అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలిజేశారు. అలాగే 29.34 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసి రికార్డు సాధించినందుకు అభినందించారు. ఉద్యోగులందరూ భవిష్యత్తులో ఇదే ఒరవడిని కొనసాగిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సమిష్టి కృషితో, భద్రతతో సాధిస్తూ సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని, యంత్రాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని, యంత్రాలకు చిన్న, చిన్న మరమ్మతులు ఉన్న వాటిని త్వరగా పూర్తిచేసి అందుబాటులో ఉండేవిధంగా చూడాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే 202627 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించాలనికోరారు. అనంతరం మూడు షిఫ్ట్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రము, బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులుయం. రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి.సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఇంజినీర్ చంద్ర శేఖర్, ఇంచార్జ్ మేనేజర్ సంపత్ కుమార్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వి.సునీల్ ప్రసాద్, పిట్ సెక్రటరీలు సురేష్, మనోహర్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం**

**మచ్చుపేటలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం**

**ముత్తారం, ప్రభాతవార్త:** పేదల సంక్షేమమే లక్ష ్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ తెలిపారు. బుధవారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో తాళ్లపల్లి సుజాత యుగేందర్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం ఘనంగా జరిగింది. వారు లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమార్, ఉపసర్పంచ్ దొంతల రాకేష్, మాజీ సర్పంచ్ మెడగోని సతీష్, కాంగ్రెస్ నాయకులు పర్లాపల్లి సంపత్, లక్కమ్ ప్రభాకర్ పాల్గొన్నారు.



# దశల వారిగా గొల్లపల్లి సమస్యలు పరిష్కరిస్తా : మంత్రి అడ్లూరి

## నల్లగుట్టలో నూతన రేషన్ స్టాక్ పాయింట్ ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.బుధవారం మండల కేంద్రం లోని నల్లగుట్టలో ప్రజల సౌకర్యార్థం నూతన రేషన్ స్టాక్ పాయింట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.మంత్రి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నల్లగుట్టలో రేషన్ షాప్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రస్తుతం స్టాక్ పాయింట్‌ను ప్రారంభించగా, త్వరలోనే బయోమెట్రిక్ విధానంతో పూర్తిస్థాయి రేషన్ దుకాణాన్ని ప్రారంభిస్తామని చెప్పారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజలు సన్న బియ్యం వినియోగించాలనే ఉద్దేశంతో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు మంత్రి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేశామన్నారు. మండల కేంద్రం లోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని పునరుద్ఘాటించిన మంత్రి, గొల్లపల్లిలో యువత కోసం నూతన స్టేడియం నిర్మాణం, స్మశానవాటిక రహదారి పనుల పూర్తి, అలాగే నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులను త్వరితగతిన పూర్తి



చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ ,తహసిల్దార్ ఎండి మజీద్, ఎంపీడీవో నీలగిరి రవీందర్రావు, రేషన్ డీలర్ గాజంగి రాజేశ్వరి, స్థానిక సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉపసర్పంచ్ గురిజెల బుచ్చిరెడ్డి, మార్కెట్ చైర్మన్ బీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలకు ముందస్తు శోభాయాత్ర

గొల్లపల్లి, ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి సందర్భంగా మండలం లోని ఆలయాల్లో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తి వాతావరణం నడుమ ఆంజనేయ స్వామి శోభాయాత్రను బుదవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు.గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నుండి గ్రామంలోని వీధుల గుండా ఆలయం వరకు నిర్వహించిన ఈ శోభాయాత్రలో ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలను అలంకరించి ఊరేగించారు. ఆంజనేయ స్వామి వేషధారణ భక్తులు అందరినీ ఆకట్టుకుంది.శ్రీరామ నామస్మరణతో పాటు ఆంజనేయ స్వామి భక్తి గీతాల డీజే పాటల తో మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మాలధారణ చేసిన భక్తులు భక్తిశ్రద్ధలతో శోభాయాత్రలో పాల్గొని ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని చాటుకున్నారు.ఈ శోభాయాత్రలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనగా, కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## నేడు సంక్షేమ పథకాలపై అవగాహన సమావేశం

ధర్మపురి,ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ధర్మపురి పట్టణంలోని న్యూ టీటీడీ కల్యాణ మండపంలో గురువారం సమావేశం నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. ఉదయం 10 .00 గం.కు నిర్వహించనున్న ఇట్టి సమావేశంలో పట్టణాభివృద్ధికి సంబంధించి ముఖ్య అంశాలు చర్చించడంతో, పాటు ప్రభుత్వ పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలను, సూచనలను స్వీకరించడం జరుగుతుందని ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎడ్యుకేషనల్ ఫీల్డ్ ట్రిప్

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నంచర్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బుధవారం ఎడ్యుకేషన్ ఫీల్డ్ ట్రిప్పుకు ఉపాధ్యాయులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఆరవెల్లి నాయకురాలు, సత్యనారాయణ స్వామి గుడి, ప్రభుత్వ పాఠశాల , నంది పంప్ హౌజులను సందర్శించి వాటి గూర్చి విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సేవలను గణనీయం

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్‌పర్సన్ జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆడవాల జ్యోతి లక్ష్మణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వృద్ధుల సంరక్షణకు చట్ట బద్ధమైన భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'తెలంగాణ ఉద్యోగుల తల్లిదండ్రుల పోషణ, జవాబు దారీతనం, పర్యవేక్షణ చట్టం-2026' బిల్లును రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడం సంక్షేమ దిశలో కీలక ముందడుగని ఆమె పేర్కొన్నారు.

## ఘనంగా మంత్రి అడ్లూరి జన్మదిన వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, స్థానిక సర్పంచ్ ఒరుగల అరుణ శ్రీనివాస్, నాయకులు సంధి మల్లారెడ్డి, వెల్మ బలరాంరెడ్డి, కడారి తిరుపతి, సత్తిరెడ్డి, పూసల తిరుపతి, సింగ సాని లక్ష్మణ్, జోసఫ్ శ్రీనివాస్, మేక సుధాకర్ రెడ్డి, చాట్ల విజయభాస్కర్, గంగరాజం, ఇస్లావత్ రవి నాయక్, చాట్ల ప్రశాంత్, పన్నాటి నవీన్, రామాంజనేయులు, కుమార్, రమేష్, ఐలేని వంశీధర్ రావు, మల్యాల ఎల్లయ్య , నీరెడ్డి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్వార్టర్స్ వద్ద పిచ్చి మొక్కల తొలగింపు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం క్వార్టర్స్ పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు ఇబ్బందులకు దారితీస్తుండగా, స్థానిక ప్రజాప్రతినిధుల తక్షణ స్పందనతో సమస్యకు పరిష్కారం లభించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న క్వార్టర్స్‌లో 108 అంబులెన్స్ సిబ్బంది నివసిస్తున్నారు. అయితే క్వార్టర్స్ చుట్టూ పిచ్చి మొక్కలు అధికంగా పెరగడంతో పాటు అంబులెన్స్ వాహనాలు నిలిపేందుకు సరిపడా స్థలం లేకపోవడం, విష పురుగులు సంచరిస్తుండటం వల్ల సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను 108 సిబ్బంది స్థానిక సర్పంచ్ నల్ల నీరజా సతీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి బుధవారం రోజున ఎక్స్‌కవేటర్‌ను తెప్పించి వెంట ఉండి పిచ్చి మొక్కలను తొలగించి ప్రాంగణాన్ని శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా సమస్యను పరిష్కరించినందుకు సర్పంచ్ నల్ల నీరజా సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజల బుచ్చిరెడ్డి లకు 108 సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మపురి వార్త



## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఎన్నిక

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల లో శ్రీ సాంబశివ నాగేశ్వర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఏకగ్రీవం ఎన్నుకున్నారు. రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య సూచన మేరకు రాష్ట్ర కార్యదర్శి జక్కుల లింగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.120 మంది సభ్యులతో అధ్యక్షుడిగా కేతి పోషమల్లు ఉపాధ్యక్షులుగా సుంకం గంగారెడ్డి,కప్పల భూమన్న ప్రధాన కార్యదర్శి కాసర్ల ప్రవీణ్ కోశాధికారిగా కప్పల లచ్చన్న సహాయ కార్యదర్శిగా కేతి రవి ,పెరుక చిలుకన్న లను సంఘ సభ్యులు ఏకగ్రీవకంగా ఎన్నుకోవడం జరిగింది.

## బుగ్గారం ఎక్స్ రోడ్డు వద్ద చలి వేంద్రం ఏర్పాటు

బుగ్గారం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా బుగ్గారం ఎక్స్ రోడ్ వద్ద బుధవారం రోజున సర్పంచ్ నక్క రాజవ్వ, ఉపసర్పంచ్ జంగ లావణ్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు.వేసవి కాలం రావడం ఎండలు బాగా ముదురడంతో జగిత్యాల,ధర్మపురి నుండి ప్రయాణించే ప్రయాణికులు మరియు పాదయాత్ర కొనసాగించే హనుమాను భక్తులకు తాగునీటి సౌకర్యార్థం చలి వేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఆకుల శేఖర్, నగునూరి నర్సగౌడ్, శ్రీనివాస్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు పాదయాత్రికులకు వాటర్,మజ్జిగ పంపిణీ



**గొల్లపల్లి, ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా వివిధ జిల్లాల నుండి ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టుకు పాదయాత్రగా వెళ్తున్న ఆంజనేయస్వామి మాలధారులు గత ఐదు రోజులుగా గొల్లపల్లి మీదుగా ప్రయాణం కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా స్థానిక వ్యాపారస్తులు కాలువ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్రికులకు వాటర్ బాటిళ్లు, మజ్జిగ, పండ్లు పంపిణీ చేసి తన భక్తిని చాటుకున్నారు ఈ సందర్భంగా కాలువ శ్రీనివాస్ మాట్లాడుతూ, హనుమాన్ దీక్ష పరులు వందల కిలోమీటర్ల దూరం నుంచి భక్తి శ్రద్ధలతో పాదయాత్రగా వస్తుండటం ఎంతో ప్రేరణాత్మకమని అన్నారు. వారికి అల్పాహారం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, శ్రీపాల్ రెడ్డి, ప్రశాంత్, అజయ్, సందీప్, నిరాజ్, సురేష్, రవి, వినేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత గురుకులాల నిర్మాణం చేపడుతున్నాం

**◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:





అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత గురుకులాల నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ధర్మారం గిరిజన మినీ గురుకులంలో నిర్మించనున్న అదనపు తరగతుల పనులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన పిల్లలు బాగా చదువుకోవాలనే లక్ష్యంతో 200 కోట్లతో సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని తెలిపారు. ధర్మారం గిరిజన శాఖ మినీ గురుకులం ప్రస్తుతం 5వ తరగతి వరకు ఉందని, దీనిని 10వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తే వెంటనే ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు జారీ చేస్తామని పేర్కొన్నారు. సంక్షేమ శాఖ పరిధిలో వివిధ వర్గాలకు చెందిన గురుకులాలు రెహించల్ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ కు జీతాలు, డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను గత ప్రభుత్వం నెలల తరబడి పెండింగ్ లో పెట్టేదని, ప్రస్తుతం డిప్యూటీ సీఎం సహకారంతో ప్రతి నెలా 7వ తేదీ లోపు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ధర్మారం మండలంలో ఐటీఐ మంజూరు చేశామని, గతంలో వైయస్సార్ హయాంలో ధర్మారంలో జూనియర్ కళాశాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించానని, ప్రస్తుతం ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పీఎం జుగా (ప్రధాన మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్) యోజన కింద కోటీ 10 లక్షల రూపాయలు ఖర్చు చేసి హాస్టల్ భవనం, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను చేపట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ శ్రీనివాస్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నమ్మించి మోసం..

**■ఓ ప్రజా ప్రతినిధి నిర్వాకం**

**■ప్రభుత్వ భూమి విక్రయం**

**■లబోదిబోమంటున్న బాధితుడు**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:




ఒక సామాన్యుడు తన జీవితకాలం రెక్కలు ముక్కలు చేసుకొని సంపాదించిన సుమారు 60 లక్షల రూపాయలు,ఒక ప్రజాప్రతినిధి మాట నమ్మి భూమిపై వెచ్చించగా చివరకు అది ప్రభుత్వ భూమి అని తెలియడంతో ఆ బాధితుడు ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు .ప్రతి వ్యక్తికి తనకంటూ ఒక సొంత స్థలం ఉండాలని,భవిష్యత్తు అవసరాలకు అది ఆసరాగా నిలుస్తుందని ఆశపడటం సహజం.ఈ బాధితుడు కూడా అదే ఆశతో జగిత్యాల లోని ధర్మపురి రోడ్డు తిప్పన్నపేట గ్రామ శివారు ప్రాంతాల్లో భూమి కొందామని ప్రయత్నిస్తున్నాడు..సరిగ్గా అదే సమయంలో ఒక ప్రజాప్రతినిధి పరిచయం కావడం,ఆయన వద్ద ఉన్న దాదాపు ఏడు గుంటల స్థలాన్ని విక్రయిస్తానని చెప్పడంతో బాధితుడు నమ్మాడు. ప్రజాప్రతినిధి అంటే సమాజంలో ఒక గౌరవం,బాధ్యత ఉంటుందని, ఆయన చెబితే అబద్ధం ఉండదని భావించిన ఆ అమాయక వ్యక్తి,వెనుకా ముందు ఆలోచించకుండా తన వద్ద ఉన్న పొదుపు మొత్తాన్ని,మరికొంత అప్పు చేసి సుమారు 60 లక్షల రూపాయలను సదరు నేతకు అందజేశాడు.భూమి లావాదేవీలు జరిగే సమయంలో అన్నీ సక్రమంగానే ఉన్నాయని, ఎటువంటి వివాదాలు లేవని సదరు ప్రజాప్రతినిధి నమ్మబలికారు.ఆ ప్రజాప్రతినిధికి సమాజంలో ఉన్న హోదాను చూసి బాధితుడు కూడా గుడ్డిగా నమ్మాడు.కానీ,అసలు కథ రిజిస్ట్రేషన్ ప్రక్రియ తదుపరి విచారణలో బయటపడింది.ఆ ఏడు గుంటల స్థలం పట్టా భూమి కాదు,అది పూర్తిగా ప్రభుత్వానికి చెందిన భూమి అని తేలడంతో బాధితుడి నెత్తిన పిడుగు పడ్డట్లయింది.ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం చట్టరీత్యా నేరమని తెలిసినా,ఒక బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధి ఇలాంటి పని చేస్తారని తాను ఊహించలేకపోయానని బాధితుడు కన్నీరుమున్నీ రవుతున్నాడు. అది ప్రభుత్వ భూమి అని తెలిసిన వెంటనే బాధితుడు సదరు ప్రజాప్రతినిధిని సంప్రదించి,తన డబ్బు తనకు తిరిగి ఇచ్చేయాలని ప్రాధేయపడ్డాడు కానీ, అప్పటివరకు ఎంతో మర్యాదగా మాట్లాడిన సదరు నేత,ఇప్పుడు ముఖం చాటేస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. డబ్బులు రేపు ఇస్తాను,మాపు ఇస్తాను అంటూ కాలయాపన చేయడం తప్ప,ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వడం లేదని బాధితులు ఆపోతున్నాడు.తన కష్టార్జితం పోయిందని ఒక పక్క,అప్పులు తీర్చలేక మరోపక్క బాధితుడు నలిగిపోతున్నాడు.ఒక ప్రజాప్రతినిధిని నమ్మి మోసపోయామన్న బాధ అతడిని మానసిక క్షోభకు గురి చేస్తోంది.ధర్మపురి రోడ్డు వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో భూముల ధరలకు రెక్కలు రావడంతో,ఇలాంటి భూ దందాలు పెచ్చుమీరుతున్నాయి.ముఖ్యంగా ప్రభుత్వ భూములను, ఎస్సారెస్పీ, శిఖం భూములను సామాన్యులకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు.ఇందులో కొందరు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు కూడా భాగస్వాములు కావడం గమనార్హం.తమకున్న అధికారాన్ని వాడుకుని నకిలీ పత్రాలను తారుమారు చేయడం లేదా కేవలం మాటలతో నమ్మించి సొమ్ము వసూలు చేయడం పరిపాటిగా మారింది.ఈ కేసులో కూడా బాధితుడికి ఏమీ తెలియదన్న విషయాన్ని ఆసరాగా చేసుకుని,సుమారుగా 60 లక్షల రూపాయల భారీ మొత్తాన్ని వసూలు చేశారు.ప్రస్తుతం ఆ బాధితుడు తన గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక లోలోపల మధనపడుతున్నాడు.ఒకవైపు ప్రజాప్రతినిధి కావడంతో బయటకు చెప్పడానికి భయం,మరోవైపు పోగొట్టుకున్నది సామాన్యమైన మొత్తం కాకపోవడంతో ఆందోళన.తన కుటుంబం రోడ్డున పడే పరిస్థితి వచ్చిందని,పిల్లల భవిష్యత్తు కోసం దాచుకున్న సొమ్ము ఇలా ఆవిరైపోవడం జీర్ణించుకోలేకపోతున్నానని ఆయన సన్నిహితుల వద్ద వా పోతున్నాడు.

# దేవుడి దృష్టిలో అన్ని మతాలు సమానమే

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

దేవుని దృష్టిలో అన్ని మతాలు ఒకటేననీ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణం లోని స్పైసి బంకెట్ హాల్లో ఈద్ మిలాప్ వేడుకలు బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా జమాతె ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ షోయబుల్ హక్ ఆహ్వానం మేరకు తెలంగాణ జమాతే ఇస్లామీ హింద్ స్టేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ అజరుద్దీన్ గౌరవ అధ్యక్షులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ హాజరయ్యారు. మహమ్మద్ అజారుద్దీన్ సాహబ్ ఉపన్యసిస్తూ దేవుడి భక్తి,ఉపవాసం, దానికి ఉన్న ప్రాధాన్యత గురించి వివరించారు. జీవితాన్ని మంచి మార్గంలో ఎలా సార్థకం చేసుకోవాలో వివరిస్తూ సర్వ మత సమ్మేళనమే భారతదేశం యొక్క ప్రాముఖ్యత అని చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశిక్ పాస్టర్ శ్రీ బి. లాజరస్ , జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ,మహమ్మద్ షర్ఫుద్దీన్ సాహబ్, అబ్దుల్ రషీద్ సాహబ్, నయీమోద్దీన్ లెక్చరర్ మరియు ప్రత్యేక వక్తగా జనాబ్ జైనుల్ భాషా సాహెబ్, ప్రధాన ఉపన్యాసం చేశారు. ఇందులో మహ్మద్ అలీ,విజయకుమార్, సమిండ్ల శ్రీనివాస్,గోలి శ్రీను, కౌన్సిలర్ దుమాల రాజుకుమార్, అనంద్ రావు, తవుటు రాంచంద్రం, మన్సూర్,నక్కల రవీందర్ రెడ్డి తో పాటు, ముస్లిం లు హిందువులు, అన్ని కుల, మతాల వాళ్ళు పాల్గొన్నారు.



# పంట నష్ట పోయిన ప్రతి రైతుకు పరిహారం అందిస్తాం

**▶మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

గొల్లపల్లి, ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన ఆకాల వర్షాలు, వడగళ్ల వానల కారణంగా నష్టపోయిన పంటలకు యుద్ధ ప్రాతిపాదికన అంచనాలు సిద్ధం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ ల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం భీమరాజుపల్లి గ్రామంలో వర్షాలకు దెబ్బతిన్న పంటలను మంత్రి వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ, ఆకాల వర్షాల ప్రభావంతో జగిత్యాల జిల్లాలో భారీగా పంటలు నష్టపోయాయని తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 6160 ఎకరాల్లో మామిడి, 1029 ఎకరాల్లో వరి, 1520 ఎకరాల్లో మొక్కజొన్న, 581 ఎకరాల్లో నువ్వుల పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారని చెప్పారు.పంటలు చేతికి వచ్చే సమయంలో ఇలా నష్టం వాటిల్లడం రైతులకు తీవ్ర నష్టమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వంచే పరిహారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు.నష్టాలను ఖచ్చితంగా అంచనా వేసి అర్హులైన ప్రతి రైతుకు పరిహారం అందేలా సమగ్ర నివేదికను తక్షణమే సిద్ధం చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భీమరాజుపల్లి గ్రామ సర్పంచ్ కొలగాని శ్రీలత, ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, ఆలయ చైర్మన్ బొమ్మన కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, ఏవో కరుణ, తహసిల్దార్ ఎండీ మాజిద్, ఎంపీడీవో నీలగిరి రవీందర్ రావు, ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్,వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దాసరి తిరుపతి గౌడ్, సర్పంచులు సర్పంచ్ కాసం రాజశేఖర్, కాశ అంజలి గంగాధర్, జెల్ల అఖిల అనిల్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టం ఫలించింది

**◆వార్డు ఆఫీసర్ల ప్రత్యేక పాత్ర**

**◆పన్ను వసూళ్లలో రెవెన్యూ కీలకం**

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగరపాలక సంస్థలో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పని చేయడంతో పాటు ప్రజల సహకారం లభించడంతో 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులు పొందే అవకాశాలు మెరుగుపడ్డాయి. లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని చేసిన కృషి ఫలించినట్టు కార్పొరేషన్ వర్గాలు చెబుతున్నాయి.

**-వార్డు ఆఫీసర్ల ప్రత్యేక పాత్ర:**

పన్నుల వసూళ్లలో వార్డు స్థాయి సిబ్బంది కీలక పాత్ర పోషించారు. వార్డు ఆఫీసర్లు, వారి అసిస్టెంట్లు ఇంటింటికీ వెళ్లి పన్నుల చెల్లింపుపై అవగాహన కల్పిస్తూ ప్రజలను ప్రోత్సహించారు. వారి కృషితో బకాయిల వసూళ్లు వేగవంతమయ్యాయి.

**-పన్నుల వసూళ్లలో రెవెన్యూ కీలక పాత్ర:**

రెవెన్యూ విభాగం సమర్థవంతంగా పని చేసి లక్ష్యాల సాధనలో ముందంజ వేసింది.ముఖ్యంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ప్రణాళికాబద్ధంగా పనిచేసి పెండింగ్ పన్నులను వసూలు చేయడంలో కీలక పాత్ర పోషించారు. దీంతో కార్పొరేషన్ ఆదాయం గణనీయంగా పెరిగింది.

**-అభినందించిన కమిషనర్:**

ఈ సందర్భంగా కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులను అభినందించారు. ముఖ్యంగా రెవెన్యూ వార్డు ఆఫీసర్లు,వారి సహాయకులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల పనితీరును ప్రత్యేకంగా ప్రశంసించారు.ఇదే తీరును కొనసాగిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని సూచించారు.ప్రజల సహకారం, అధికారుల సమిష్టి కృషితో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందన్నారు..



## వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు

కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** వేసవి కాలంలో గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు కొత్తపల్లి సర్పంచ్ పెర్క రిబ్కా సంతోష్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామం తెనుగుపల్లెలో పంచాయతీ పాలక వర్గంతో కలిసి బోర్ వెల్‌కు నూతన మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండలు ముదురుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు పాత మోటార్ స్థానంలో కొత్తది అమర్చినట్లు పేర్కొన్నారు. ప్రజల ప్రాథమిక అవసరాల తీర్చడమే లక్ష్యంగా పంచాయతీ నిధులతో ఈ పనులు పూర్తి చేశామని వివరించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శీలారపు శ్రీనివాస్, వార్డు సభ్యులు కలవేన సతీష్, పెర్క రాజేందర్, కనుకుంట్ల లక్ష్మి, నాయకులు కలవేన నరేష్, మల్లేష్, సతీష్ కుమార్, శ్రీనివాస్ కుమార్, కొమరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా విజయవంతం చేయాలి

జయంతోత్సవాల కమిటీ చైర్మన్లు బాపయ్య, రాజేందర్ పిలుపు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




జిల్లాలో బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకోవాలని జయంతోత్సవాల కమిటీ పిలుపునిచ్చింది. బుధవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కమిటీ ప్రతినిధులు మాట్లాడారు. ఏప్రిల్ 5న బాబు జగ్జీవన్ రామ్, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి వేడుకలను పండగలా జరుపుకోవాలని కోరారు. ఆయా రోజుల్లో గ్రామాల్లో జయంతి కార్యక్రమాలు పూర్తి చేసుకున్న అనంతరం జిల్లా కేంద్రానికి తరలిరావాలని సూచించారు. కమాన్ చౌరస్తా నుండి విగ్రహాల వరకు కోలాటం, డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావుతో పాటు మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా హాజరుకావాలని కమిటీ తరపున ఆహ్వానించారు. మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ, వారి చరిత్రను నేటి తరం అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామికవాదులు, రాజకీయ పార్టీల నేతలు, ప్రజాసంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్లు ఆరెల్లి మల్లేష్, కుక్క అశోక్, బొంకూరి నరేందర్, నవీన్ బాబు, కల్లేపల్లి రవి, కొంకటి లింగమూర్తి, కల్వల మల్లేష్, పెర్క శివకుమార్, ఈదునూరి విజయ్, కైలాసం, సురేందర్ సన్ని, కాసిపాక వాసు, కనుకుంట్ల సదానందం, శ్రావణ్ కుమార్, రమేష్, శంకరయ్య, సదయ్య, అంజాల నరేష్, పెర్క సతీష్, నాగరాజు, కొండ్ర శంకర్, కల్లేపల్లి అశోక్, రామిళ్ల శారద, కుక్క కనకరాజ్, గుళ్ల రాజు, సత్యనారాయణ, సలిగంటి రామలక్ష్మి, బొల్లి స్వామి, కుక్క చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగంలో చేసిన సేవలు చిరస్థాయిగా గుర్తింపునిస్తాయి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

పట్టణం మార్కెట్లోని శ్రీశ్రీనివాస ఆంజనేయ భవాని శంకర దేవాలయ ప్రధాన అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ ఆధ్యాత్మిక సేవలు మరువలేనివని ఆలయ చైర్మన్ బొశెట్టి లవకుమార్, ఈవో సంగెం సురేందర్ లు అన్నారు. దేవాలయంలో ప్రధాన అర్చకులుగా విధులు నిర్వహిస్తున్న మేడిపల్లి రాజన్న శర్మ పదవి విరమణ పొందగా బుధవారం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మశ్రీ మేడిపల్లి రాజన్న శర్మ దేవాలయ ప్రధాన అర్చకుడిగా విధులను అంకితభావంతో నిర్వహించారన్నారు. పదవీ విరమణ అనంతరం వారి భావి జీవితం సుఖ సంతోషాలతో వెలుగొందాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా మేడిపల్లి రాజన్న శర్మపద్మ దంపతులను దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ట్రస్టీలు మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ లు జి ఆర్ దేశాయి, గోలి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు గౌరిశెట్టి గణేష్,రాగి వెంకటేశం, బంగ్లా శేఖర్, సత్తయ్య, గౌరిశెట్టి సాధన, ఉమాభారతి, రుద్రంగి గోపాలకృష్ణ, శశాంక మౌళి, భార్గవ్ పాల్గొన్నారు.

## గ్రామ సభలను విజయవంతం చేయాలి

ఎంపీడీవో దివ్యదర్శనరావు



**సుల్తానాబాద్,ప్రభాతవార్త:** అధికారులు సమన్వయంతో గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో దివ్యదర్శనరావు అన్నారు.మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో దివ్యదర్శనరావు అధ్యక్షతన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 2 గురువారం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించనున్న గ్రామ సభలపై అధికారులతో చర్చించారు.గ్రామ సభలు ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను చేరవేసే ముఖ్య వేదికలని ఎంపీడీవో పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను గ్రామ సభల ద్వారా ప్రజలకు తెలియజేయాలని, అలాగే గ్రామాల అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ సభలను విజయవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా జనగణన సర్వే నిర్వహణలో జాగ్రత్తలు పాటించి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో తహసిల్దార్ బషీరుద్దీన్, మండల విద్యాధికారి రాజయ్యతో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆటపాటలతో ప్రజల్లోకి తీసుకెళ్తాం

టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు పిట్ట రమేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**




కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఆటపాటలతో ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు పిట్ట రమేష్ అన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ సాంస్కృతిక సేన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పిట్ట రమేష్, ప్రధాన కార్యదర్శి తూండ్ల రాజయ్య తెలిపారు. ఈ సందర్భంగా పిట్ట రమేష్ మాట్లాడుతూ టీపీసీసీ సాంస్కృతిక కమిటీ రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా బుర్రగడ్డ రవి, ఉపాధ్యక్షుడిగా పోలివేణి శ్రీనివాస్, కోశాధికారిగా దాసరి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా పూసాల రమణాచారిని నియమించినట్లు వివరించారు. ముఖ్య సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్, సహాయక కార్యదర్శి బియ్యన్న తిరుపతి, మహిళా విభాగం అధ్యక్షురాలుగా కమేర పద్మ, ప్రధాన కార్యదర్శి కొండ్ర సునీత, కార్యవర్గ సభ్యులుగా కన్నూరి రాజయ్య, తాండ్ర మహేష్, భర్ల తిరుపతిలను ఎన్నుకున్నామని వెల్లడించారు. రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలో జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటామని పిట్ట రమేష్ తెలిపారు. ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు, రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన డీఈఓగా భాస్కర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాజన్న ఆలయంలో బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తర్వాత స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

## కన్నవారికి చట్ట కవచం తల్లి దండ్రుల సంరక్షణ బిల్లు

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



కన్నవారికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ లో ఆమోదింపజేసిన తల్లి దండ్రుల సంరక్షణ బిల్లు అని రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాలు లో కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యోగుల తల్లి దండ్రుల పరిరక్షణ, పర్యవేక్షణ బిల్లు 2026 అమోదించబడిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. మంత్రిని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు, చట్టం ఆమోదం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ గజ మాలతో కిరీట ధారణ తో ఘనంగా సన్మానించారు. సీనియర్ సిటిజెన్స్ పిలుపు పత్రికను మంత్రి ఆవిష్కరించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల తల్లి దండ్రులకు ఆరోగ్యం, పోషణ, ఆర్థిక భద్రత అనేది చట్ట భద్దంగా మారుతుందన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడు తూ పిల్లలు తమ తల్లి దండ్రుల ను నిరాధరించ కుంటే ఈ చట్టం కాపడుతుందన్నారు.సీనియర్ సిటిజెన్స్ సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, కలెక్టర్ సత్యప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకుంటే 60రోజుల్లోపల పరిష్కారం ఉంటుందన్నారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వయోధి కులకు చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ వయో వృద్ధుల కమిషన్లో ఒక కమిషనర్ గా నర్సింహా రావును నియమించాలని మంత్రి ని కోరారు. సీనియర్ సిటిజెన్స్ గుర్తింపు కార్డులు జారీ చేయాలని, తమ అసోసియేషన్ భవన్ కు ప్రభుత్వ స్థలం కేటాయించి, నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అడిషనల్ కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజా గౌడ్, గ్రంథాలయ చైర్మన్ దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, డి. సి. సి. జిల్లా అధ్యక్షులు నందయ్య, జిల్లా సంక్షేమ అధికారి రాజ్ కుమార్,రిటైర్డ్ జే సి. కృష్ణా రెడ్డి,సీనియర్ సిటిజెన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం. డి. యాకోబ్, నారాయణ,ఎక్బల్, సయ్యద్ యూసుఫ్,జాఫర్, మహిళా కార్యదర్శి బి. కరుణ,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివా నందం,నాయకులు లక్ష్మీ నారాయణ, చిలుక గంగారా మ్, రాజయ్య,ధర్మపురి అధ్యక్షులు కండ్ల గంగాధర్, బి. రాజేశ్వర్, ఎఫ్. ఆర్. ఓ. కొండయ్య, సూపరెండెంట్ చంద్ర మోహన్, సఖి సీ ఈ. ఓ. ఆటుకుల జాన్సన్,తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన సర్పంచ్

**రామగిరి ప్రభాతవార్త:**

రామగిరి మండలం చందనాపూర్ గ్రామంలో వాటర్ ప్లాంట్ ను గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగిందని, ప్లాంట్ మెయింటెనెన్స్ నిమిత్తం 20 లీటర్ల వాటర్ క్యాన్ కు ఐదు రూపాయల కాయిన్ మరియు కార్డు సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని కావున ఉమ్మడి జల్లారం గ్రామ ప్రజలు ఈ ఆర్వో వాటర్ ప్లాంట్ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఓసిపి 2 లో కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**రామగిరి ప్రభాత వార్త:**



రామగుండం ఆర్ జి 3ఓసిపి 2 లో కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను బుధవారం మేనేజర్ సంపత్ మరియు ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రెటరీ రామిండ్ల మనోహర్ ఎఐటియుసి పిట్ సెక్రెటరీ మండ సురేష్ , బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రెటరీలు , కె ఎన్ చారి, పోశం, ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వేసవికాలంలో కార్మికులకు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు కార్మికులకు సింగరేణి సంస్థ ప్రతియేట మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో, బండ సమ్మయ్య, సంపత్, వెల్ఫేర్ ఆఫీసర్, కళ్యాణ్ , ప్రీతి, మరియు ఇతర ఆపరేటర్లు కార్మిక పాల్గొన్నారు.

## టిఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షులు గా మారం జగదీశ్వర్ రెండవ సారి ఎన్నిక

సన్మానించిన జగిత్యాల టిఎన్జీఓ లు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



ఇటీవల టిఎన్జీఓ కేంద్ర సంఘానికి జరిగిన ఎన్నికలలో రెండవ సారి రాష్ట్ర అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన మారం జగదీశ్వర్ ని జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి ఊకంటి అమరేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో జగిత్యాల టిఎన్జీఓ లు ఘనంగా సన్మానించారు. కరీంనగర్ టిఎన్జీఓ భవన్ లో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పక్షాన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ గారిని, కేంద్ర సంఘం సంయుక్త కార్యదర్శి గా ఎన్నికైన రాగి శ్రీనివాస్ పబ్లిసిటీ కార్యదర్శి గా ఎన్నికైన హార్మిందర్ సింగ్ గార్లను ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. టిఎన్జీఓ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మిర్యాల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా రెండవ సారి ఎన్నికైన ముజీబ్ హుస్సేని గారికి మరియు రాష్ట్ర కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ.హమీద్, కేంద్ర సంఘం మాజీ నాయకులు సూద్దాల రాజయ్య గౌడ్, ట్రెసా జిల్లా అధ్యక్షులు ఎండి.వకీల్, టీఎన్జీవో జిల్లా నాయకులు ఎండి.మహమూద్, సాహెద్ బాబు, రవిచంద్ర, రవీందర్, రాములు, సుగుణాకర్, శ్రీనివాస్ స్వామి, హరి ప్రసాద్, సునీత్ కుమార్, వెంకట పవన్, రాజేశం, శ్రీనివాస్, మోహన్, రాంబాబు, విశ్వనాథం, శైలజ, విజయలక్ష్మి ్మ, అరుణ, నారాయణ, జావీద్, అక్తర్, తదితరులు పాల్గొన్నారు.

## గాజుల నగేష్ సతీమణిని పరామర్శించిన అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్ సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష ్మణ్ బుధవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.రక్తపోటు సమస్యతో ఇబ్బంది పడుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి నగేష్ ని అడిగి తెలుసుకున్నారు.ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తూ,కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సంజయ్ ను కలిసిన జగిత్యాల క్లబ్ సెక్రటరీ రమేష్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల క్లబ్ సెక్రెటరీగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా పులి రమేష్(రాము), క్లబ్ నూతన కమిటీ సభ్యులు ఈ రోజు ఎమ్మెల్యే నీ వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .వెంట.జాయింట్ సెక్రెటరీ బొడ్ల జగదీశ్వర్, ట్రెజరీ పేరాల వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ సెక్రటరీ జంగిలి శశికాంత్ రెడ్డి, కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు..

## పార్కులు పచ్చ దానంతో ఆహ్లాదకరంగా ఉండాలి

డిజియం ఫారెస్ట్ అధికారి బానోత్ కర్ణ నాయక్

**రామగిరి ప్రభాతవార్త:**సింగరేణి సంస్థ అధ్వర్యంలో కార్మికులకు, కుటుంబ సభ్యులకు పార్కులు పచ్చ దానంతో ఆహ్లాదంగా ఉండాలని, డీజీఎం ఫారెస్ట్ అధికారి బానోత్ కర్ణ నాయక్ అన్నారు. రామగిరి మండలం సెంటినరికాలనిలోని బుధవారం పార్కు,నర్సరిని అయన పరిశీలించారు. అయన మాట్లాడుతూ సంస్థ కార్మికులకు అలసట, మానసిక ప్రశాంతాకు నేలవై పార్కులు ఉండాలని, అయన అన్నారు. పచ్చ దానం తోపాటు శుభ్రత పాటించాలని,అయన తెలిపారు .నర్సిలో ప్రతి ఒకరకమైన మొక్క లు ఉండాలని, కార్మికుల గృహాలల్లో అందంగా అలకరించుకునేందు సింగరేణి ప్రభవిత గ్రామాలకు మొక్కులను అందించాలని, కాలుష్య రాయిత వాతావరణాన్ని కల్పించాలని,అయన అన్నారు.అయన వెంట జూనియార్ ఫారెస్ట్ అధికారి కోన మేఘన, జూనియర్ ఫారెస్ట్ అసిస్టెంట్.రాపోలునగేష్ బాబు, మహిళ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొక్కు గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కొక్కు గంగాధర్ గారి మాతృమూర్తి ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలో, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష ్మణ్ బుధవారం రోజున గంగాధర్ నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.గంగాధర్ తల్లిగారి చిత్రపటానికి జ్యోతి లక్ష ్మణ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ, మాతృమూర్తిని కోల్పోవడం ఏ బిడ్డకైనా తీరని లోటని, ఈ విపత్కర సమయంలో గంగాధర్ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

## ఉద్యమకారుడు ఎన్నమనేని శ్రీనివాసరావు మృతికి అడువాల జ్యోతి లక్ష్మణ్ ఘన నివాళి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణ 5వ వార్డుకు చెందిన ప్రముఖ తెలంగాణ ఉద్యమకారుడు, జాక్ నేత ఎన్నమనేని శ్రీనివాసరావు అనారోగ్యంతో మరణించడం పట్ల జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్!!అడువాల జ్యోతి లక్ష ్మణ్!! తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.విషయం తెలిసిన వెంటనే శ్రీనివాసరావు నివాసానికి చేరుకు!!న్నఅడువాల జ్యోతి లక్ష ్మణ్,ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.తెలంగాణ మలిదశ ఉద్యమంలో శ్రీనివాసరావు చేసిన పోరాటం మరువలేనిదని, జగిత్యాల పట్టణంలో జాక్ నాయకుడిగా ఉద్యమాన్ని ముందుండి నడిపించారని కొనియాడారు.వారి మరణం పట్టణానికి, ముఖ్యంగా ఉద్యమకారులకు తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పి వారి పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## రేకులపల్లి గ్రామంలో ఘనంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు

బీర్ పూర్ ప్రభాత వార్త



.జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని రేకులపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కోనపెల్లి శేఖర్ ఆధ్వర్యంలో మంత్రివర్యులు అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. లక్ష ్మణ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించుకొని పండ్లు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు యువ సంఘాల నాయకులు భాగస్వామ్యమై లక్ష ్మణ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రివర్యులు లక్ష ్మణ్ కుమార్ ఆయురారోగ్యాలతో ఉండాలని రాజకీయ రంగంలో మరింత ఉన్నత స్తాయిలో ఎదగలని లక్ష ్మణ్ అన్న జన్మదినం మా అందరికి పండుగ దినం అంటూ ఆనందోత్సహాలతో కేక్ కటింగ్ చెసి బాణసంచా కాలుస్తూ శుభాకంక్షలు తెలుపుకున్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కలిసిన జగిత్యాల ఏఎంసీ నూతన పాలకవర్గం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా నియమితులై!!నగడ్డం నారాయణరెడ్డి,వైస్ చైర్మన్!!సయ్యద్ అఖిల్!!లు బుధవారం జగిత్యాల శాసనసభ్యులు!!డాక్టర్ సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో ఆయనను కలిసిన నూతన పాలకవర్గ సభ్యులు,ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నూతన పాలకవర్గంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,జగిత్యాల వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని సూచించారు.ముఖ్యంగా మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, వారికి కనీస వసతులు కల్పించడంతో పాటు గిట్టుబాటు ధర దక్కేలా పర్యవేక్షి ంచాలని కోరారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా నూతన కమిటీ పని చేయాలని ఆయన ఆకాంక్షి ంచారు.రైతుల సమస్యల పరిష్కారానికి,మార్కెట్ బలోపేతానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని నూతన ఏఎంసి పాలకవర్గం ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

రామగిరి ప్రభాతవార్త

నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. రామగుండం ఆర్ జి 3 ఓసిపి ట2 మైన్, ఓ సి పి వన్ బేస్ వర్క్ షాప్ పై సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఓదెలు, సది, శ్రీనివాస్ ,రాజన్న , జి. నర్సయ్య, పి. రాజనర్సు, శ్రీనివాస్ ,సంపత్, ఇమామ్, రాజమోళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలి

మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనాథ్

**రామగిరి ప్రభాతవార్త** గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించేలా ప్రతి అధికారి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ సాయినాథ్ అన్నారు. బుధవారంరామగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శైలజ రాణి అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.ఏప్రిల్ 2న నిర్వహించబడనున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నేపథ్యంలో గ్రామ పంచాయతీలలో నిర్వహించబోయే గ్రామ సభల ఏర్పాట్లు, వాటి ప్రాముఖ్యతపై అధికారులు విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజ రాణి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలు కనుగొనేందుకు గ్రామ సభలు కీలకమని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే సెన్సస్ సర్వేకు సంబంధించిన అంశాలపై కూడా సమావేశంలో సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో సర్వే పనులను సమయానికి పూర్తి చేయడానికి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు ఈసమావేశంలో తహసీల్దార్ పర్నాంది సుమన్, ఎంపీవో సమ్మిరెడ్డి, ఏఈవో కొమురయ్య, ఏపీఎం పద్మ, దేవరకొండ భూమేష్, పంచాయతీ కార్యదర్శులు, జిపిఓలు పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జిత్రీ, జి.యం

రామగిరి ప్రభాతవార్త:

202526 ఆర్థిక సంవత్సరానికి గాను రామగుండం3 ఏరియా సాధించిన బొగ్గు ఉత్పత్తి,రవాణా వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 26 ఆర్థిక సంవత్సరానికి రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 65.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 49.40 లక్షల టన్నులు అనగా 76 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 400.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి (మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను 67 శాతం అనగా 266.30 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికి తీయడం జరిగిందన్నారు. అలాగే 2025 26 ఆర్థిక సంవత్సరంలో 65.38 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. మార్చి నెలకు సంబంధించిన వివరాలు తెలియజేస్తూ రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 6.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 4.81 లక్షల టన్నులు అనగా 78 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 37.00 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 31.18 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 84 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 6.44 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు.

## మండల అభివృద్ధిపై ఎమ్మెల్యే ఆది ప్రజాభిప్రాయాల సేకర

భీమారం, ప్రభాతవార్త :



ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష ్యంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి, స్థానిక సమస్యలపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం మన్నెగూడెం గ్రామంలోని నీలి అంజయ్యా నివాసంలో మండలంలోని గ్రామాల అభివృద్ధి కోసం ఇంకా చేయాల్సిన పనులు, అవసరమైన సదుపాయాలపై నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ లక్ష ్యమన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలతో నేరుగా మాట్లాడటం, వారి అవసరాలను తెలుసుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, మాజీ జెడ్పిటిసి కుందారం జలంధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, గంట గంగరాజం, నర్సింగరావు, ఉమ్మడి రవి, నీరటి మల్లేశం, పుప్పాల కొమురయ్య, ఉరుమట్ల లక్ష్మణ్, ఉత్కం శంకర్ గౌడ్, ఒడ్యాడ్ సర్పంచ్ ప్రశాంత్, సంజీవ్, బక్కూరి నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండాపూర్ లో వైభవంగా సీతారామచంద్రస్వామి ఊరేగింపు

### కొండ చుట్టూ ఎడ్లబండ్ల ప్రదక్షిణ.. పోటెత్తిన భక్తజనం

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో వెలసిన సీతారామచంద్రస్వామి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభం అయ్యాయి. పౌర్ణమి వేడుకల్లో భాగంగా నిర్వహించనున్న స్వామివారి ఊరేగింపులో భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన ఎడ్లబండ్ల ప్రదక్షి ణ కనువిందుగా సాగింది. భక్తులు తమ ఎడ్లబండ్లను అందంగా అలంకరించి, స్వామివారితో కలిసి కొండ చుట్టూ ప్రదక్షి ణలు నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, భజన కీర్తనల మధ్య ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహంతో కొనసాగింది.

నేడు రాత్రి రథోత్సవం పౌర్ణమి పురస్కరించుకుని ఆలయంలో స్వామివారికి విశేష అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేక పుష్పాలంకరణతో ముస్తాబు చేసి ఈ రాత్రికి అత్యంత భక్తిశ్రద్ధల మధ్య రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తులు, వాలంటీర్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.



## ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త:



ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మేడిపల్లి, భీమారం మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామంలో 28 కళ్యాణ లక్షి ్మ చెక్కులు పంపిణీ చేయడంతో పాటు, రూ. 23.73 లక్షల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 67 మంది లబ్ధిదారులకు అందజేశారు. భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో రూ. 16.55 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 49 మందికి, 17 కళ్యాణ లక్షి ్మ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన సమర్థంగా కొనసాగుతోందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం తెలంగాణలో అనేక వినూత్న పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. మేడిపల్లి మండలంలో సుమారు 5900 మంది కొత్త లబ్ధిదారులను రేషన్ కార్డుల్లో చేర్చినట్లు చెప్పారు. పేదలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష ్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి ఇంటికి రూ. 5 లక్షలు మంజూరు చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో 1 కోటి 15 లక్షల మందికి కుటుంబ బీమా కల్పిస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఉమ్మడి మేడిపల్లి మండలంలో 6634 కుటుంబాలకు ఈ ప్రయోజనం అందుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా 6144 మంది లబ్ధిదారులకు రూ. 500 సిలిండర్ సబ్సిడీ అందిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామాల్లోనే చెక్కులు పంపిణీ చేయడం ద్వారా ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని పరిష్కరించే అవకాశం కలుగుతోందని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణానికి ప్రాధాన్యంమేడిపల్లి, భీమారం మండలాల్లో రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని విప్ తెలిపారు. మన్నెగూడెం తక్కలపల్లి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అలాగే సూరంపేట-రాజలింగంపేట-గంభీర్పూర్ మీదుగా తండ్రియాల ఎక్స్ రోడ్ వరకు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భీమారం, మేడిపల్లి మండలాలకు చెందిన ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహప్రవేశంలో నర్సింగ రావు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని 17 వార్డు గంగంపేట్ లో మండ జ్యోతి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొని జువ్వాడి నర్సింగ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇంటి యజమాని మండ జ్యోతి కి శుభాకాంక్షలు తెలిపిన ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సర కాలంలో తెరాస పాలనలో తెరాస నాయకులు అవినీతికి పాల్పడి పెద్ద పెద్ద భవంతులు కట్టుకున్నరే తప్ప పేదప్రజల అభివృద్ధి గురించి ఆలోచించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో ప్రతి పేదవాడి స్వంత ఇంటి కాల నెరవేర్చి రాష్ట్రం లో ప్రతి మహిళకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, కౌన్సిలర్ సొగ్రాబి, నాయకులు విజయ్, సమిద్, తబ్రేజ్, రమేష్, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు



## పొంగులేటిని విమర్శించే అర్హత లేదు

గార్ల, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్థాయిని మరిచి చేస్తున్న వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణగౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండలపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, జాతీయ స్త్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్‌బేగంలు మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుండి అసమాన్య నాయకునిగా ఎదిగిన పొంగులేటిపై అర్థంలేని విమర్శలు చేయడం అవివేకమని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2012నుండి ఒక్కొ మెట్టు ఎక్కుతూ రాష్ట్ర ప్రజల ప్రేమాభిమానాలు పొందుతున్న జన నాయకుడు పొంగులేటిపై ఆర్థిక పరమైన విమర్శలు చేస్తున్నవారు ఒక్కసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని, వారి ఎదుగుదలను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని తక్షణమే విమర్శలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బాపనపల్లి సుందర్, షేక్ యాకుబ్‌పాషా, కోలా కుమార్‌గౌడ్, సాయన్న, వీరస్వామి, సర్వేస్ నాయక్, రుత్విక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ మాసాన్ని మహనీయుల మాసంగా ప్రకటించాలి

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా ప్రకటించాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చాగంటి ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లా ప్రజా సంబందాల అధికారి రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో జ్యోతిబాపులే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహనీయుల జయంతులు ఏప్రిల్ నెలలో రావడం భారతదేశానికి శుభసూచికమని వారి ఆశయాలను మనమందరం పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, మహేందర్, రమేష్, నరేష్, కంబాలపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు టెండర్ల ఆహ్వానం

### -జిల్లా సంక్షేమ అధికారిణి సబిత

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:



మహబూబాబాద్‌జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన 50అంగన్వాడి కేంద్రాలకు కొనుగోలు చేయుటకు ఆసక్తిగల వారు ప్రభుత్వ వాణిజ్య పన్నులశాఖ నందు రిజిస్టర్ అయిన వ్యాపారుల నుండి టెండర్ కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ అధికారిణి సబిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్లను ఈ నెల 2 నుండి 7వరకు జిల్లా సంక్షేమ కార్యాలయంలో దాఖలు చేయాల్సిందిగా తెలిపారు.

## జనగణన విధులు పారదర్శకంగా కేటాయించాలి

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 1, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన-2027 కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లకు సీనియారిటి ప్రాతిపాదికన విధులు కేటాయించాలని టిపిటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగణన విధుల కేటాయింపులో గర్భిణిస్త్రీలు, 100శాతం వైకల్యం ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని కోరారు. రాచకొండ ఉపేందర్, గణపురం బిక్షపతి, సారెడ్డి రామలింగారెడ్డి, దుర్గయ్య, రఫిక్, ప్రకాష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అనాధాశ్రమంలో ఘనంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ జన్మదిన వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధ ఆశ్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ, గిరిజన, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న అవార్డు గ్రహీత పుల్లూరి కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని స్పందన అనాధాశ్రమంలో అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లూరి కుమార్ మాదిగ మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. అనంతరం అనాధాశ్రమంలోని పిల్లలకు పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న పరమ శివుని విగ్రహ ప్రతిష్టాపన.....

### శ్రీసత్యసాయి సదన్ వ్యవస్థాపకుడు సూత్రపు బుచ్చి రాములు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యసాయి ఆశ్రమంలో ఈ నెల 23న పరమశివుని విగ్రహ ప్రతిష్టాపన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీ సత్య సాయి సేవ సదన్ వ్యవస్థాపకుడు సూత్రపు బుచ్చిరాములు ఒక ప్రకటనలో



తెలిపారు. సృష్టి స్థితి లయకారుడు మహాదేవ బోలా శంకరుని విగ్రహాన్ని రామడుగు గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు వేముల శ్రీనివాస్ లావణ్య దంపతులు శివుని విగ్రహ ప్రతిష్టాపన శ్రీసత్య సాయి ఆశ్ర మంలో చేయాలని గత మూడు నెలల క్రితమే ఆశ్రమ వ్యవస్థాపకుడు సూత్రపు బుచ్చి రాములు కు పరమశివుని విగ్రహాన్ని అందజేశారు. మహాదేవ్ పరమశివుని విగ్రహాన్ని ఈనెల 23న గురువారం జమ్మికుంట ఆస్థాన వేద పండితులు మండవేముల కపర్తి శర్మ ఆధ్వర్యంలో సత్య సాయి ఆశ్రమంలో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా చేతుల మీదుగా పరమేశ్వరుని విగ్రహ ప్రతిష్టాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. పరమశివుని విగ్రహ ప్రతిష్టాపన నిర్మాణానికి దాతలు వస్తు రూపేనా ధన రూపేనా సహకరించి ఆ మహా దేవుని కరుణా కటాక్షాలకు, పరమేశ్వరుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## సిఐటియులో చేరిన వావిలాల గ్రామ భవన నిర్మాణ కార్మికులు.....

### కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి పాత కార్మిక చట్టాలను పునరుదరించాలి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కదిరే రమేష్, ఎడ్ల రమేష్ ఆధ్వర్యంలో సిఐటియులో చేరారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కదిరే రమేష్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను బలహీనం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను తక్షణం రద్దు చేయాలన్నారు, లేబర్ కోడ్స్ అమలు ద్వారా భవన నిర్మాణ కార్మికుల మూడు చట్టాలను రద్దు చేసి సోషల్ సెక్యూరిటీ కోడ్ లో చేర్చడం వల్ల వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికులకు చెందకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు, సి ఎస్ సి హెల్త్ ఏజెన్సీ లాంటి సంస్థలకు అప్పగించి వెల్ఫేర్ బోర్డు అడ్వైజర్ కమిటీ గుర్తింపు లేకుండా చేశారు. మన తెలంగాణలోనే సి ఎస్ సి హెల్త్ ఏజెన్సీ రూ.50 వేల కోట్లు, రెండు ఇన్సూరెన్స్ సంస్థలకు 443 కోట్లు దారి మళ్ళించారు. ఇక దేశం మొత్తం ఇలాంటి సంస్థలకు అప్పగించడం పెద్ద ఎత్తున జరుగుతుంది. 1996 కేంద్ర చట్టంను పోషమ్మ కూడపెడితే మైసమ్మ మాయం చేసినట్టుగా సోషల్ సెక్యూరిటీ కోడ్ తయారు చేశారు. సెస్ యాక్ట్ ప్రకారం దేశంలో ఎక్కడా ఏలాంటి నిర్మాణం జరిగిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో నిధులు 1!! చొప్పున వెల్ఫేర్ బోర్డు జమ అయ్యేది. ఈ కోడ్ల వల్ల పెద్ద పెద్ద కన్స్ట్రక్షన్ కంపెనీలకు, బిల్డర్లకు, కార్పొరేట్ సంస్థలకు సెస్ నిధులు కట్టవలసిన అవసరం లేదని లేబర్ కోడ్ల స్పష్టంగా తెలియజేయడం జరిగింది. దీనివలన వెల్ఫేర్ బోర్డు పూర్తిగా నిర్వీర్యమై భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వివిధ సంక్షేమ పథకాలు రాకుండా పోతాయి. అందుకని ఈ వెల్ఫేర్ బోర్డు సాధన కోసం భవన నిర్మాణ కార్మికులందరూ ఐక్యం చేయడానికి గ్రామ గ్రామాన ఐక్యం చేస్తూ లేబర్ కోడ్స్ రద్దుల కోసం క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తున్నామని లేబర్ కోళ్లు రద్దు అయ్యే వరకు అన్ని గ్రామాల నుండి కేంద్ర కార్మిక సంఘాలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రతి కార్మికుడికి సామాజిక భద్రత హామీ ఇస్తూ ఈఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా వంటి కనీస అవసరాలు తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ ఆథర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కదిరే రమేష్ జిల్లా సహాయ కార్యదర్శి రావుల ఎల్లయ్య, జమ్మికుంట నాయకులు ఆనంద్, వావిలాల గ్రామ అధ్యక్షులు రాజయ్య, ఎగిత రమేశ్, బోయినీ సమ్మయ్య, కలకోట రాజు, కలకోట సమ్మయ్య, పుల్లూరు దేవయ్య, కలకోట కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గంగు ప్రభాకర్ రావు దాతృత్వం..

### విద్యార్థుల భవితకు బాటలు..

### మాదన్నపేట పాఠశాలలో స్టేజీ నిర్మాణానికి భూమి పూజ..

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవితకు బాటలు వేసేందుకు ఒక చారిత్రాత్మక కార్యక్రమం జరిగింది. గ్రామానికి చెందిన గంగు ప్రభాకర్ రావు దాతృత్వంతో రెండు



లక్షలకు పైగా విలువ చేసే స్టేజీ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కత్తి రమేష్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధిలో, గ్రామ అభివృద్ధిలో ప్రభాకర్ రావు భాగస్వామ్యం లభించడం గ్రామానికి అదృష్టమని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కోట్లారు వెంకన్న మాట్లాడుతూ, పాఠశాలలో అనేక రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకు రాజయ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వెంకట కుమార స్వామి, మోకిన రాజయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమ్మగాని రాంబాబు, కారబార్, కుమ్మరి అరుణ తదితరులు పాల్గొన్నారు. గంగు ప్రభాకర్ రావు దాతృత్వానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్టేజీ నిర్మాణం విద్యార్థులకు ఉపయోగపడుతుందని, ఇది గ్రామానికి ఒక చారిత్రాత్మక కార్యక్రమమని తెలిపారు.

## ఆస్తి పన్నులో 5శాతం రాయితీ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఆస్తి పన్ను చెల్లింపుదారులను సకాలంలో చెల్లింపులు చేయడానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు ఆస్తి పన్నులో 5 శాతం రాయితీ కల్పించడం జరిగిందని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 202627 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రస్తుత సంవత్సరపు ఆస్తి పన్నుపై 01 ఏప్రిల్ 2026 నుండి ఈ నెల చివరి వరకు అమలులోకి వచ్చేలా 5 శాతం రాయితీ అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## పంటలు పూర్తి అయ్యేవరకు సాగునీరు అందించాలి.....

### అధికారులతో ఫోన్లో మాట్లాడిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

యాసంగి సీజన్లో రైతులు సాగుచేసిన పంట పొలాలకు పంటలు పూర్తయ్యే వరకు కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అధికారులతో ఫోన్లో మాట్లాడారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న పంటలను బుధవారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పరిశీలించారు. జమ్మికుంట పట్టణ పరిసర గ్రామాలకు వచ్చే 9 అర్15 కెనాల్ ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం ముందే కెనాల్ బంధుచేయండం వల్ల వందలాది ఎకరాల్లో పంటలు నీరు లేక బీటలు పడి ఎండిపోవడం జరిగిందని స్థానిక డిఈ, ఈఈ లతో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడారు. కనీసం ఏప్రిల్ 10 వరకైన కెనాల్ నీళ్ళు వచ్చేలా



సహకరించాలని కోరారు. ఇట్టి సమస్య స్థానిక శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సంబంధిత అధికారులకు మాట్లాడించి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మా రైతన్నలకు కెనాల్ నీళ్ళు వచ్చేలా చూస్తానని తెలిపారు. అనంతరం ఇటీవల వాతావరణంలో ఏర్పడిన చిన్న చిన్న వాతావరణ మార్పుల కారణంగా వీచిన ఈదురు గాలుల వల్ల దెబ్బతిన్న వ్యవసాయ పంటలు వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. అకాల ఈదురు గాలుల వల్ల దెబ్బతిన్న పంటల గురించి సంబంధిత వ్యవసాయ జిల్లా అధికారుల దృష్టి, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి రైతన్నలకు పంట నష్టం ప్రభుత్వం నుండి వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎగిత సుజాత అశోక్, మాజీ కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్, కొమ్ము అశోక్, కొమ్ము నరేష్, మహేష్, ఓదెలు, సుధాకర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి ఘనంగా జరుపుకుందాం

## సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందాం

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

ఏప్రిల్ 5వ తేదీన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మును పెన్నడూ జరగని విధంగా కరీంనగర్లో అత్యంత వైభవంగా జరుపుకుందామని చొప్పదండి ఎమ్మెల్యే, బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా కృషి చేద్దామన్నారు. ఈ వేడుకలు విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మహనీయులు బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల నిర్వహణపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అడిషనల్ కలెక్టర్ లక్ష్మి ్మ కిరణ్ తో పాటు పలువురు అధికారులు దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మునుపెన్నడూ జరగని విధంగా మహనీయుల జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. మహనీయుల విగ్రహాల వద్ద అధికారులు అన్ని రకాల సదుపాయాలు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అందరం కలిసికట్టుగా ఉంటూ రోల్ మోడల్ గా నిలిచేలా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామసభల్లో మహనీయుల జయంతి ఉత్సవాల విజయవంతం కోసం ప్రజలకు వివరించాలన్నారు. అధికారుల ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.. ఉత్సవాలకు హాజరయ్యే వారందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఇబ్బంది లేకుండా మహనీయులను ఘనంగా గౌరవించుకుం దామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కలెక్టర్ చిత్రా మిశ్రామాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకునే మంచి అవకాశం వచ్చిందని తెలిపారు.ఈ సందర్భంగా ఉత్సవాలకు హాజరయ్యే ప్రజలు కుల సంఘాల ప్రతినిధులు అందరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల్లో మహనీయుల జీవిత చరిత్రపై క్విజ్ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా వారి జీవిత చరిత్ర పై వీడియోలు ప్రదర్శిస్తామన్నారు. గ్రామాలు పట్టణాల్లో మహనీయుల విగ్రహాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతామన్నారు. దళితుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. తిమ్మాపూర్ లో మహనీయుల విగ్రహాల ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దళితులకు సంబంధించిన సమస్యలను ప్రత్యేక కేసుగా పరిగణించి పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 2న జరిగే గ్రామసభల్లో జయంతి ఉత్సవాల విజయవంతం పై ప్రజలందరికీ అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. జయంతి ఉత్సవాలు పెద్ద ఎత్తున విజయవంతం అయ్యేలా అన్ని రకాలుగా సహకరిస్తామని పేర్కొన్నారు. దళిత సంఘాలు ప్రతినిధుల అభిప్రాయాలను అన్నింటినీ పరిగణన లోకి తీసుకొని ముందుకెళ్తామన్నారు. వారు చెప్పిన అన్ని అంశాలను నోట్ చేసుకొని జయంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. పలువురు దళిత సంఘాల నాయకులు జయంతి ఉత్సవాల నిర్వహణపై మాట్లాడారు. పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి, ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ వై తిరుపతిరావు, అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం పోరుబాట..
## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సర్వే

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 01, ప్రభాతవార్త :**

సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు ఆరూరి శ్రీను, నెలికంటి నరసింహ సర్వే నిర్వహించారు. ఆసుపత్రిలోని రోగులను, సిబ్బందిని కలిసి సమస్యలు, అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆరోగ్య కేంద్రాన్ని సమీప గ్రామాల ప్రజలు వైద్య సేవల కోసం వినియోగిస్తున్నారని, ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో నైట్ వాచ్‌మన్‌ను నియమించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను కూడా వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, అత్యవసర



సమయంలో సరైన వైద్యం అందక ప్రజలు హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు తరలించే సమయంలో మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈనేపథ్యంలో ఆరోగ్య కేంద్రం జాతీయ రహదారికి పక్కనే ఉండటంతో కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందేలా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పంది నరేష్, సుర్కంటి మోహన్ రెడ్డి, ఆడెపు రమేష్, ఆరూరి శంభయ్య, దేశబోయిన నరసింహ, సిహెచ్ లింగయ్య, సుర్కంటి పాపిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు 108 ఈఎంటీ దినోత్సవం
### ప్రాణదాతల సేవలకు వందనం



**కట్టంగూర్, ఏప్రిల్ I, ప్రభాతవార్త,** ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆసుపత్రికి చేర్చి పునర్జన్మ నిస్తున్న 108 అంబులెన్స్ సిబ్బంది సేవలను గుర్తించేందుకు ఏప్రిల్ 2న ఖిఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) దినోత్సవంఖి నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న 108 అంబులెన్స్ కేంద్రాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. జివికె ఈఎమ్ఆర్ఐ 108 సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకల సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు సిబ్బందిని ఉత్సాహపరుస్తున్నారు. ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్.కె. సలీం, డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. రోడ్డు ప్రమాదాలు, గుండెపోటు, ప్రసవ వేదన వంటి అత్యవసర సమయాల్లో ఈఎంటీలు మరియు పైలట్లు ప్రదర్శిస్తున్న ధైర్యసాహసాలను వారు ఈ సందర్భంగా కొనియాడారు. క్షేత్రస్థాయిలో అలుపెరుగని పోరాటం నిత్యం ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్న సిబ్బందిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ముఖ్యంగా: ఈఎంటీలు: బి. శ్రీనివాస్, సిద్ధు గణేష్, పైలట్లు: జి. మహేష్, బి. శేఖర్ వీరు తమ విధుల్లో అంకితభావంతో పనిచేస్తూ, 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ ఎంతో మంది ప్రాణాలను కాపాడారు. ఎండ, వాన, రాత్రి, పగలు అనే తేడా లేకుండా అత్యవసర వైద్య సేవలు అందిస్తున్న వీరి సేవలు వెలకట్టలేనివి. ఈ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ అంబులెన్స్ కేంద్రాల్లో అత్యుత్తమ సేవలు అందించిన ఈఎంటీలకు, పైలట్లకు సన్మాన కార్యక్రమాలు. అత్యవసర వైద్య సేవలపై ప్రజల్లో అవగాహన సదస్సులు. సిబ్బందికి మనోస్థైర్యాన్ని నింపేలా మోటివేషన్ సెషన్లు నిర్వహించనున్నారు. "ప్రాణ రక్షణే పరమావధిగా పనిచేస్తున్న 108 సిబ్బంది సమాజానికి నిజమైన హీరోలు" అని జిల్లా యంత్రాంగం పేర్కొంది.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలి

ముస్సిపల్ చైర్మన్ లింబాద్రి.



**మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:** హెచ్‌పీవీ వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలని ముస్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అన్నారు.పట్టణంలోని సాయిరామ్ నగర్ కాలనీ యూపీహెచ్‌సీలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ ఎలాల అంజిత్ రెడ్డి తో కలిసి ముస్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి బుధవారం ప్రారంభించారు. ముస్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ.. గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలకమని పేర్కొన్నారు.డా. ఎల్లాల అంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 14వ పుట్టినరోజు పూర్తిచేసుకొని 15వ పుట్టినరోజు రాకముందు ఉన్న బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వడం అత్యంత ముఖ్యమని తెలిపారు.ఇట్టి వ్యాక్సిన్ గర్భాశయ ముఖ క్యాన్సర్ ను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ ప్రయోజనాలు: .. గర్భాశయ ముఖ క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. .. హ్యూమన్ పాపిలోమా వైరస్ సంక్రమణ నుండి రక్షణ కల్పిస్తుంది. .. భవిష్యత్తులో మహిళల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. .. బాలికలకు సురక్షితమైన మరియు ప్రభావవంతమైన వ్యాక్సిన్. .. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా అందుబాటులో ఉంది. తల్లిదండ్రులు తమ కుమార్తెలకు 15 సంవత్సరాలు పూర్తయ్యే ముందు తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించాలి అని డా. ఎల్లాల అంజిత్ రెడ్డి ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ముస్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్ పందిరి రమేష్, ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి.ప్రకాష్.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** పశువులకు వ్యాది నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ బి. ప్రకాష్ అన్నారు. మండలంలోని చౌలమద్ది గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్యాధికారి ప్రకాష్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.అనంతరం పశు వైద్య కేంద్రంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి..గాలికుంటు వ్యాధి గురించి రైతులకు వివరించారు.పశువుల్లో సోకే ప్రధాన వ్యాది గాలికుంటు అని..ఈ వ్యాధి లక్షణాలను సకాలంలో గుర్తించకుంటే పశువులు మృత్యువాత పడే అవకాశం ఉందన్నారు.ఈ వ్యాధి సోకిన పశువులకు తీవ్రంగా జ్వరం వచ్చి నీరసించిపోతాయని,నోరు గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడి పుండ్ల లాగా అవుతాయని,ముఖ్యంగా పాల ఉత్పత్తి తగ్గి ఫలితంగా పశు పోషకులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్,ఉపసర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి,సిబ్బంది రమణయ్య ,చిరంజన్, దిలీప్,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దుకై మానవహారంతో విద్యార్థి లోకం

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

బుధవారం హుజురాబాద్ పట్టణంలోని ట్రస్మా ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలలో చదివే వేలాది విద్యార్థులు డంపింగ్ యార్డ్ రద్దు కోసం ప్రభుత్వానికి ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలిపేందుకు ముందుకు రావడంతో హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జమ్మికుంట, కరీంనగర్, వరంగల్, రహదారులన్నీ పిల్లలతో నిండిపోయాయి. డంపింగ్ యార్డ్ వద్దే వద్దు - పర్యావరణాన్ని కాపాడాలి - ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని నినదించారు. సుమారు గంటపాటు వేలాది మంది విద్యార్థులు రోడ్లపై మానవహారంగా ఏర్పడి నినాదాలు చేస్తుండడంతో వరంగల్, కరీంనగర్ కు వెళ్లే రోడ్లన్నీ వాహనాలతో నిండిపోయాయి. దీంతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. ఆగి ఉన్న వాహనాల్లోని ప్రజలు సైతం విద్యార్థుల ఆందోళన గురించి తెలుసుకొని వారు సైతం మద్దతు పలకడం విశేషం. చిన్నారులు సైతం డంపింగ్ యార్డ్ వల్ల నష్టాలు కలుగుతున్నాయని వివరించారు. అలాగే హుజురాబాద్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ వల్ల జరుగుతున్న నష్టాన్ని గుర్తించి ప్రజా ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గొంటాల సుహాసిని, రైతు ప్రజా సమితి జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు లు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పి. ఈశ్వర్ రెడ్డి, గుడిపాటి జయపాల్ రెడ్డి, పోల్సాని రామారావు, బండ శ్రీనివాస్, వేల్పుల రత్నం, చందుపట్ల జనార్దన్, వర్దినేని రవీందర్ రావు, ఎడవెల్లి కొండల్ రెడ్డి, ఖాలీద్ హుస్సేన్, కట్కూరి మల్లారెడ్డి, ప్రభాకర్, కొలిపాక సమ్మయ్య, సందెల వెంకన్న, హనుమంత రావు, బండ సింధుజ, నాంపల్లి శ్రీనివాస్, మొగిలి, వెంకటేశ్వర్లు, వెంకట్ నాయక్, సందమల్ల బాబు, లక్ష్మణమూర్తి, వెంకట్రావు, ట్రస్మా నాయకులు వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి, విన్సెంట్, కోటేశ్వర్, కిరణ్ కుమార్, సతీష్, వేణుమాధవ్, షాజు థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య లో ఘనంగా వీడ్కోలు.

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీ ఈ విభాగం తృతీయ సంవత్సరం విద్యార్థులకు "సయోనర226" పేరుతో ప్రథమ సంవత్సరం విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా




కళాశాల చైర్మన్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాంగణ నియామకాలు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు తమ తమ కంపెనీలలో మెరుగైన నైపుణ్యాలు కనబరుస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ చైతన్యలు నాణ్యమైన విద్యను అభ్యసించిన వందలాది మంది విద్యార్థులు ఉన్నత విద్య కై ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయాలు ఎంపికై విదేశాల స్థిరపడ్డారని అన్నారు. హెచ్ ఓ డి ఎస్ నరేష్ కుమార్ మాట్లాడుతూ ఈసీఈ విద్యార్థుల కేవలం సెలబస్ కే పరిమితం కాకుండా నూతన సాంకేతిక విజ్ఞానం గల ఆర్టిఫిషియన్ ఇంటెలిజెన్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మిషన్ లెర్నింగ్ మొదలైన వాటిపట్ల విజ్ఞానం పెంపొందించుకున్నట్లయితే కంపెనీ ఉద్యోగ నియామకాల్లో ప్రాముఖ్యత ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ఇన్చార్జి గొంటి రమేష్, అన్ని విభాగాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం అలవర్చుకోవాలని జేఎన్టీయూ జగిత్యాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శ్రీనివాస్ అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్టూడెంట్ ఫెస్టివల్ ఎన్నిగ్మా - 26 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి సమాజంలో వస్తున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కొత్త కొత్త సాంకేతిక విషయాలను నేర్చుకున్న వారు మాత్రమే విజయం సాధిస్తారని అన్నారు. సమాజంలో రోజురోజుకు కొత్త కొత్త సాంకేతిక విషయాలు వస్తున్నాయని, మనిషి యొక్క జీవన విధానాన్ని సులభతరం చేయుచున్నాయని అన్నారు. పాఠ్య ప్రణాళిక ప్రకారం మాత్రమే చదువుకోకుండా మార్కెట్లోకి వస్తున్న కొత్త పరికరాల గురించి నేర్చుకోవాలని అన్నారు. కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక శాస్త్రీయ ప్రయోగాలు చేసేందుకు కళాశాలలో ఐడియా ల్యాబ్ ప్రారంభించామని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. వివిధ పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థికి న్యాయకత్వ లక్షణాలు వస్తాయని అన్నారు. ప్రముఖ చేతి వ్రాత విశ్లేషకుడు సత్య ప్రకాష్ మాట్లాడుతూ... చేతి వ్రాతను బట్టి విద్యార్థి యొక్క మనస్తత్వాన్ని అంచనా వేయవచ్చునని అన్నారు. విద్యార్థులు వివిధ పోటీలలో పాల్గొనడం వలన, వివిధ ప్రాంతాలను సందర్శించడం వలన, వివిధ వ్యక్తులతో చర్చించడం వలన మానసిక సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాజేశ్వర రావు మాట్లాడుతూ శాస్త్రీయ సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొనడం వలన విద్యార్థికి న్యాయకత్వ లక్షణాలు వస్తాయని అన్నారు. ఉద్యోగ సాధన సులభం అవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. వేణు గోపాల్, కార్యవర్గ సమన్వయకర్త రాకేష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# నేటి గ్రామసభలో ధరఖాస్తులు స్వీకరించండి

**లబ్ధిదారుల జాబితాలు వినిపించండి**

**99 రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**జడ్పీ సీఈవో శ్రీనివాస్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జూన్ 2 వ తేదీ వరకు జరిగే 99 రోజుల కార్యక్రమంలో గురువారం అన్నీ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని, అందులో ప్రభుత్వ పథకాలు అందని అర్హులైన లబ్ధిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించాలని, ఇతర సమస్యలున్నా ధరఖాస్తులు స్వీకరించాలని జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్ సూచించారు. తిమ్మాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచులు, గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో గ్రామసభ కో ఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. సీఈవో శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామసభల వద్ద ప్రభుత్వ సూచన మేరకు పాటను, సీఎం సందేశాన్ని వినిపించాలని సూచించారు. గ్రామసభ వద్ద నీడ, మైక్, ప్రొజెక్టర్, హెల్ప్ డెస్క్ ని ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామం వారిగా అన్నీ శాఖల ద్వారా అందిన లబ్ధిదారుల జాబితాను సిద్ధంగా ఉంచుకుని గ్రామసభలో చదివి వినిపంచాలని తెలిపారు. వివిధ శాఖల ద్వారా లబ్ధి కావాలని కోరుకునే వారి నుండి ధరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. వ్యవసాయ, విద్యుత్, గృహ, సివిల్ సప్లై, త్రాగునీరు, ఉపాధి హామీ, వడ్డీ లేని రుణాలు, మహాలక్ష్మీ ‚ కళ్యాణ లక్ష్మీ ‚ షాదీ ముబారక్ తోపాటు ప్రైమరీ నుండి ఇంటర్ వరకు విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్, మిడ్ డే మీల్స్, వికలాంగులైన ఇంటర్ విద్యార్థులకు వెహికిల్స్, పేదలకు భీమా సౌకర్యం, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా అందుతున్న లబ్ధిని గ్రామసభలో చదివి వినిపించాలని తెలిపారు. అలాగే కేంద్రం అందిస్తున్న భీమా సౌకర్యం వివరాలను సైతం గ్రామసభలో తెలుపాలని చెప్పారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతు భరోసా, రైతు భీమా, రుణ మాఫీ, రూ.500 బోనస్, రెండు గ్రామాల్లో మట్టి నమూనా వివరాలను వెల్లడించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పూర్తి సమాచారాన్ని వినిపించాలని అన్నారు. ఉపాధి హామీ కింద చేపట్టిన పనులు, నిర్మాణాలు, వడ్డీ లేని రుణాలు, గృహ జ్యోతి కింద లబ్ధిదారుల వివరాలు, గ్యాస్, రేషన్ కార్డులు, సన్న బియ్యం లబ్ధిదారులతోపాటు కళ్యాణ లక్ష్మీ ‚ షాదీ ముబారక్ లబ్ధిదారుల వివరాలు వివిపించాలన్నారు. పాఠశాలల్లో, ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్టు తోపాటు మిడ్ డే మీల్స్ అందుతాయని తెలిపారు. ఇంటర్ వికలాంగులైన విద్యార్థులకు వెహికిల్స్ అందుతాయన్నారు. గ్రామాల్లో నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలు, వాటికి పరిష్కార మార్గాలు తెల్సుకోవాలన్నారు. గ్రామాల్లో లబ్ధిదారులతో మాట్లాడించి వారి అభిప్రాయాలను చెప్పించాలని సూచించారు. గ్రామాలలో నిర్వహించే గ్రామసభలను విజవంతం చేయాలని సీఈవో శ్రీనివాస్ సూచించారు. ఈ సమావేశంలో సర్పంచులు సైతం వారి అభిప్రాయాలను తెలిపారు. తమ ప్రమేయం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, పలు గ్రామాల్లో అనర్హులను ఎంపిక చేస్తున్నారని సర్పంచులు సీఈవోకు తెలిపారు. మొగిలిపాలెంలో మొక్కజొన్న విత్తనం ఫెయిల్ కావడంతో చాలా మంది రైతులు నష్టపోయారని, వారికి కంపెనీ నుండి పరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. 15వ ఫైనాన్స్ నిధులను అత్యవసర పనులకు వినియోగించుకునేలా చూడాలని కోరారు. పాఠశాలల్లో బ్రేక్ ఫాస్టు, మిడ్ డే మీల్స్ తయారీ దారులకు శిక్షణ ఇప్పించాలని, నాణ్యమైన వస్తువులు వాడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఎంఈవో శ్రీనివాస్, ఏవో సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఇసుకకు అనుమతివ్వండి...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త**

తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట, కొత్తపల్లి వద్ద మోయతుమ్మెద వాగు నుండి ఇసుకను సాండ్ టాక్స్ ద్వారా తీసుకునేందుకు అనుమతివ్వాలని పలువురు సర్పంచులు కరీంనగర్ జడ్పీ సీఈవో శ్రీనివాస్ ని కోరారు. ఇసుక కొరత కారణంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆగిపోతున్నాయని, నెమ్మదిగా జరుగుతున్నాయని, ఇందిరమ్మ ఇండ్ల పనులు సైతం జాప్యం జరుగుతున్నాయని, లబ్ధిదారులపై అధిక భారం పడుతుందని సర్పంచులు సీఈవోకు తెలిపారు. సాండ్ టాక్స్ ఉన్న గ్రామాల నుండి ఇసుకను తీసుకురావడానికి తిమ్మాపూర్ మండలంలోని అన్నీ గ్రామాలకు అత్యధికంగా డబ్బులు తీసుకుంటున్నారని, తమ మండలంలో అనుమతిస్తే తక్కువ ధరకు ఇసుక లభిస్తుందని సర్పంచులు తెలిపారు. చేసిన పనులకు బిల్లులు రావడం లేదనే మాట గ్రామాల్లో వినిపిస్తుందని, గత బిల్లులు రాక సర్పంచులు చనిపోయారని, అప్పుల పాలయ్యారని, ఇప్పుడు చేసినా బిల్లులు వచ్చే పరిస్థితి ఉండదనే అపోహ గ్రామాల్లో ఉందని, అలాంటి అపోహలను తొలగించే విధంగా బిల్లులు వెంటవెంటనే ఇప్పించాలని సర్పంచులు సీఈవోను కోరారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇసుక సమస్య రాకుండా పరిష్కార మార్గం చూపాలని సర్పంచులు సీఈవోను కోరారు.